ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-1-2023 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 357, పేజీలు : 12 వెల : 6.50



వేయర్ ఎన్నికపై సుప్రీం కోర్టుకు ఆప్
ఛత్తీస్‌గఢ్‌లో నిరుద్యోగులకు భృతి



గురువారం న్యూఢిల్లీలో జరిగిన గణతంత్రవేడుకల్లో పాల్గొన్న ఈజిప్టు అధ్యక్షుడు అబ్దుల్ ఫతా అల్ సిసి, రాష్ట్రపతి దౌప్రది ముర్ము, ప్రధాని మోడీ, రక్షణమంత్రి రాజన్‌నాథ్ సింగ్ తదితరులు

## కర్తవ్యపథ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

2లో

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### వేడుకల్లో పాల్గొన్న ఈజిప్టు అధ్యక్షుడు అబ్దుల్‌ఫతా, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, పలువురు కేంద్ర మంత్రులు

# అభివృద్ధి బాటలో గ్రామాలు

### రాష్ట్రంలో గ్రామీణ స్వరాజ్యం అమలు

### వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా రూ.1.82లక్షల కోట్లు పంపిణీ

### అమ్మఒడి ఖాతాల్లో రూ.19,617కోట్లు

### విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యం

### ఆరోగ్యశ్రీ సేవలు విస్తృతం

### గణతంత్ర వేడుకల్లో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

### గృహ నిర్మాణం, పాఠశాల విద్య, సచివాలయ శకటాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు


గురువారు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో ప్రసంగిస్తున్న గవర్నర్ హరిచందన్

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కేవలం 43 నెలల వ్యవధిలో గ్రామీణ స్వరాజ్యాన్ని తీసుకుని వచ్చామని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ స్పష్టం చేసారు.గ్రామాలన్ని అభ్యున్నతి బాటలో నడుస్తున్నాయన్నారు.తమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధించిందన్నారు. అన్ని రంగాల్లో సంక్షేమం సమతుల్యంగా అభివృద్ధి చెందుతుందన్నారు.సమగ్ర భూమి సంరక్షణ సర్వే మంచి ఫలితాలను ఇస్తోందన్నారు.పారదర్శక పాలనా విధానాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వచ్చిన సంక్షేమ ఫలాల ఫలితాలు పేద ప్రజలతో పాటు అందరికి అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులకు ఉందన్నారు.ప్రతి ఒక్క లబ్దిదారుడు సంక్షేమపథకాలు అందుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రం అన్ని వర్గాలు అభివృద్ధికి కార్యాచరణను చేపట్టిందన్నారు. గడప,గడపకు కార్యక్రమం ద్వారా నవరత్నాలు అమలు తీరు నేరుగా పర్య వేక్షిస్తున్నామన్నారు.ప్రతి ఒక్కరికి లబ్దిని కల్పిస్తున్నామన్నారు. ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చేసిన వాగ్దానాలన్నింటిలో 95శాతం అమలు చేసింది.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో అభివృద్ధి సుస్థిరంగా జరుగుతుందన్నారు,రాష్ట్ర వ్యవసాయరంగంలో దేశంలోనే అ గ్రగామిగా నిలిచిందన్నారు. విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో భారత 74వ గణతంత్ర ఉత్స వాలను రాష్ట్రప్రభుత్వం అత్యంత వేడుకగా నిర్వ హించింది. ఈ కార్యక్రమాలకు ముందస్తుగా హాజరైన సీఎం జగన్‌కు

≫2


జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం చేస్తున్న జనసేనాని పవన్

## వేర్పాటువాదం తీసుకువస్తే నాకంటే తీవ్రవాదిని చూడరు:పవన్

### జాతీయ పతాకావిష్కరణ అనంతరం కార్యకర్తలతో సమావేశం

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయ దురుద్దేశ్యంతో రాష్ట్రాన్ని విడగొట్టాలని చూస్తే నాకంటే తీవ్రవాదిని మీరు చూసి ఉండరని జనసేనాని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. పదవులు కాపాడుకోవడం కోసం రాష్ట్రాన్ని ముక్కలు చేయడానికి ప్రయత్నిస్తే తోలుతీసి విరగ్గొడతానని అన్నారు. మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని పవన్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆవేశంగా మాట్లా

≫2



## భారత్ బయోటెక్ చుక్కల మందు ఇన్‌కొవాక్ విడుదల

**న్యూఢిల్లీ, జనవరి 26:** కొవిడ్ నివారణకు భారత్ బయోటెక్ తయారు చేసిన నాసికా టీకా ఇన్‌కొవాక్‌ను కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, కేంద్ర శాస్త్రసాంకేతికశాఖ మంత్రి జితేంద్రసింగ్ గురువారం అధికారికంగా విడుదల చేశారు. ముక్కుద్వారా వేసే ఈ చుక్కల మందును వాషింగ్టన్ యూనివర్సిటీ

≫2

## 'యువగళం' విజయవంతం కావాలి

### తిరుమలేశుని ప్రార్థించిన నారా లోకేశ్

### సాంప్రదాయ దుస్తుల్లో స్వామివారి దర్శనం


గురువారం ఆలయ క్యూలైన్‌లో వస్తున్న లోకేశ్

**తిరుమల,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులను అధ్యయం చేస్తూ, రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా చేపడుతున్న 'యువగళం' పాదయాత్ర విజయవంతం కావాలని ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు టిడిపి జాతీయకార్యదర్శి, ఎమ్మెల్సీ నారా లోకేశ్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం చిత్తూరు జిల్లాలో కుప్పం నియోజకవర్గం నుంచి మొదలయ్యే ఈ పాదయాత్ర 400 రోజులు 4వేల కిలోమీటర్లు సాగుతుందన్నారు. ఈ పాదయాత్ర ప్రారంభానికి ముందు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నానన్నారు. గురువారం ఉదయం తెలుగుదేశంపార్టీ నాయకులు చిన్న రాజప్ప, బిటెక్ రవి, అనగాని

≫2













గురువారం విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రత్యేక శకటంలో పర్యటిస్తున్న హరిచందన్, గవర్నర్‌కు స్వాగతం చెబుతున్న సీఎం జగన్, ప్రసంగ పాఠాన్ని శ్రద్ధగా చదువుతున్న సీఎం జగన్

# అభివృద్ధి బాటలో గ్రామాలు

>> అధికార యంత్రాంగం ఘనస్వాగతం పలికింది. తరువాత రాజ్‌భవన్ నుంచి నేరుగా ఉత్సవ ప్రాంగణానికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు సీఎం జగన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ కెవి రాజేంద్రనాథ్, ఇతర ఉన్నతాధికారులు రేవు ముత్యాలరాజు, శంకర బాత్రాబాగి, జిల్లా కలెక్టరు ఢిల్లీరావు. విజయవాడ పోలీసు కమీషనర్ కాంతి రాణా తాతా. ప్రోటో కాల్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యరెడ్డి పలువురు మంత్రులు, ఇతర ప్రముఖులతో కలిసి ఘన సా ్వగతం పలికి గణతంత్ర ఉత్సవ వేదికపైకి తీసుకుని వచ్చారు. గవర్నర్ బిశ్వభూషణ్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్ని భారత జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆయనకు సహకారంగా నిలిచారు. ముఖ్యమంత్రి జగన్‌తో సహా జాతీయపతకానికి వందనం తెలిపారు. జాతీయ గీతాలాపన చేసారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఉత్సవాలు జరిగే మైదానంలో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత ్వ పథకాలకు సంబంధించిన శకటాల ప్రదర్శన జరిగింది. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య, విద్యా రంగం, సాంఘిక సంక్షేమం, వైద్యఆరోగ్యశాఖ, కోవిడ్ నియంత్రణ, గృహనిర్మాణం, నవరత్నాలు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ, గ్రామ/ వార్డుసచివాలయ వ్యవస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన, మహిళా, శిశు సంక్షేమశాఖ, పరిశ్రమలు, విద్యాశాఖ, ఆరోగ ్యశాఖ, గృహనిర్మాణ శాఖ, సమృద్ధికర వనరులు, పరిశ్రమల అభివృద్ధికి చోదకాలు, అటవిశాఖ, సత్ఫలితాలను ఇస్తున్న పలు అభివృద్ధి అంశాలతో కూడిన వివిధశాఖలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించారు. ప్రత్యేక పుష్పాలంకృత వాహనంలో గవర్నర్ ప్రత్యేక వాహనంలో పోలీసు పెరెడ్‌ను పరిశీలించారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఉద్దేశించి గవర్నర్ బిశ్వభూషణ్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో నవరత్నాలు ద్వారా అభివృద్ధి ఫలాలు అందరికి అం దుతున్నాయన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నేరవేరుస్తున్నామన్నారు. డీబీటీ ద్వారా ఇప్పటి వరకు రూ. 1.82లక్షల కోట్లుకు ప్రభుత్వం పంపిణీ చేసినట్లు పేర్కొ న్నారు. రైతుల సౌలభ్యం కోసం 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. ఇప్పటి వరకు్ల రైతు భరోసా కేంద్రాల ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు, రూ. 3,177 కోట్ల వ్యయంతో నాలుగు ఫిషింగ్ హార ్బర్‌ల నిర్మాణం చేపట్టిందన్నారు. రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన అజెండాతో పనిచేస్తోందన్నారు. విద్యా, వైద్య, ఆరోగ్యం, వ్యవసాయరంగాలకు ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఇదే సందర్భంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది మా సిద్ధాంతమనా ్నరు. ఆ లక్ష్యంతోనే ప్రభుత్వం కొందరు ఉద్దే ్దశపూర్వకంగా సున్నిత పరిస్థితులను సృష్టించినప్పుడు, తక్షణం స్పందించి పరిస్థితులను చక్కదిద్దుతున్నామనా ్నరు. రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లులేని వారి కోసం ఇళ్ళ పట్టాల కార్యక్రమం 31లక్షల మందికి ఇళ్ళ పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేసామన్నారు. మొదటి విడుతలో15లక్షలకుపైగా ఇళ్ళు నిర్మించి ఇస్తామన్నారు. రెండో దశలో పేదలకు ఇళ్ళు అందించే కార్యక్రమాలు పూర్తి చేస్తామనా ్నరు. ప్రతి నెలా ఒకటో తేదినే అరు ్వలందరికి పెన్షన్లు అందిస్తున్నామన్నారు. పేదలకు ఇళ్ళపథకంలో భాగంగా రూ. 28,084 కోట్లను ఇళ్ళ నిర్మాణం కోసం వెచ్చించామన్నారు, రూ. 23,535 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ. లక్ష కోట్లకుపైగా 7కోట్ల మందికి పైగా అందించామర్నారు. విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. విద్యను భవిష్యత్తుకు పాస్‌పోర్టుగా ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఇప్పటి వరకు రూ. 34,619 కోట్లు వ్యయం చేసిందన్నారు. మనబడి నాడు, నేడు కింద కొత్తగా పాఠశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం విద్యను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందించామన్నారు.

రాష్ట్రం పెట్టుబడిదారులకు, పర్యాటకులకు అత్యంత అనుకూలమైన గమ్యస్థానంగా ఉండబోతుందన్నారు. భారత రాజ్యాంగకర్త డా. బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం విజయవాడ నగరం నడిబొడ్డున ఏర్పాటు కాబోతుందన్నారు. ఇక్కడ వారి స్మారక ఉద్యానం కుడా వస్తుందన్నారు. రాష్ట్రంలో వివిధ వర్గాల సంక్షేమానికి అమలు చేస్తున్న వైఎస్ఆర్ రైతు భరోసా, జగనన్న గోరు ముద్ద, విద్యాకానుక, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, పెన్షన్‌కానుక, కంటివెలుగు, నాడు, నేడు, వైఎస్సార్ చేయూత, ఆసరా, మత్స్యకార భరోసా, వైఎస్సార్ బీమా. జగనన్నతోడు తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు తీరును వివరించారు. గామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు. ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా మన రా ష్ట్రం నిలు స్తోందన్నారు. జగనన్న అమ్మఒడి పథకం ద్వారా సుమారు 46లక్షమందికిపైగా తల్లులకు ప్రయోజనం కలిగించామన్నారు, తద్వారా వారి బిడ్డలు మధ్యలో చదువు నిలిపివేయకుండా ఆయా బిడ్డల అమ్మలు చర్యలు తీసుకుంటారని భావిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో నూరుశాతం సాక్షరతను సాధించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈ పథకం ద్వారా1 నుంచి ఇంటరు చదువుకునే విద్యార్థులున్న తల్లులకు ఏడాది రూ. 15వేల చొప్పున రూ. 19,617కోట్లు నేరుగా అమ ్మఒడి ఖాతాల్లో వేసామన్నారు. మనబడి., నాడు, నేడు కార్యక్రమంలో 45వేల పాఠశాలలు, 471 జూనియర్ కళాశాలలు, 151 డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్లువివరించారు. సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి, 55607 అంగన్‌వాడీల అభివృద్ధికి మూడు విడుతల్లో రూ. 17,805 కోట్లు కేటాయించామన్నారు. జగనన్న విద్యాకానుక ద్వారా విద్యార్థులకు రూ. 3700లు ఖరీదు చేసే విద్యాకిట్‌ను ఇస్తున్నామన్నారు. రైతు భరోసా కార్యక్రమం కింద గతంలో ఎన్నడులేని రీతిలో రైతులకు ఏడాదికి రూ. 13,500లు పెట్టుబడి సహయంగా అందజేయడంతో పాటుగా, ఈ వసతిని కౌలు రైతులకు అందుబాటులోకి తీసుకుని వచ్చా మన్నారు. జలయజ్ఞం కార్యక్రమంలో ద్వారా పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామన్నారు. 7.2లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందిస్తామన్నారుభావనపురం, మచిలీపట్టణం, రామయపట్టణం పోర్టుల నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానున్నదని తెలిపారు. స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం దేశవ్యాప్తంగా సంచలనాత్మక దిశ చట్టాన్ని అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు. ఈ చట్టపరిధిలో చోటు చేసుకునే నేరాలను 21రోజుల లోపు విచారించి, దర్యాప్తు చేసి, శిక్షను విధించడం జరుగుతుందన్నారు. ఇక సామాజిక మాధ్యమాల్లో వచ్చే అశ్లీంశాలపైన కేసుల నమోదవుతాయన్నారు. బాలికలపై జరిగే నేరాల విషయంలోనో పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామన్నారు. విభిన్నజాతులు, భాషలు సంస్కృతులు కలిగిన 1.3బిలియనుల మందిని ఐక్యంగా నిలిపిందన్నారు. పటిష్టమైన రాజ్యాంగం, తనదనుగుణంగా సార్వ భౌమం ఏర్పడ్డాయన్నారు. ఇంతటి ఆదర్శనీయ ప్రజస్వామిక దేశమైనందునే భారత్ ప్రపంచదేశాలకు ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. ప్రతిమనిషి రాజ్యాంగం కల్పించిన పౌరవిధులను, హక్కులను, స్వేఛ్ఛగా వినియోగిం చుకునే అవకాశం అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రయోజనానికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. పాలనా, అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాల అభివృద్ధి ప్రభుత ్వం నిర్మాణాతక చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు. ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా మన రా ష్ట్రం నిలుస్తోందన్నారు. వైఎస్సార్ నవశకం ద్వారా వలంటీర్లతో నిజమైన లబ్దిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దేశచరిత్రలోనే ఎక్కడా లేని విధంగా విద్యారంగ ప్రయోజనాల కోసం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత ్వం మాతృభాషకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. తెలుగుకు పాఠశాల విద్యలో గుణాత్మకంగా మంచి గుర్తింపును ఇస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య పరిరక్షణకు గ్రామ స్థాయిలో 10,032 వైఎస్సార్ క్లినిక్‌లు ఏర్పాటు చేసిందన్నారు. హైదారాబాద్, బెంగుళూరు, చైన్నయిలోని 138 ఆస్పత్రుల్లోను ఆరోగ్యశ్రీ పథకాన్ని అందిస్తున్నామన్నారు. కోవిడ్ నియంత్రణలో భాగంగా ఇప్పటి వరకు 3.2 కోట్ల నిర్ధారణ పరీక్షలు చేసిందన్నారు. రాష్ట్రంలోనే పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. పడకలు, ఐసీయూ సౌకర్యం, ఆక్సిజన్ ఉత్పత్తి చేస్తున్నామన్నారు. జనవరి21 నాటికి 100శాతం మొదటి డోస్ వ్యాక్సిన్ పూర్తి అయ్యింది. 15- 18 ఏళ్ళ వయస్సు ఉన్నవారికి 93శాతం హామీలను నెరవేరా ్చమన్నారు. వ్యవసాయరంగంలో అనుహ్య అభివృద్ధి చేసామని, ధాన్యం కొనుగోళ్ళు చేపట్టామని తెలిపారు. భారీగా వైద్య ఆరోగ్య సిబ్బందిని నియమించమన్నారు. 104, 108 సంచార వాహనాలను అధికంగా అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. పెన్షనుర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. దాదాపు 64లక్షల మందికి పెన్షన్ కానుకను ఇస్తున్నామన్నారు.

గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా పలు రంగాల్లో ప్రతిభావంతులకు, ఉద్యోగులకు, పోలీసులకు, ఇతర శాఖ అధికారులకు గవర్నర్ హరిచందన్ సత్కరించారు. ఈ ఉత్సవాల్లో శాసనమండలి స్పీకరు మోసేరాజు, శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారామ్ ,ఎంపీ బాలశౌరి తదితరులు పాల్గొన్నారు, రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా ప్రదర్శించిన శకటాల్లో గృహనిర్మాణశాఖ, పాఠశాల విద్యాశాఖ, సచివాలయశాఖ శకటాలకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అజయ్‌జైన్, వైశ్రీలక్ష్మి, ప్రవీణ్ ప్రకాశ్‌లు ఈ బహుమతులు గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు.



విద్యాశాఖ శకటం

# వేర్పాటువాదం తీసుకువస్తే నాకంటే తీవ్రవాదిని చూడరు : పవన్

>> డారు. కులాలను, ప్రాంతాలను విభజించి లబ్దిపొందడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కోనసీమలో కులకుంపట్లు రగల్చుతున్నారని ఆయన అన్నారు. స్వంత మంత్రి విశ్వరూప్ ఇంటిని తగులబెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని చూశారని ఆయన అన్నారు. తగులబెట్టిన వారిపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయారని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి ఇప్పటివరకు కోనసీమలో పర్యటించలేదని, బాధితుడైన విశ్వరూప్‌ను ఎందుకు పరామర్శించలేదని పవన్ ప్రశ్నించారు. ప్రధాన మంత్రిని కలిసినప్పుడు తిరుమల వెంకటేశ్వరుడి విగ్రహాలు ప్రసాదాలు ఇస్తున్నారని. ఈసారి తాను ప్రధానిని కలిసినప్పుడే రాష్ట్రంలో హిందూ దేవాలయాలను కూల్చుతున్న విషయంపై ఫిర్యాదు చేస్తానని అన్నారు. ఒక కులంతోనే పాలన సాగుతుందని అధికార పార్టీకి చెందిన మహిళా నేత ప్రకటిస్తే ముఖ్యమంత్రి ఖండించలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. తన పార్టీలో ఎవరైనా కులాలకు సంబంధించి ప్రకటనలు చేస్తే తాను ఖచ్చితంగా చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు. యువతలో మార్పు రావాలని, కులాలకు అతీతంగా ముందుకు వచ్చి పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు. తెలంగాణ యువత స్ఫూర్తి ఆంధ్రా యువతలో రావాలని ఆయన అన్నారు. తాను ప్రచారరథం వారాహీని కొనుగోలు చేస్తే ఆంధ్రరాష్ట్రంలో తిరగనివ్వమని ప్రగల్భాలు పలికారని, ఇప్పుడు తాను అదేవాహనంలో పర్యటిస్తున్నానని ఏం చేస్తారో చూస్తానని ఆయన అన్నారు. దమ్ముంటే తనతో పెట్టుకోవాలని అప్పుడే తన తడాఖా చూపిస్తానని అన్నారు. వైసీపీ నాయకుడికి ఉన్నది అణగారిన కులాలపై ఆధిపత్యం, అహంకారం మాత్రమే, ఎస్సీ ఎస్టీ నిధులు మళ్లింపు దీనికి ఉదాహరణ అని పవన్ అన్నారు. యువతకు ఎన్నో హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తరువాత వారిని నిలువునా మోసం చేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకోసం జనసేన పార్టీ రాజకీయ వ్యూహాలు ఉంటాయని, అవి కేవలం అభివృద్ధికి మాత్రమే పరిమితం అయి ఉంటాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజల కోసం జీవితాతం కూలీగా పనిచేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, ముఖ్యమంత్రి కావాలని పార్టీని పెట్టలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మనోహర్, ఇతర నాయకులు. జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# 'యువగళం' విజయవంతం కావాలి

>> సత్యప్రసాద్, రామకృష్ణ, ఎంఎస్‌రాజు, రవిచంద్రయాదవ్, అమిలినేని మధు, అనిత, ఎం. సుగుణమ్మ, నరసింహయాదవ్, వట్టికుంట శంకరనారాయణ, సింగంశెట్టి సుబ్బరామయ్య తదితరులుతో కలసి పట్టుపంచ, తెల్లనిచొక్క, కండువా ధరించి నారాలోకేశ్ ఆలయం వద్దకు చేరుకున్నారు. వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ ద్వారా సామాన్యభక్తుల తరహాలోనే ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన అనంతరం ఆయన ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు, నూతన సంవత్సర క్యాలండర్, డైరీలను బహుకరించారు. ఆలయం వెలుపలకు వచ్చిన లోకేశ్ భక్తులకు రెండు చేతులెత్తి దన్నం పెడుతూ అభివాదం చేశారు. అక్కడ నుంచి జిఎంఆర్ విశ్రాంతి గృహం చేరుకున్నారు. కొంతసమయం విశ్రాంతి తీసుకుని తిరుమలలోని కర్నాటకసత్రాల్లో జరిగిన మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులు కుమారుడు భరత్ వివాహానికి హాజరయ్యారు. నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ నుంచి మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో తిరుమల నుంచి కుప్పంకు రోడ్డుమార్గంలో పయనమయ్యారు. పోలీసుయంత్రాంం తిరుమలలో లోకేశ్ పర్యటనలో సాధారణ భద్రత కల్పించారు. తిరుమలలో లోకేశ్‌కు రాష్ట్రపంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు సింగంశెట్టి సుబ్బరా మయ్య శ్రీవారి చిత్రపటాన్ని బహుకరించారు.



**ప్రత్యేక ఆకర్షణగా లోకేష్ చిత్రపటం:** తిరుమల పర్యటనలో భాగంగా యువగళంకు ముందు జాతీయకార్యదర్శి నారాలోకేశ్‌కు తిరుపతి నియోజకవర్గ టిడిపి నాయకులు కార్పొరేటర్ ఆర్‌సి ముని కృష్ణ, సదాశివం, ఊట్లసురేంద్రనాయుడు లోకేశ్ ప్రతిమతో ఆర్టుచేసిన పటాన్ని బహుకరించారు. ఇది ఆయనను ఎంతగానో ఆకట్టుకుంది.

# భారత్ బయోటెక్ చుక్కలమందు ఇన్‌కొవాక్ విడుదల

>> సెయింట్ లూయిస్ సహకారంతో భారత్ బయోటెక్ అభివృద్ధి చేసింది. కరోనాకు ఇది ప్రపంచంలోనే తొలి నాసికా టీకా. 18 ఏళ్లు దాటిన వారికి దీన్ని రెండు ప్రాథమిక డోసులుగా, బూస్టర్ డోసుగాను వినియోగించవచ్చు. ఈ కార్యక్రమంలో భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్ల, సంస్థ జాయింట్ ఎండి సుచిత్ర ఎల్ల, సంస్థ జాయింట్ ఎండి సుచిత్ర ఎల్ల తదితరులు పాల్గొన్నారు. ఇన్‌కొవాక్ ఇప్పటికే కొవిన్ పోర్టల్‌లో అందుబాటులోకి వచ్చింది. ప్రైవేట్‌కు ఒక డోసు ధర రూ. 800 కాగా, ప్రభుత్వాలకు రూ. 325కు అందించనున్నట్లు భారత్ బయోటెక్ ఇటీవల వెల్లడించింది. ఈ వారం నుంచే ఈ టీకా మార్కెట్లో అందుబాటులోకి వస్తుందని తెలిపింది. ఇన్‌కొవాక్ వల్ల టీకా ఇవ్వడం, రవాణా, నిల్వ ఎంతో సులువవుతుంది. ఈ టీకాను అధికంగా ఉత్పత్తి చేసే అవకాశమూ ఉంటుంది. తద్వారా మహమ్మారిపై పోరాటానికి మరొక పదునైన అస్త్రం లభించినట్లయింది అని డాక్టర్ కృష్ణ ఎల్ల గత వెల్లడించిన విషయం తెలిసిందే.



ఇన్‌కొవాక్ చుక్కల మందును విడుదల చేస్తున్న కేంద్రమంత్రులు మన్సుక్ మాండవీయ, జితేంద్ర, సంస్థ చైర్మన్ కృష్ణా ఎల్లా, జెఎండి సుచిత్ర ఎల్లా

# కర్తవ్యపథ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**న్యూఢిల్లీ, జనవరి 26:** దేశ రాజధాని ఢిల్లీలో 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో మొదటిసారి నిర్వహించిన ఈ వేడుకల్లో జాతీయ పతాకాన్ని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆవిష్కరించారు. సైనిక దళాల నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫతా ఎల్ సిసీ హాజరయ్యారు. ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ఆర్మీకి చెందిన త్రివిధ దళాలు కవాతు నిర్వహించాయి. ఈజిప్ట్ నుంచి వచ్చిన 120మంది సైనికుల ప్రత్యేక బృందం కూడా కవాతులో పాల్గొన్నది. ఉదయం పదిన్నరకు విజయ్‌చౌక్ వద్ద మొదలైన కవాతు ఎర్రకోట వరకూ సాగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగే కవాతుకు ముందు ప్రధాని మోదీ జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం డిజిటల్ విజిటర్స్ బుక్‌లో సందేశాన్ని నమోదు చేశారు. వేడుకల కోసం ప్రధాని ప్రత్యేక వస్త్రధారణతో వచ్చారు. తెల్లని కుర్తా, ప్యాంట్, నల్లని కోటు, తలపై రాజస్థానీ తలపాగా ధరించారు. ఈసారి గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఓ ప్రత్యేకత ఉంది. ఆత్మనిర్భర్ కింద పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన యుద్ధ ట్యాంకులను ఈ వేడుకలో ప్రదర్శించారు. కర్తవ్యపథ్ పరేడ్‌లో భారత వైమానిక దళం, నౌకాదళం శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

861 బ్రహ్మోస్ రెజిమెంట్ ఈ కవాతులో పాల్గొన్నది. అర్జున్ ట్యాంకులు, నాగ్ క్షిపణులు, కె..9 వజ్ర టి ట్యాంకులు, 64 అసాల్ట్ ఇంజినీర్ రెజిమెంట్‌కు చెందిన 10 మీటర్ల షార్ట్ స్పాన్ బ్రిడ్జి వాహనాలు, అమృత్‌సర్ ఎయిర్ ఫీల్డ్‌కు చెందిన ఆకాశ్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, బిఎంపి..2 వాహనాలను ఈ వేడుకల్లో ప్రదర్శించారు.



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న వారికి అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ



గణతంత్ర వేడుకల్లో బైక్ ర్యాలీ





గురువారం న్యూఢిల్లీలో జరిగిన గణతంత్రవేడుకల్లో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ శకటం

## వారం - వర్జ్యం

**27-1-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
షష్ఠి మ. 03-14; రేవతి రా. 12-22
వర్జ్యం మ. 12-42 ల 02-16
రా. కా. ఉ. 10-30-12.00
యమగండం మ. 3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ. 8-24 ల 9-12 వ
మ. 12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృషభం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. ఆర్థికంగా ఆశించిన ఫలితాలుంటాయి.

**మిథునం:** కుటుంబంలో మనస్పర్థలు. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

**కర్కాటకం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. ప్రయాణం లాభిస్తుంది.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయం అమలు. ఆర్థిక ఇబ్బందులుంటాయి. గృహ యోగం.

**కన్య:** శుభ కార్యాలకు హాజరవుతారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**తుల:** రుణాలు మంజూరు. సోదరుల మధ్య ఐకమత్యం లోపిస్తుంది. వాహన యోగం.

**వృశ్చికం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** శత్రువులు మిత్రులవుతారు. తీర్థ యాత్రలు చేస్తారు. విద్యార్థులకు లాభం.

**మకరం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. చర్చలు వాయిదా.

**కుంభం:** సామాన్యంగా ఉంటుంది. శుభ వర్తమానం అందుకుంటారు.

**మీనం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. చిరు వ్యాపారులకు లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఫిబ్రవరిలో ఎస్ఎస్ఎల్వి రాకెట్ ప్రయోగం

### కనీసం 10 ప్రయోగాలు
### 20కి పైగా వివిధ పరీక్షలు
### ఏడాది మొత్తం గగన్‌యాన్ పరిశోధనలే
### షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్



షార్‌లో మీడియాతో మాట్లాడుతున్న డైరెక్టర్ రాజరాజన్, గోపీకృష్ణ

**శ్రీహరికోట (తడ), జనవరి 26 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ 2023లో షార్ కేంద్రంగా ఎన్నో విభిన్న ప్రయోగాలు, పరీక్షలు, పరిశోధనలు నిర్వహిస్తుందని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. గురువారం ఆయన శ్రీహరికోటలోని భాస్కర అతిథిగృహంలో మీడియాతో మాట్లాడారు. ఫిబ్రవరి నెలలో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ప్రయోగం ఉంటుందని చెప్పారు. ఎస్ఎస్ఎల్వి-డి2 పేరుతో ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నామన్నారు. గత ఏడాది ఆగస్టులో జరిగిన ఎస్ఎస్ఎల్వి డి-1 ప్రయోగం వైఫల్యం చెందడంతో అందుకు గల కారణాలను అన్వేషించి మళ్లీ ఈ తరహా రాకెట్‌ను సిద్ధం చేసినట్లు చెప్పారు. 2023 మొత్తం ప్రతిష్టాత్మకమైన గగన్‌యాన్ ప్రయోగానికి సంబంధించి ముందస్తు పరీక్షలు, పరిశోధనలు షార్‌లోనే జరుగుతాయని రాజరాజన్ చెప్పారు. 2022లో వివిధ రాకెట్లకు సంబంధించి 9 ఘన ఇంధన బూస్టర్ పరీక్షలు షార్‌లో విజయవంతంగా నిర్వహించామన్నారు. 2023 లోనూ ఈ ఒరవడి కొనసాగుతుందని, ఇందులో ఎక్కువగా గగన్‌యాన్‌కుసంబంధించి పరీక్షలు ఉంటాయని చెప్పారు. మానవ రహిత గగన్‌యాన్ ప్రయోగం కూడా 2023లోనే జరిగే అవకాశం ఉందన్నారు. అన్నీ అనుకూలిస్తే వచ్చే ఏడాది ఆఖరు నిసరికి మానవ సహిత గగన్‌యాన్‌ను షార్ నుంచి జరుపుతామని ఆయన పేర్కొన్నారు. 2023లో ఎస్ఎస్ఎల్వితో పాటు ఐదు పిఎస్ఎల్వీలు, రెండు జిఎస్ఎల్వి ఎఫ్2 రాకెట్లు, మరో రెండు ఎల్వి ఎం-3 భారీ రాకెట్లు శ్రీహరికోట నుంచి జరుపుతున్నట్లు షార్ డైరెక్టర్ వివరించారు. ప్రస్తుతం మొదటి, రెండవ ప్రయోగ వేదికలతో పాటు సరికొత్తగా రాకెట్ అనుసంధాన భవనాల వంటివి అందుబాటులోకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ రాకెట్ నిర్మాణ దశలు జరిగే ప్రాంతాలు అందుబాటులోకి వచ్చిన కారణంగా భవిష్యత్ ప్రయోగాలు చకచకా జరుపుకునే అవకాశం దొరికిందన్నారు. పిఎస్ఎల్వి రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని సూర్య పరిశోధనల కోసం షార్ నుంచి ప్రయోగిస్తామని, చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ఎల్వీఎం-3 రాకెట్ ద్వారా ప్రయోగిస్తామన్నారు. ఇవి కాకుండా నావిగేషన్ సేవల కోసం మన స్వదేశీ ఉపగ్రహాన్ని జిఎస్ఎల్వి ఎఫ్12 రాకెట్ ద్వారా షార్ నుంచి ప్రయోగించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే విభిన్న తరహా రాకెట్ ప్రయోగించడానికి అనువుగా కేంద్రాన్ని షార్ విస్తరించిందని, భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు మంజూరు కానున్నాయని పేర్కొన్నారు. ప్రైవేటు రాకెట్ల ప్రయోగం వంటివి 2022లో సాధించిన గొప్ప పరిణామంగా ఆయన చెప్పారు. ఎంసెస్ గ్రూప్ డైరెక్టర్ వి.గోపీకృష్ణ, రాధాకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీజే జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా

## అట్టడుగు వర్గాలకు న్యాయ సేవలో ప్రాధాన్యం
### హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా

**విజయవాడ, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత ప్రమాణాలతో కూడిన న్యాయవ్యవస్థ మనదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరికీ సమన్యాయం అందించాల్సిన అవశ్యకత ఉందని అన్నారు. ప్రజలకు వేగవంతంగా న్యాయాన్ని అందించేందుకు కృషి చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం(హైకోర్టు)లో జరిగిన 74వ గణ తంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ పికె మిశ్రా మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు, మహిళలు, చిన్నారులు వంటి వారికి న్యాయ సేవలు అందించడం ప్రాధాన్యతగా వర్గాలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సామాన్యునికి న్యాయ సేవలను సకాలంలో అందించేందుకు వీలుగా న్యాయ స్థానాలు విశేష చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. న్యాయవ్యవస్థ పేదలకు అండగా ఉంటుందన్నారు.



## జాతీయ జెండా ఆవిష్కరించిన చంద్రబాబు

**మంగళగిరి, జనవరి 26, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలకు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ విజన్-2047తో ప్రణాళికా బద్దంగా ప్రయాణం సాగించాలి పేదరికం, అసమానతలు లేని సమాజం సాధించడం లక్ష్యం కావాలని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. యువశక్తిని సక్రమంగా వినియోగించుకుంటే ప్రపంచంలో అత్యున్నత స్థాయికి భారత్ చేరుకుంటుందని చెప్పారు. రాష్ట్రంలో రాజ్యాంగ పరిరక్షణకు స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇప్పుడే విజన్-2047 సిద్ధం చేసుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్ళడం ద్వారా భారత్ ప్రపంచంలోని అగ్రదేశాల్లో 1 లేది 2వ స్థానాలకు చేరుతుందని వివరించారు. ఐటి విప్లవాన్ని అవకాశంగా మార్చుకోవడం ద్వారా తెలుగువారు ప్రపంచస్థాయిలో ఉత్తమ విజయాలు సాధించారని గుర్తుచేశారు. 2029నాటికి ఏపిని దేశంలో నెంబర్ 1 రాష్ట్రంగా మార్చేందుకు గత తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో ప్రణాళికాబద్ధంగా పనిచేశామని చెప్పుకొచ్చారు. వైసీపీ ప్రభుత్వం విధ్వంసాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని ఆరోపించారు. రాజ్యాంగ విరుద్ధ, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలనతో రాష్ట్ర భవిష్యత్ ప్రమాదంలో పడిందన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోలేకపోతే ప్రజాస్వామ్య మనుగడే ప్రమాదంలో పడుతుందని వ్యాఖ్యానించారు. తొలుత ఉండవల్లి నివాసంలో నారా చంద్రబాబు నాయుడు గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# వైభవంగా ఆద్యాది శ్రీమహాలక్ష్మి అమ్మవారి మహాకుంభాభిషేక మహోత్సవం

**జగ్గయ్యపేట, జనవరి 26, ప్రభాతవార్త :** సద్గురు శ్రీకందుకూరి శివానంద భగవాన్ల ఆనందవన ఆశ్రమంలో కొలువు తీరిన ఆద్యాది శ్రీమహాలక్ష్మి ్మ అమ్మవారి మహాకుంభాభిషేక మహోత్సవం వైభవంగా జరిగింది. కంచిపీఠాదీశులు జగద్గురు శ్రీశ్రీశ్రీశంకర విజయేంద్రసరస్వతి స్వామివారి చేతుల మీదుగా గురువారం మహాకుంభాభిషేక మహోత్సవం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల, హోమ పూర్ణాహుతులతో శాస్త్రోక్తంగా శోభాయమానం అయ్యింది. కంచిపీఠాదీశులు జగద్గురు శ్రీశ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పూజాది కార్యక్రమాలను నిర్వర్తించి భక్తులకు దివ్యసందేశం ఇచ్చారు. విశాఖపట్నం సమీపంలోని భీమ్లిలోని ఆనందవనం ఆ శ్రమంలో జరిగిన ఈవేడుకకు పలురాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలోని బలుసుపాడు శ్రీగురుధామ్, పరిసర ప్రాంత గ్రామాల గురుకుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో ఈవేడుకకు తరలివెళ్ళారు. వేడుకల్లో ఆత్మీయ అతిధిగా పాల్గొన్న ప్రముఖ తాత్వికులు, ధర్మప్రచారకులు, సద్గురు మానసపుత్రులు గెంటేల వెంకటరమణ సద్గురు శిష్యునిగా భక్తుల హృదయాలను హత్తుకునే రీతిలో సభలో ప్రసంగించారు. కుంభరాశిలో శనిభగవానుడు, జ్ఞాన కారకుడు గురుడు బలంగావున్నారని నేడు మహాలక్ష్మి ్మవారికి కుంభాభిషేకం నిర్వహించటం ద్వారా ఈతి బాధలు, ఆర్ధిక సంబంధిత సమస్యలు తొలుగుతాయని, సద్గురు కటాక్షంలో శుభం కలుగుతుందన్నారు. సద్గురు కుటుంబ సభ్యులు, ఆత్మీయులు రాఘవేంద్ర రావు, సత్యవతి, రాధాకుమారి, జయశ్రీ, ఎల్వి సుబ్రహ్మణ్యం, డాక్టర్ ప్రభాకర్, సుబ్బారావు, గోపాలరెడ్డి, గోపీచంద్, రామయ్య అనేకమంది భక్త సభ్యులందరిని ప్రస్తావిస్తూ సద్గురు మూర్తికి సేవలు అందించిన ధన్యులని పేర్కొంటూ నమస్కరించారు. పేదలకు సేవచెయ్యటం సద్గురు మూర్తికి ఎంతో ఇష్టమైన విషయమని అలాగే కంచి మహాస్వామి శంకర విజయేంద్రసరస్వతి స్వామి వారు కూడా సమాజానికి ఏవిధంగా సేవ చెయ్యాలనే తపన పడుతుంటారన్నారు. కరుణా మూర్తులుగా వారి జీవన గమనం అంతా ప్రజా సంక్షేమ దృష్టితో కూడుకున్నదన్నారు. ఆర్ధిక సంపదేకాదు హార్ధిక సంపద కూడా అందరికి అందించాలని సద్గురు మూర్తి తపన పడుతుండేవారని, సంస్కృతి మరింతగా విస్తరించే రీతిలో వారి ప్రతికదలిక ఉండేదన్నారు. ధర్మమూర్తుల దర్శనం, స్పర్శనం, స్మరణం కూడా మోక్షదాయకమన్నారు. ఈతిబాధల నుండి తొలుత మోక్షం పొందాలని, కేవలం ధన సంపద కాకుం డా జ్ఞాన సంపద కావాలనేది వారి ఆకాంక్షగా విశదీకరించారు. ఆర్ధిక సంపదే కాదు ఆధ్యాత్మిక సంపద కూడా దక్షిణ భారతదేశంలో విస్తరించాలనే వారి సంకల్పం మహోన్నతమైనదన్నారు. అందరి హృదయాల్లో ఈమహాత్ములను నిలుపుకోవటం, వారి బోధను ఆచరించటం కూడా కుంభాభిషేకమన్నారు.



ఆద్యాది శ్రీమహాలక్ష్మి అమ్మవారి మహాకుంభాభిషేక మహోత్సవంలో కంచిపీఠాదీశులు జగద్గురు శ్రీశ్రీశ్రీశంకర విజయేంద్రసరస్వతి స్వామి. ప్రసంగిస్తున్న వెంకటరమణ



## సీఎం జగన్‌కు సిరివెన్నెల కుటుంబం కృతజ్ఞత

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ చలనచిత్ర గీత రచయిత దివంగత సిరివెన్నెల సీతారామశాస్త్రి కుటుంబం సభ్యులు సీఎం జగన్‌ను ఆయన నివాస గృహంలో కలుసుకున్నారు. సిరివెన్నెల చికిత్సకు అయిన మొత్తం వైద్య ఖర్చును ఏపీ ప్రభుత్వం భరించింది. ఇందుకు కృతజ్ఞతగా ఆయన కుటుంబ సభ్యులు సీఎం జగన్‌ను కలుసుకుని ధన్యవాదాలు తెలిపారు. విశాఖపట్టణంలో ఇంటి స్థలాన్ని మంజూరు చేసినందుకు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున సిరివెన్నెల కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. తన తండ్రిగారితో సిరివెన్నెల సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. సిరివెన్నల సతీమణి పద్మావతి, కుమారులు యోగేశ్వరశర్మ, రాజా, కుమార్తె శ్రీలలితాదేవి సోదరుడు సీఎస్ శాస్త్రి ఉన్నారు.



జిల్లా కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్

## నవరత్నాల అమలులో కమిషనర్ సేవలు భేష్: కలెక్టర్

**శ్రీకాళహస్తి,జనవరి 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాల అమలులో శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ బి. బాలాజినాయక్ అత్యుత్తమ సేవలందించి నిరుపేదలకు సహాకరించినందుకు 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటరమణరెడ్డి ఉత్తమ సేవా అవార్డును అందించారు. శ్రీకాళహస్తి పురపాలకసంఘ పరిధిలో ముఖ్యమంత్రి అమలు చేసిన నవరత్నాల అమలుకు సంబంధించి కమిషనర్ బాలాజి నాయక్ చొరవ తీసుకున్నారు. ప్రతి ఇంటికి నవరత్నాల్లో లబ్ది పొందే నిరుపేదలకు సహాకరించారు. ముఖ్యంగా పట్టణ పరిధిలో ఇళ్ళు లేని నిరుపేదలను గుర్తించటంలో కీలకంగా వ్యవహారించారు. ప్రతి ఒక్కరికి గూడు సదుపాయంతో పాటు పెన్షన్లు అందని అర్హులకు గుర్తించి సహాకారం అందించారు. ఈ మేరకు గురువారం అవార్డు అందుకున్న మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్‌ను మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది ఘనంగా సత్కరించారు. జిల్లా కలెక్టర్ వెంకటర మణారెడ్డి ద్వారా కమిషనర్‌తో పాటు కమ్యూనిటి ఆర్గనైజన్ శ్రీమతి అజీజ్‌కు అవార్డు లబించగా మున్సిపల్ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మేనేజర్ ఉమామహేశ్వరరావు, డిఇఇ వెంకటరమణ, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ మధుసూధన్, వెంకటరమణారెడ్డి ఆర్ఓ నారాయణ రెడ్డి, ఆర్ఐలు రవి కాంత్, బాలంచంద్ర, శ్రీనివాసులు తదితరులు సత్కరించి అభినందించారు.



గంగలకుర్రు అగ్రహారంలో సంబరాలు చేసుకుంటున్న శివకేశవ యూత్ సభ్యులు

### ఢిల్లీ రిపబ్లిక్ డే పెరేడ్‌లో 'ఏకాదశ రుద్రుల ప్రభ' శకటం ప్రదర్శన

## కోనసీమలో హర్షాతిరేకాలు,సంబరాలు

**అంబాజీపేట,జనవరి 26,ప్రభాతవార్త:** ఢిల్లీలో జరిగిన 74వ జాతీయ గణతంత్ర దినోత్సవంలో ఏపీ రాష్ట్ర శకటంగా జగ్గన్నతోట ఏకాదశరుద్రుల ప్రభల శకటంను ముందుగా ప్రదర్శనలో వచ్చిన దృష్యాన్ని టీవీలలో చూసిన కోనసీమవాసులు హర్షాతిరేకం వ్యక్తం చేసారు. దేశంపైనా, భగవంతునిపైనా భక్తిని చాటుకుంటూ గౌరవ సూచికంగా కూర్చున్నవారు లేచి నిలబడి ఆనందం, భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఏకాదశ రుద్రుల ప్రభల విశిష్టతను ఢిల్లీ వరకూ చేరేందుకు ఎంతో కృషి చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారం 'శివ కేశవ యూత్' సభ్యుల ఆద్వర్యంలో స్వగ్రామంలో సంబరాలు చేసుకున్నారు. గంగలకుర్రు అగ్రహారం వీరేశ్వరస్వామి వారి రుద్రప్రభను అలంకరించే ప్రదేశంలో మిఠాయిలు పంచిపెట్టి, బాణాసంచాను కాల్చారు. ఏకాదశ రుద్రుల ప్రభల విశిష్ఠతను గుర్తించిన భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్ము, దేశ ప్రధాని నరేంద్రమోదీ, మాజీ రాష్ట్రపతి రామ్‌నాధ్ కోవింద్, కేంద్ర ప్రభుత్వానికి, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి శివకేశవ యూత్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శకటం రూపకల్పనకు కోనసీమలో పర్యటించి, ఏకాదశరుద్రులను దర్శించి, ప్రభల తయారీ విదానంను ఆమూలాగ్రం మెళుకువలను తెలుసుకుని, ప్రభ తయారి సామాగ్రిని సేకరించి, శకటం రూపకల్పనలో కీలకపాత్ర వహించిన రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ పోతుల కిరణ్‌కుమార్, చీఫ్ ఆర్ట్ డిమానుస్ట్రేషన్ ఘంటా మధు, సంబందిత అధికారులకు, సిబ్బందికి, శకటంను రూపొందించిన కళాకారులకు శివకేశవ యూత్ సభ్యులు, ఏకాదశ రుద్రులు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# టిటిడి తీరుపై టిడిపి నేతల ఆగ్రహం

### వైకుంఠం కంపార్టుమెంట్‌లో 45నిమిషాలు లోకేష్‌ను కూర్చోబెట్టడంపై మండిపాటు
### ప్రొటోకాల్ మరిచారంటూ అసహనం



**తిరుమల,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శన సమయంలో టిటిడి అధికారులు ప్రోటోకాల్ కూడా మరిచారని, భద్రత ఉన్న నాయకుడికి కల్పించాల్సిన కనీసం దర్శన నిబంధనలు కూడా టిటిడి అధికారులు పాటించకుండా, ఏకంగా 45నిమిషాలుపాటు వైకుంఠమ్ 1 కంపార్టుమెంట్‌లో కూర్చోబెట్టి నిరీక్షింపజేశారని మండిపడ్డారు. అక్కడ నుంచి బయటకు పంపిన తరువాత కూడా క్యూలైన్‌లోంచి ఆలయంలోనికి చేరుకోవడానికి మరో 25నిమిషాలు సమయం పట్టిందని ,టిటిడి తీరుపై పలువురు టిడిపి నేతలు అసహనం,ఆగ్రహం వ్యక్తం చేశారు. 27(నేటి)వతేదీ నుంచి చేపట్టనున్న యువగళం పాదయాత్ర సందర్భంగా ముందుగా శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం నారా లోకేష్ బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. గురువారం ఉద యం పలువురు పార్టీ నాయకులతో కలసి విఐపి బ్రేక్ దర్శనాలకు అను మతి తీసుకుని టిక్కెట్లు కొనుగోలు చేశారు. రాష్ట్ర పార్టీ నాయకులతో బాటు తిరు పతికి చెందిన పలువురు పార్టీ నాయకులు కూడా విచ్చేశారు. అందరినీ టిటిడి అధికారులు గురువారం ఉదయం 6.30గంటలకు ఆలయానికి చేరుకోవాలని సమాచారం అందించారు. ఆ సమాచారంతో లోకేష్‌తో బాటు పార్టీ నాయకులు టిటిడి సాంప్రదాయాన్ని పాటిస్తూ వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌లోనికి ప్రవేశించారు. ఎమ్మెల్సీగా ఆయనకు ప్రోటోకాల్ ప్రాధాన్యతనివ్వాలని, అంతేగాక అత్యంత భద్రత ఉన్న నాయకుడు కూడా కావడంతో ఆలయంలోనికి వైకుంఠమ్ క్యూలైన్లద్వారా నేరుగా అనుమతించాల్సి ఉందని టిడిపి నేతలు పేర్కొన్నారు. అయితే లోకేష్ వెంకన్న దర్శనంలో వైసిపి నేతలు చీఫ్‌ట్రిక్స్ ప్లే చేసి, టిటిడి అధికారులపై ఒత్తిడి చేసి, కంపార్టుమెంట్‌లో 45నిమిషాలు కూర్చోబెట్టారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వం దిగజారుడు తనానికి నిదర్శనమని బిటెక్ రవి విమర్శించారు. ఓటమి భయంతోనే నారా లోకేష్ పాదయాత్రపై వైసిపి విమర్శలు చేసి, లేనిపోని ఆంక్షలు పెడుతోందని అన్నారు. దీనిపై టిడిపి నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది టిటిడి అధికారులకు మంచిదికాదని, ప్రోటోకాల్ ఉన్న నాయకుడికి ఇలా చేయడం తగదని అసహనం చెందారు.



## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా రిపబ్లిక్‌డే ఉత్సవాలు

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద గణతంత్ర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు సోము వీర్రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానినరేంద్రమోడీ నేతృత్వంలో దేశం ఎంతో ప్రగతిని సాధించిందన్నారు. దేశాన్ని మరింత అభివృద్ధిచేసే దిశలో కేంద్రం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. తమ ప్రభుత్వహయంలో పేదలకు అందిన ప్రయోజనం మరేప్పుడు జరుగలేదన్నారు. పలువురు బిజెపిరాష్ట్ర, జిల్లా నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



శ్రీకాళహస్తీశ్వరాయం, జామియా మస్‌జిద్ వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

## ధార్మిక దివ్యక్షేత్రంలో 74వ గణతంత్ర దినోత్సవ ం

**శ్రీకాళహస్తి,జనవరి 26 ప్రభాతవార్త:** ధార్మిక దివ్యక్షేత్రం, పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి గురువారం 74వ గణ తంత్రదినోత్సవ వేడుకలతో కళ కళ లాడింది. వాడ వాడల్లో మువ్వనెల జెండా రెప రెప లాడింది. దేవాలయం, మసీదులు, చర్చిల్లో గణ తంత్ర దినోత్సవ వేడుకల్ని నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం పరిపాలనా భవనం వద్ద వేదపండితులు, అర్చకులు వేద మంత్రాలను పఠిస్తుండగా ఆలయ ఇఓ వికెసాగం బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేసి భరత మాత చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను వివరించారు. కాగా పట్టణంలోని జామీయా మస్‌జిద్ వద్ద ముస్లింలు ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఇక్కడ పలు మసీదులకు చెందిన మత గురువులు కలసి జాతీయ జెండాను ఎగురవేసి డాక్టర్ అంబెద్కర్ అందించిన రాజ్యాంగానికి సంబంధించి వివరించారు. శ్రీకాళహస్తి ఖాజీ మున్నా, మసీదు ఉపాధ్యక్షుడుఖలీల్ హుసేని, మౌలానా రేహాన్, మహాబూబ్‌బాషా, హాఫీజే ఖుర్ ఆన్ ఉస్మాన్, మీర్జా, ఉమర్, అబ్దుల్ కలాం, నాసిర్, ఇస్మాయిల్, షాహి తదితరుల సారధ్యంలో గణతంత్ర దినోత్సవంను కన్నుల పండువగా నిర్వహించారు. మసీదు ఎదురుగా మువ్వనెల జెండాల పందిరి వేసారు. కాగా పట్టణంలోని బేరివారి మండపం వద్ద బిజెపి నాయకుడు రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో జాతీయ జెండాను ఎగురవేసారు. భరతమాత పటానికి పుష్పాంజలి సమర్పించారు. ఔషధ తనిఖీ అధికారి కార్యాలయంలో డ్రగ్ ఇన్స్పెక్టర్ రుతు సారధ్యంలో జాతీయ జెండాను ఎగురవేసారు. ఈ కార్యక్రమాలను డ్రగ్ అసోసియేషన్ అధ్యక్షుతు నంద నరసింహులు పాల్గొన్నారు. కాగా శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్ జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేసారు. సిబ్బంది పాల్గొన్నారు.





గవర్నర్ బిశ్వభూషణ్, సిఎం జగన్,జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, ఎట్‌ది హోం కార్యక్రమంలో గవర్నర్ బిశ్వభూషణ, రాజ్‌భవన్‌లో సీఎం జగన్‌తో పివి సింధు



# రాజభవన్‌లో ఎట్‌హోమ్ కార్యక్రమం

### హాజరైన సిఎం జగన్,-చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, షట్లర్ పివి సింధు

**విజయవాడ.జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ సీఎం జగన్‌తో సహా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు అల్పాహార, తేనీటి విందును ఇచ్చారు. గురువారం సాయంత్రం రాజభవన్‌లో ఎట్‌హోమ్ పేరిట జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి హాజయ్యారు. సతీమణి భారతీరెడ్డితో కలిసి వచ్చిన సీఎం దంపతులకు గవర్నర్ దంపతులు బిశ్వభూషణ్, సుప్రవలు సాధారంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, మంత్రి, జోగిరమేష్,, వైకాంగ్రెస్ ఎంఎల్‌ఏలు వెల్లంపల్లి శ్రీనివాస్‌మల్లాది విష్ణు మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, పబ్లిక్ సర్వీసు కమీషన్ చైర్మన్ గౌతమ్ సవాంగ్, సమాచారశాఖ కమీషనర్ టి.విజయకుమార్‌రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తులు, వివిధ హోదాల పోలీసు అధికారులు పలువురు అధికార, అనాధికార ప్రతినిధులు, క్రీడాకారులు కీలకంగా ఒలంపిక్, ప్రపంచ బాడ్మింటిన్ పతకాల విజేత పీపీ సింధు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి .సీఎం జగన్ దంపతులను, చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాలతో కొద్ది సేపు ముచ్చటించిన తరువాత గవర్నర్ తేనీటి విందుకు హాజరైన ప్రతి ఒక్కరిని దగ్గరకు వచ్చి పలుకరించారు.. అనంతరం సీఎం జగన్, చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ దంపతులతో కలిసి విందుకు ఉపక్రమించారు. జాతీయ గేయాలాపనతో ఆరంభమైన ఎట్‌హోమ్ కార్యక్రమం జాతీయగీతాలాపనతోనే ముగిసింది.

ఎట్ హోమ్‌లో సీఎం జగన్, విపక్షనేతలు పరస్పరం పలుకరించుకుంటారని భావించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ.జనసేన, బిజెపి, వామపక్షాలకు చెందిన ప్రముఖ నాయకులు ఎవ్వరు రాలేదు. ఈ పర్యాయం కార్యక్రమంలో కొందరు ఉన్నతాధికారులు రాలేదు.

## నరెడ్కో చొరవతో జీవో నెంబర్ 145 రద్దు
### ఊపిరి పీల్చుకున్న రియల్ ఎస్టేట్ రంగం

**విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త:** నరెడ్కో నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ చొరవతో అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీస్ ద్వారా లేఅవుట్లు అభివృద్ధి చేసేటువంటి ప్రైవేటు డెవలపర్స్ విధిగా అదనపు ఐదు శాతం భూమిని ప్రభుత్వానికి ఉచితంగా ఇవ్వవలసినదిగా గతంలో వచ్చినటువంటి జోవో 145ను ప్రభుత్వం కొత్త జీవో నెంబర్ 13 ద్వారా రద్దు చేయడం ఎంతో హర్షణీయం. ఈ జీవో అమలులో ఉన్న సమయంలో ఐదు శాతం ఉచితంగా ప్రభుత్వానికి ఇవ్వవలసినటువంటి నిబంధన కారణంగా ప్రతి సంవత్సరం సుమారు 100 లేఅవుట్‌లకు అనుమతి మంజూరు జారీ చేసే విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్మెంట్ అథార్టీలో గడిచిన 2022 సంవత్సరాలలో కేవలం 9 లేఅవుట్లు అనుమతులకు పరిమితమైనటువంటి ఇబ్బందులను సబ్ రిజిస్టర్ ఆఫీస్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పడిపోతున్నటువంటి ఆదాయాన్ని దృష్టిలోకి తీసుకొని ఈ అన్ని విషయాలపై నరెడ్కో ఆధ్వర్యంలో ఒక సమగ్రమైన రిపోర్ట్ తయారుచేయడం జరిగింది. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ నరెడ్కో రాష్ట్ర కార్యవర్గం సారధ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పురపాలక శాఖా మంత్రి ఆదిమూలం సురేష్, పురపాలక ప్రిన్సిపల్ సెక్రటరీ వై.లక్ష్మీ, డిటిసిపి ముఖ్యులు విద్యుల్లతకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఆ విన్నపాన్ని సహృదయంతో మన్నించి సదరు జీవోను రద్దు చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

వార్త

సముద్రతీరాన్ని దాటిపోయేవారు భిన్న ప్రదేశాలను మారుస్తారే కానీ తమ అభిప్రాయాన్ని మాత్రం మార్చుకోరు.

-హోరేస్

# స్థానిక భాషల్లోనే తీర్పులు

భారతీయ భాషల్లోనే తీర్పులను అందుబాటులో ఉంచే సేవలను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ గురువారం గణతంత్ర దినోత్సవం నాడు శ్రీకారం చుట్టడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఎలక్ట్రానిక్ సుప్రీంకోర్టు రిపోర్టులు (ఈఎస్‌సిఆర్) ప్రాజెక్టు గురువారం నుండి మొదలవుతుందని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం షెడ్యూల్ భాషల్లో తీర్పులు అనువాద ప్రతులను అందుబాటులో ఉంచినట్టు ఆయన వెల్లడించారు. భారత్‌లో గుర్తించిన అన్ని ప్రాంతీయ భాషల్లోనూ సుప్రీంకోర్టు తీర్పును అనువదించే కార్యక్రమం కొనసాగుతుందని కూడా ఆయన వెల్లడించారు. ఈఎస్‌సిఆర్ ప్రాజెక్టులో భాగంగా సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ప్రస్తుతం ముప్పైనాలుగువేల తీర్పులు ఉన్నాయని ఇంగ్లీష్‌తోపాటు కోరుకున్నభాషలో అనువాద ప్రతులు కూడా లభించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు సిజెఐ వివరించారు. అంతే కాదు కక్షిదారుల సౌకర్యార్థం అనువాద ప్రతులను ఆఫ్‌లైన్ చేసే కార్యక్రమం కొనసాగుతుందని ఆయన ప్రకటించారు. స్థానిక భాషల్లోనే దేశ సర్వోన్నతన్యాయ స్థానం తీర్పులను అందుబాటులోకి తీసుకురావడం ఎంతో మేలు జరుగుతుందనటం దాంట్లో సందేహం లేదు. ప్రస్తుతం న్యాయస్థానాలు వెలువరిస్తున్న తీర్పులు అన్నీ ఇంగ్లీష్‌లోనే ఉంటున్నాయి. ఆ తీర్పులు సామాన్యులు ముఖ్యంగా గ్రామీణులకు ఏమాత్రం అర్థమయ్యే అవకాశాలు లేకుండాపోతున్నాయి. ఎక్కడ లోపం జరిగింది? తీర్పు తమకు వ్యతిరేకంగా ఎందుకు వచ్చిందో తెలుసుకోలేని అయోమయ పరిస్థితులు నెలకొంటున్నాయి. దీంతో వారు మధ్యవర్తులపై ఆధారపడాల్సి వస్తున్నది. స్థానిక భాషల్లో తీర్పులు వస్తే ఒకటి, రెండుసార్లు చదివి అవగాహన చేసుకొనే అవకాశం ఉంటుంది. ఇక న్యాయస్థానాల నుంచి వెలువడే తీర్పులే కాదు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు సంబంధించిన కార్యక్రమాలపై జరిగే ఉత్తరప్రత్యుత్తరాలన్నీ స్థానిక భాషల్లోనే జరగాలని నిర్ణయం ఏనాడో జరిగినా అది కాగితాలకే పరిమితమై పోయింది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి 1964 మే 14న తెలుగును అధికార భాషగా గుర్తించారు. అన్ని స్థాయిల్లోనూ తెలుగు అమలుకు శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు. ఐదు దశాబ్దాలు దాటినా నేటికీ తెలుగు అధికారభాషగా అమలు కావడంలేదు. తెలుగు భాషాభివృద్ధి ఎంతో చేస్తున్నామని మరొకపక్క గొప్పలు చెప్పుకుంటున్నారు. తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలు కూడా చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. తెలుగు రాష్ట్రాల్లో అధికారభాషా సంఘాలను కూడా ఏర్పాటు చేశారు. ఆ సంఘాలకు నామమాత్రపు అధికారాలు తప్ప కనీసం రాష్ట్ర పరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారాలైనా కట్టబెట్టలేదు. తెలుగు భాష అమలులో జరుగుతున్న నిర్లక్ష్యం సామాన్యులను తీవ్ర ఇక్కట్లకు గురి చేస్తున్నది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ నిర్వహించిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. రాష్ట్రంలో జరిగే వంద హత్యల్లో అప్పట్లో అరువై శాతం కేసుల్లోనే శిక్షపడుతున్నది. ఇందుకు ప్రధాన కారణం అభియోగపత్రం (ఛార్జిషీట్) పకడ్బందీగా దాఖలు చేయకపోవడమే అనే వాస్తవం ఆ సర్వేలో వెలుగుచూసింది. ఆ చార్జిషీట్‌లో అనేక పొరపాట్లు జరుగుతున్నట్లు గుర్తించారు. ఇందుకు అసలైన కారణాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన, అధ్యయనం 'అప్పా' చేసింది. దాదాపు నాలుగువేల మందికిపైగా కిందిస్థాయి ఉద్యోగులను కలుసుకుని సమాచారాన్ని సేకరించారు. దాదాపు యేటా లక్షాయాభైవేలకుపైగా ఎఫ్‌ఐఆర్ నమోదు అవుతున్న తరుణంలో ఆంగ్లభాష అంతగా రాని టైపిస్టులతో ఆ అభియోగపత్రాలు తయారు చేయిస్తున్నారు. బాధితులు చెప్పిన్న విషయాలను ఆంగ్లంలో తర్జుమా చేయడంలో ముఖ్య అంశాలను సమగ్రంగా ప్రస్తావించలేకపోతున్నారు. బాధితులతో తొలిదశలోనే ఆంగ్ల భాష పరిజ్ఞానం లేకపోవడంతో మధ్యవర్తులపై ఆధారపడక తప్పడం లేదు. దీంతో కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారులు టైపిస్టులు కూడా హత్య కేసులకు ఒక నమూనా, అత్యాచారాలకు ఒక నమూనా, దోపిడీలకు మరో నమూనా ఇలా ఒక్కో నమూనా తయారు చేసుకొని కేసులు వచ్చినప్పుడు పేర్లు మార్చి చార్జ్ షీట్ తయారు చేస్తున్నారే తప్ప కేసుకు సంబంధించిన అన్ని వాస్తవాలు అందులో పొందుపర్చలేకపోతున్నారు. కోర్టు ముందుకు వచ్చినప్పుడు వాస్తవంగా జరిగిన దానికి, చార్జ్‌షీట్‌లో ఉన్నదానికి తేడా ఉండడంతో బాధితులు తడబడుతున్నారు. ఫలితంగా ఎన్నో కేసులు వీగిపోతున్నాయి. ఇది కేవలం ఇంగ్లీష్‌లో అవసరం మేరకు ప్రావీణ్యం లేకపోవడం వల్ల జరుగుతున్న నష్టం. ఇప్పుడు కంప్యూటర్లు వచ్చిన తర్వాత ఈ పేర్లు మార్చే కార్యక్రమం మరింత సులువుగా మారిపోయింది. పొరుగునున్న మహారాష్ట్ర, ఒడిశా, కర్ణాటక, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో కిందిస్థాయి అధికారులందరూ తమ ఉత్తరప్రత్యుత్తరాలను స్థానిక భాషల్లోనే జరుపుతున్నారు. ఒక్క పోలీసు శాఖకే సంబంధించింది కాదు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఇలాంటి వైఫల్యాలు కోకొల్లలు. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషిచేస్తే సామాన్యులకు ఎంతో మేలు చేసినవారు అవుతారు. ఆంగ్లమే కాదు మరో భాష నేర్చుకోవడంలో తప్పు లేదు. కానీ తెలుగుకు అన్యాయం జరగకూడదు. త్రికరణశుద్ధిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగును అమలు చేయాలి. ఆ కోణంలో రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. మాతృభాషా వికాస స్థానం కల్పించి తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్ర తాంబూలం ఇచ్చి ప్రజలను ఇబ్బందిపాలు చేయడం

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం.



రమణమహర్షి

దేశం కోసం తమ జీవితాలను అర్పించగల, సర్వత్యాగాలు చేయగల, సత్యసంధులైన యువకులు నేడు కావాలి.



స్వామి వివేకానంద

# వర్గ సిద్ధాంతం..కృష్ణార్పణం!

**సమకాలీన జ్ఞానం సృజన, ఆవిష్కరణ గుణం,సానుకూల దృక్పథం, ఇవికదా ప్రజల జీవితాల్లో ఇప్పుడు విప్లవాన్ని తీసుకొస్తోంది?ఈ యుగ లక్షణాన్ని విస్మరించి, ఇది విప్లవాల యుగం,ఆయుధంగా విప్లవిస్తే విజయం మనదే అని ఊదరగొట్టడంలో అర్థమేమైన కనిపిస్తోందా? నిజంగా ప్రజల్ని ప్రేమించే, వారి పురోభివృద్ధిని ఆకాంక్షించే వారెవరైనా ఈ విషయాన్ని పట్టించుకుని తమతమ పరిధిలో సరైన మార్గదర్శనం చేసినప్పుడే ప్రజల్లో చైతన్యం మరింత వికసిస్తుంది. కొత్తతరాలు భ్రమల నుంచి బయటపడతాయి. అలా బయటపడిన నవతరం హైదరాబాద్ హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ తదితర ప్రాంతంలో దర్శనమిస్తోంది. అసలు ఈ ప్రాంతమంతా ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికాను తలదన్నేలా కనిపిస్తుంది. అంతర్జాతీయ ఐటి కంపెనీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేసుకుని కొత్త పని సంస్కృతిని, సాంకేతికతను విస్తరిస్తున్నాయి. అటు బెంగళూరులోనూ దాదాపు ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో 'వర్గ సిద్ధాంతం' వాసనలు కనిపిస్తున్నాయా? సాంకేతిక సృజన శీలురు, సరికొత్త కలలతో కొత్త ప్రపంచంలో విహరించేవారే కనిపిస్తారు.**



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ప్రపంచ ఆర్థిక వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ కేంద్రంఏర్పాటు చేయనున్నారు. ఆ వేదిక ఎండి జెర్గన్స్, తెలంగాణ జీవశాస్త్రాల శాఖ డైరెక్టర్ శక్తినాగప్ప ఇటీవల దావోస్‌లో తెలంగాణ ఐటి- పరిశ్రమల శాఖమంత్రి కెటిఆర్ సమక్షంలో ఈ మేరకు ఒక ఒప్పందంపై సంతకాలు చేశారు. ఇలాంటి కేంద్రాలు ఇప్పటికే ప్రపంచంలో 17చోట్ల పనిచేస్తున్నాయి. ఆరోగ్య పరిరక్షణపై జీవశాస్త్రాల అధ్యయనాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆసరాతో పరిశోధనలు చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని జినోమ్ వ్యాలీలో ఈ కేంద్రం అధ్యయనం-పరిశోధన శ్వాసగా పనిచేయనున్నది. ఇటు ఐటిరంగం, లాజిస్టిక్స్, అటు ఫార్మా రంగంలోనూ పెద్దఎత్తున పెట్టుబడుల వరద హైదరాబాద్‌ను ముంచెత్తుతోంది. దేశీయ-విదేశీ పెట్టుబడులు భారీ ఎత్తున రావడమంటే అది ఆర్థిక ప్రగతికి చిహ్నామని అందరికి తెలుసు. సరికొత్త టెక్నాలజీతో, కృత్రిమ మేథ ఆసరాతో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్న వర్తమానంలో మరోవైపు మావోయిస్టులు కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ మావోయిస్టు పార్టీస్ అండ్ ఆర్గనైజేషన్స్ ఆఫ్ సౌత్ ఏసియా (కంపోసా)ను మళ్లీ తెరమీదకు తెచ్చారు. ఈసారి అమృత్ అనే కామ్రేడ్ పార్టీ తరపున సమన్వయ కర్తగా ఉంటారని కొంతకాలం క్రితం ఆ పార్టీ ప్రకటించింది. గతంలో ఈ పాత్రను కొంతకాలం కోబడ్‌గాంధీ, చెరుకూరి రాజకుమార్ అలియాస్ ఆజాద్, ముప్పాల లక్ష్మణరావు తదితరులు నిర్వహించారు. తాజాగా అమృత్ (అజ్ఞాత వ్యక్తి) రంగంలోకి వచ్చారు. ఒకప్పుడు ఫిలిప్పీన్స్, నేపాల్, మలేషియా మరికొన్ని దేశాల్లో మావోయిస్టులు క్రియాశీలంగా ఉన్నప్పుడు పరస్పర సహాయ-సహకారం సంఘీభావం కోసం ఈ వేదికకు శ్రీకారం చుట్టినా ఆశించినంత ఫలితమేమీ కనిపించలేదు. పొరుగున ఉన్న నేపాల్‌లో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రచండ మావో మార్గం వీడి అధికార పీఠమెక్కారు. ఫిలిప్పీన్స్‌లో బలమైన నాయకుడిగా గుర్తింపు పొందిన జోస్ మేరియా సిసాన్ ఇటీవల మరణించాడు. అక్కడి పీపుల్స్ ఆర్మీ పూర్తిగా పలచబడింది. కాంబోడియా, కొలంబియా సంగతి సరేసరి. లాటిన్ అమెరికా, ఆగ్నేయాసియా ఎటుచూసినా మావోవాదులు పూర్తిగా చతికిలబడ్డారు. చేతులెత్తేశారు. ఆ దృశ్యం స్పష్టాతిస్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిస్థితుల్ని సిద్ధాంత మత్తులో పడి అంచనా వేయడంలో మావోయిస్టులు పూర్తిగా విఫలమయ్యారు. వారి వ్యూహం, ఎత్తుగడలు ఈ విషయాన్ని తెలియచేస్తోంది. ఇప్పటికీ పాత పారిభాషిక పదాలు (జార్గాన్) విశ్లేషణలు వారు వినిపించడం విడ్డూరం. నలభై ఏళ్లకుముందే కమ్యూనిస్టు చైనాలో అనూహ్యమైన మార్పుల్ని అప్పటి నాయకుడు డెంగ్ జియావో పింగ్ ప్రవేశపెట్టాక ఆర్థిక సంస్కరణలు





పెద్ద ఎత్తు చేపట్టాక, మరోపక్క సోవియట్ యూనియన్ కుప్పకూలినాక, భారత మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో మూడు దశాబ్దాల క్రితమే ఆర్థికసరళీకరణ, సంస్కరణలు ప్రారంభమయ్యాక, ఆ ఒరవడి బలంగా కొనసాగుతున్న నేపథ్యంలో మావో కాలం నాటి విశ్లేషణలు, సూక్తులు, సిద్ధాంతాలు, ఎత్తుగడలు ఎలా చెల్లుబాటవుతాయి? అన్న ప్రశ్న వేసుకోకుండానే భారత మావోయిస్టులు ఇంకా కంపోసా' పునరుద్ధరణ గూర్చి కలలుగనడం అందుకోసం అమృత్ పేరును ప్రకటించడం పసలేని వ్యవహారం తప్ప మరొకటి కాదు. ఒకప్పుడు 'కంపోసా'లో నామ మాత్రంగానైనా ఉన్న పార్టీల సంస్థల,వ్యక్తుల ఇప్పుడున్న పరిస్థితి ఏమిటి? వారి దేశాలు ఆర్థిక సంక్షోభాలు, సమస్యలు సుడిగుండాల్లో చిక్కుకుని సతమతమవుతుంటే వీరెలా విప్లవశక్తులకు ఊపిరి లూదుతారు? ఇలాంటి ప్రయోగాలు గతంలో ఎన్నో జరిగినా అవి గొప్ప ఫలితాలనివ్వలేదు. మఖలో పుట్టి పుబ్బలో మాడిన చందంగానే అయ్యాయి. కాలయాప, ఉన్నకొద్దిపాటి వనరులు, శక్తి సామర్థ్యాలు నిర్వీర్యం కావడం తప్ప ఒరిగిందేమీలేదు. ఇది నగ్నసత్యం. అయినా ఇంకా ఇంకా ప్రయోగాలు చేస్తామంటే అదెలా ప్రజానుకూల ప్రయత్నమవుతుందని తమని తాము మావోలు ప్రశ్నించుకోవలసిన సందర్భమిది. ఇది బహుళ ధృవ ప్రపంచం. గతంలో మాదిరి ఏకధృవ ప్రపంచ కాన్సెప్ట్ కనుమరుగైంది. దాంతో ఇప్పుడు శత్రువు ఎవరో తేల్చుకోలేని, పోల్చుకోలేని పరిస్థితితో సాయుధ పోరాటం,గెరిల్లాదండు, లాంగ్‌మార్చ్, విముక్తి ప్రాంతాల ఏర్పాటు అన్న వ్యూహం, ఎత్తుగడ నిరర్థకం. ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతున్న సందర్భంలో అలాంటి ఆలోచనలు పూర్తిగా అపరిపక్వమైనవి. నాల్గవ పారిశ్రామిక విప్లవ ఫలితాలు శిఖరాయమానంగా ప్రపంచ ప్రజలకు సామాన్యులకు అందుతున్న విషయం కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నా ఇంకా ఇది అర్థవలస, అర్థ భూస్వామ్య, సామ్రాజ్యవాద ధోరణిగల దేశమని విశ్లేషించి, వాస్తవ దూరమైన అంశాలను ప్రజల ముందుపెడితే దానివల్ల జన చైతన్యం వెల్లివిరుస్తోందా? సమకాలీన జ్ఞానం వికసిస్తోందా? సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయా? గొప్ప కాంతి పుంజం ఏదైనా దారి చూపుతుందా? లేదు. కళ్లెదుటి జీవనానికి, సిద్ధాంత కళ్లద్ధాంతాలతో మావోలు చెబుతున్న దానికి పొంతన కుదరక ప్రజలు, కార్యకర్తలు, సానుభూతిపరులు గందరగోళపడుతున్నారు తప్ప అద్భుతమేదీ చోటు చేసుకోవడం లేదు. సమకాలీన జ్ఞానం సృజన, ఆవిష్కరణ గుణం,సానుకూల దృక్పథం, ఇవికదా ప్రజల జీవితాల్లో ఇప్పుడు విప్లవాన్ని తీసుకొస్తోంది?ఈ యుగ లక్షణాన్ని విస్మరించి, ఇది విప్లవాల యుగం,ఆయుధంగా విప్లవిస్తే విజయం మనదే అని ఊదరగొట్టడంలో అర్థమేమైన కనిపిస్తోందా? నిజంగా ప్రజల్ని ప్రేమించే, వారి పురోభివృద్ధిని ఆకాంక్షించే వారెవరైనా ఈ విషయాన్ని పట్టించుకుని తమతమ పరిధిలో సరైన మార్గదర్శనం చేసినప్పుడే ప్రజల్లో చైతన్యం మరింత వికసిస్తుంది. కొత్తతరాలు భ్రమల నుంచి బయటపడతాయి. అలా బయటపడిన నవతరం హైదరాబాద్ హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ తదితర ప్రాంతంలో దర్శనమిస్తోంది. అసలు ఈ ప్రాంతమంతా ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికాను తలదన్నేలా కనిపిస్తుంది. అంతర్జాతీయ ఐటి కంపెనీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేసుకుని కొత్త పని సంస్కృతిని, సాంకేతికతను విస్తరిస్తున్నాయి. అటు బెంగళూరులోనూ దాదాపు ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో 'వర్గ సిద్ధాంతం' వాసనలు కనిపిస్తున్నాయా? సాంకేతిక సృజన శీలురు, సరికొత్త కలలతో కొత్త ప్రపంచంలో విహరించేవారే కనిపిస్తారు. వర్గసిద్ధాంతం అంతటా లుప్తమైన వైనం స్పష్టంగా అగుపిస్తోంది. కర్ణాటక నుంచి తెలంగాణలోకి ప్రవేశించే కృష్ణానదిలో ఆ సిద్ధాంత వాసనలు కొట్టుకుపోయాయి. కృష్ణార్పణం. ●

# ఎన్నికల చుట్టూ పార్టీల కూటములు!

**బొల్లిమంత సాంబశివరావు**

సాధారణ ఎన్నికలకు ఇంకా 15 నెలలు ఉండగానే పాలక రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల ఎత్తుగడలు, కలిసివచ్చే పార్టీలతో కూటమి ఏర్పాటు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. పరస్పర విమర్శలు, వాదోపవాదాలు కొనసాగిస్తున్నాయి. జాతీయ స్థాయిలో,రాష్ట్రాల స్థాయిలో కూటముల కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పటికే ఎన్డీయే కూటమి, యూపిఏ కూటములు ఉండగా వీటికి వ్యతిరేకంగా కెసిఆర్,కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్‌లు కలిసి కూటమి ఏర్పాటు ప్రయత్నాలు తీవ్రతరం చేస్తున్నారు.సిపిఐ, సిపిఐ(యం) పార్టీలు ఇందులో చేరేందుకు సిద్ధమవుతూ, మరోవైపు యూపిఏ భాగస్వామ్య ప్రాంతీయ పార్టీలైన డియంకె, ఆర్‌జెడి, పార్టీలతో ఎన్నికల పొత్తులో కొనసాగుతున్నాయి. ఈ పార్టీల కూటముల రాజకీయ లక్ష్యంఎన్నికల్లో గెలిచి అధికారంలోకి రావడం. అందుకు ఎన్‌డిఏ, యూనిఏ కూటములను ఓడించడం. అంటే అధికారమే వీరి ప్రధానలక్ష్యం. ఆర్థిక విధానాల అమలు గురించి సామ్రాజ్యవాదం, బడా పెట్టుబడిదారుల బహుళజాతి సంస్థల దోపిడీ గురించి దేశ వనరుల వినియోగం గురించి భూసంస్కరణల,పారిశ్రామిక విధానం గురించి ఈ పార్టీలకు ఒకే విధానం ఉంది. ఆచరణలో ఈ పార్టీలన్నీ సామ్రాజ్యవాదుల, బడా పెట్టుబడిదారుల, భూస్వాముల అనుకూల విధానాలనే అనుసరిస్తున్నాయి. మోడీకి వ్యతిరేకంగా జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రస్థాయిలో ప్రాంతీయ పార్టీలైె డిఎంకె, టియంసి. సమాజ్‌వాది, ఆర్‌జెడి తదితర పార్టీలు మోడీ విధానాలను వ్యతిరేకిస్తున్నాయి. రాష్ట్రాల హక్కులు హరించబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రాంతీయ పార్టీలైన ఆమ్‌ఆద్మీ, టి.ఆర్.ఎస్ పార్టీ ఇప్పుడు జాతీయ పార్టీలుగా పరిణామం చెందాయి. ఈ పార్టీలు రాష్ట్రంపై కేంద్రం పెత్తనాన్ని వ్యతిరేకిస్తున్నాయి. కెసిఆర్ నాయకత్వాన బిఆర్‌ఎస్‌పార్టీ రాజ్యాంగాన్ని తిరిగిరాయాలంటున్నది. పరిపాలనా విధానంలో మాత్రం ఈ పార్టీలన్నీ ప్రజావ్యతిరేక విధానాలే అనుసరిస్తున్నాయి. మోడీ విధానాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ జోడోయాత్ర ప్రారంభించారు. మోడీ విధానాలపై విమర్శలు గుప్పిస్తున్నారు.మోడీ ప్రభుత్వాన్ని గద్దెదింపాలని పిలుపు ఇస్తున్నారు. రాహుల్‌గాంధీ ఈ సందర్భం



గా ఒక ప్రశ్నకు సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ నాయకత్వాన ఉన్న యూపిఏ ప్రభుత్వం, మతాలను, కులాలను ఉపయోగించలేదా, ప్రజా ఉద్యమాలను, గిరిజన ఉద్యమాలను రక్తపుటేర్లలో ముంచలేదా? ఉద్యమకారులను నిర్బంధించే ప్రమాదకర చట్టాలు చేయలేదా? రాష్ట్రాలకు ఉన్న హక్కులను హరించే విధానాలు అమలు జరపలేదా? కాంగ్రెస్ పాలనలోనే బాబ్రీమసీద్ కూల్చివేయబడలేదా? ప్రభుత్వరంగ సంస్థల్లోకి ప్రైవేట్ పెట్టుబడులను ఆహ్వానించలేదా? బహుళజాతి సంస్థలకు ద్వారాలు బార్లా తెరవలేదా?ప్రపంచ బ్యాంక్, ఐయంఎఫ్ విధానాలను అమలు జరపలేదా? సామ్రాజ్యవాదుల ప్రయోజనాలు కాపాడలేదా? కాంగ్రెస్ అనుసరించిన విధానాలనే మోడీ ప్రభుత్వం మరింతదూకుడుగా అమలు జరుపుతున్నది. అందువలన రాహుల్‌గాంధీ జోడో యాత్ర ప్రజల ప్రయోజనాల కోసం కాదు, యూపిఏ కూటమిని తిరిగి అధికారంలోకి తీసుకురావడం కోసమే. బిజెపిని వ్యతిరేకించే అన్నిపార్టీల లక్ష్యం ఎన్డీయే కూటమిని రానున్న ఎన్నికల్లో ఓడించి, మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించడమైనప్పుడు ఈ పార్టీలన్నీ కలిసి ఎందుకు ఐక్యంగా కార్యాచరణ చేయడం లేదు. కాంగ్రెస్ పార్టీతో ఫ్రంట్ కట్టమని, దాన్ని ఓడిస్తామని బిఆర్‌ఎస్, ఆమ్‌ఆద్మీ, సమాజ్‌వాది పార్టీలు ఎందుకు చెబుతున్నాయి. మోడీ ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకే బిఆర్‌ఎస్ ఏర్పాటయిందని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రచారం చేస్తున్నారు. ఆయన విధానాలు, మోడీ విధానాలకు భిన్నంగా ఉన్నాయా? ఈ అధికార కూటముల్లో సిపిఐ, సిపిఐ(యం) పార్టీలది విచిత్రమైన విధానం.జాతీయ స్థాయిలో ఎన్డీయేకు వ్యతిరేకంగా ఏర్పడే కూటమిలో కాంగ్రెస్ ఉండాలని సిపిఐ అంటుంది. రాహుల్ జోడోయాత్రకు మద్దతు తెలిపి ముగింపు సభలో పాల్గొంటున్నది. మరొకపక్క కాంగ్రెస్‌ను వ్యతిరేకించే బిఆర్‌యస్, ఆమ్‌ఆద్మీ, సమాజ్‌వాది పార్టీలతో కూటమి అంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీకి వ్యతిరేకంగా తాము వ్యతిరేకించే బిజెపితోపొత్తు కోసం ఆరాటపడుతున్న టిడిపి,జనసేనతో ఎన్నికల పొత్తుకు సిద్ధమైయ్యాయి. దీన్ని అవకాశవాద రాజకీయమనరా! దేశంలో ఇందిరాగాంధీ సంస్కరణలను సమర్థించడం, ఆంధ్రప్రదేశ్ 1985 టిడిపితో పొత్తు, ఇతర రాష్ట్రాల్లో పొత్తుల వలన సిపిఐ, సిపిఐయం పార్టీలు తమ శ్రేణులను ఎలా కోల్పోయి బలహీనపడింది, పేదలు పార్టీకి దూరమై పాలక పార్టీలవైపు వెళ్లింది చూశాం. అదే తప్పిదాన్ని నేడు కొనసాగిస్తున్నాయి. విశాల ప్రజా ఉద్యమ నిర్మాణం కోసం విప్లవ కమ్యూనిస్టు పార్టీలతో సిపిఐ, సిపిఎం పార్టీలు ముందుకు రావాలి. ●

# రైతు రాజ్యం బిఆర్‌ఎస్‌తో సాధ్యమేనా?

**మోటె చిరంజీవి**

నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న మాటను నిజం చేస్తూ తెలంగాణ ఉద్యమాన్ని భుజాలు ఎత్తుకొని తెలంగాణ స్వరాష్ట్రం సాధించిన తర్వాత 9ఏళ్ల పాలనలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ,సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న టిఆర్‌ఎస్ పార్టీ బిఆర్‌ఎస్ పార్టీగా అవతరించి ఖమ్మంలో అనుకున్న దానికంటే ఎక్కువ మందితో సభ నిర్వహించి, దేశంలో అధికారంలోకి వస్తే ఏమి చేస్తాం అన్న భావనను దేశ ప్రజలందరికీ తెలిసేలా, దేశం గర్వించేలా చేశారు ముఖ్యమంత్రి కెసిఆర్. బిఆర్‌ఎస్ పార్టీ ఏకైక అజెండా సమాజంలోని అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కోసం ముందుకువస్తుంది అనే విషయాన్ని చెప్పకనేచెప్పారు. 'అబ్ కి బార్ కిసాన్ సర్కార్' అనే రణ నినాదంతో కేంద్రంలో ఉన్న అధికార పార్టీపై కోరుకు శంఖారావడం పూరించారు.రైతును రాజు చేయాలన్న సంకల్పంతో, అనేక సంక్షేమ పథకాలను రైతుబంధు, రైతుబీమా వంటి అత్యద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టి, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తూ, వాటిని దేశంలో అమలు చేయాలని, కేంద్రం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండకట్టి, రైతులకు, రైతుకుటుంబాలకు ఆపన్నహస్తం అందించారు. రైతు కేంద్రంగా అనేక చారిత్రక ఉద్యమాలు జరిగాయి. ఆంగ్లేయుల పాలనలోనే దేశంలో భూసంస్కరణల కోసం రైతులు ఉద్యమించారు. సిస్తులు చెల్లించని రైతుల నుంచి భూములను లాక్కున్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా నినాదించారు. దున్నే వాడిదే భూమి అనే నినాదంతో రైతన్నలు 1768 నుంచి 1800 వరకు ఆంగ్లేయులతో పోరాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జై జవాన్, జైకిసాన్ లాంటి ఎన్నో నినాదాలు రాజకీయాల్లో రైతుల ప్రాధాన్యాన్ని చాటిచెప్పాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ విధానాలకు వ్యతిరేకంగా 1994లో దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు సాగాయి. అప్పటి నాయకులు నిరంతరం రైతు సమస్యలను పరిష్కరించడం కోసం అనేక రైతు ఉద్యమాలు చేశారు. మాజీ ఉప ప్రధాని దేవీలాల్ 60వేల కోట్ల పంట రుణాలను రద్దు చేయించడం జరిగింది. మొన్నటికి మొన్న ఇప్పుడున్న కేంద్రప్రభుత్వంపైన కేంద్రం తీసుకువచ్చిన వ్యవసాయ వ్యతిరేక చట్టాలను తొలగించడం కోసం రాకేష్ టికాయత్ లాంటి వారు, అనేక మంది రైతులను కలుపుకొని దేశ రాజధానిని వేదికగా చేసుకొని ఉద్యమాలు చేసి, అనేక పార్టీల మద్దతును కూడగట్టి, చట్టాలను తొలగించడం కోసం కేంద్రం వెనక్కి తీసుకునేలా చేసి విజయం సాధించాడు. అందులో కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారికి మద్దతు తెలిపింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తొమ్మిదేళ్ల కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాయి.ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు సంవత్సరానికి



ఒక్కపంటే తీసేవారు. కానీ ప్రాజెక్టులు నిర్మించి, భూగర్భజలాలు పెంచి సంవత్సరానికి మూడ పంటలు తీస్తున్నారు రైతులు. దిగుబడి పెరిగింది, రాబడి పెరిగింది. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతుబీమా,సబ్సిడీ ద్వారా అందించేటువంటి వివిధ రకాల పనిముట్లు, విత్తనాలు, మొక్కలు ఇలా చాలా రకాలుగా ఇస్తున్న ప్రభుత్వం గొప్పదని కితాబునిస్తున్నారు. అసలైన రైతు రాజ్యం తెలంగాణలో ఉందని అన్ని రాష్ట్రాల రైతులు చూస్తున్నారు. కారణం ఇక్కడ రైతే రాజు, రైతు సంక్షేమ ప్రభుత్వమే నడుస్తుంది. ఏటా కొన్ని వేలకోట్ల ఖర్చుతో వ్యవసాయ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, రైతు బాగుకోసం పరితపిస్తుంది బిఆర్‌ఎస్ ప్రభుత్వం. రాష్ట్రం ఏర్పడగానే రైతు సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయరంగంపైన దృష్టి కేంద్రీకరించిన ముఖ్యమంత్రి ఆలోచన దృక్పథంతో విద్యుత్ నుంచి సాగునీటి వరకు ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ సాధ్యంకానీ రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టు, ఎరువులు, విత్తనాల సరఫరా, రైతువేదికలు, కల్లాలు, చేపల పంపిణీ, గొర్రెల పంపిణీ, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి రైతుల కళ్లల్లో ఆనందాన్ని నింపుతున్నారు. రైతుల కోసం ఇన్పుట్ సబ్సిడీతోపాటు, డ్రిప్పు పథకానికి సబ్సిడీ ఇస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారు. ఒకప్పుడు పంట పొలాల దగ్గరికి రైతులు వెళ్లి నీళ్లు కట్టాలంటే కరెంటు ఎప్పుడు పోతుందో తెలియదు. ఎప్పుడొస్తుందో తెలియదు.రాత్రిపూట బాయిల దగ్గరికి, పొలాల దగ్గరికి పోయిన రైతుకు కరెంటు కష్టాలు, దారినపోతుంటే ఏమైతదో తెలియదు. ఇంటికి క్షేమంగా వస్తాడో రాడో తెలియదు. మరి ఇప్పుడు 24గంటల కరెంట్‌తో, రోజు మొత్తంలో ఎప్పుడైనా బాయికాడికి పోయి నీళ్లు కట్టుకునే పరిస్థితి. బోర్లు ఎండిపోయి బీడుపడ్డ పొలాలు, నెర్రలు బారిన పొలాలు, ఇదివరకు కనబడేవి. ఇప్పుడు ఎటు చూసినా పచ్చటి తివాచీ పరిచినట్లు తెలంగాణ నేల కనబడుతుంది. కులవృత్తులు వారిని ప్రోత్సహించేందుకుగాను శ్వేతవిప్లవం, నీలి విప్లవంతో వినూత్న మార్పులు వచ్చాయి. మాంసాన్ని ఉత్పత్తి చేయడానికి కోళ్లపెంపకం, గొర్రెల,మేకల పెంపకాన్ని సైతం ప్రోత్సహిస్తుంది. వ్యవసాయం అంటే పంటలు పండించడమే కాకుండా, పెంపుడు జంతువుల పెంపకంతో పాటు ఆర్థికంగా ఎదగడానికి, అనేక నూతన సంస్కరణలు చేసి అన్ని రకాలుగా తోడ్పాటును అందిస్తున్నారు. అన్నదాతకు ఆసరాగా అన్నితానై పెట్టుబడి సహాయం నుంచి మొదలుకొని, పంట పెట్టడం కోసం విత్తనాలు ఇచ్చి, తక్కువ ధరలో ఎరువులు ఇచ్చి, పంట చేతికి వచ్చినాక రైతు వేదికల ద్వారా, ఐకెపిల ద్వారా పంటలను కొనుగోలు చేస్తూ రైతులకు బంధువు ఆసరా అవుతూ రైతుల కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందన్న మనోధైర్యాన్ని రైతు గుండెల్లో నింపింది ప్రభుత్వం. ●

# ప్రజావాక్కు



## అర్హులకు మాత్రమే నిరుద్యోగ భృతి

**తెలంగాణలో** నిరుద్యోగులకు వరంలా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల ఖాళీలభర్తీ కోసం నోటిఫికేషన్లను వరుసగా విడుదల చేస్తున్నారు.మరిన్నినోటిఫికేషన్లు రాబోతున్నాయని ప్రకటనలు వస్తున్నాయి. ఇదే సందర్భంలో నిరుద్యోగ భృతిని కూడా నిరుద్యోగ అభ్యర్థులకు వెంటనే అందించే కార్యక్రమం ప్రారంభించాలి.టిఆర్ఎస్ ప్రభుత్వంగతఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామని వాగ్దానం చేసి నాలుగేళ్లు దాటింది. నిరుద్యోగులు భృతి కోసం దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్నారు. మరో పదినెలల్లో తెలంగాణలో శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. ఇకనైనా లక్షలాదిమంది నిరుద్యోగులు ఎదురుచూస్తున్న భృతి అందించి వారినిఆర్థికంగా ఆదుకోవాలి. చాలా మంది నిరుద్యోగులుఅరకొర వేతనాలతో ప్రైవేట్‌విద్యాసంస్థల్లో పనిచేస్తున్నారు. కనుక ప్రస్తుతం ఉద్యోగాల ప్రకటనల రాత పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను మాత్రమే నిరుద్యోగ భృతికి అర్హులుగా నిర్ణయించి అమలు చేయాలి.

-జి.అశోక్, గోదూరు, జగిత్యాల

## సెల్‌ఫోన్‌తో ప్రమాదాలు

**రాష్ట్రవ్యాప్తంగా** ఇటీవల కాలంలో జరుగుతూ ఉన్న అనేక రోడ్డు ప్రమాదాలకు కారణం అధికంగా సెల్‌ఫోన్ వాడుతూ వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణాలుగా సర్వేలు చెబుతున్నాయి. సంబంధిత అధికారులు పెనాల్టీలు విధించకపోవడ, ట్రాఫికు సిగ్నల్ వద్ద కూడా ఫోన్ మాట్లాడినా జరిమాన విధించకపోవడం అలాగే రోడ్ల మీదనడిచే పాదచారులు కూడా సెల్ మాట్లాడుతూ కూడా ప్రమాదాలకు గురవుతూ ఉన్నారు. అధికారులు స్పందించి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారి మీద చర్యలు తీసుకోవాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ఆస్పత్రుల నిర్వహణలో లోపాలు

**ప్రభుత్వాలు** మారినా, పథకాలు మారినా ప్రభుత్వ ఆస్పత్రుల తీరు మారడం లేదు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత, మందుల కొరత, వైద్యపరికరాల కొరత, వైద్యుల్లో సమయపాలన లేకపోవడంతో సర్కారీ ఆస్పత్రులనే నమ్ముకున్న పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలు ప్రభుత్వ వైద్యం అందక ప్రైవేట్ చికిత్స చేసుకునే ఆర్థికస్తోమత లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఇతర దేశాలు అవలంభిస్తున్న విధానాలపై అధ్యయనం చేసి ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణపై ఒక ప్రత్యేక విధానం తీసుకు రావాలి.

-ఎస్. రామారావు, శ్రీకాకుళం జిల్లా

## పకడ్బందీగా టీచర్ల పదోన్నతులు

**తెలంగాణ** ప్రభుత్వం ఏడున్నర ఏళ్ల తర్వాతనైనా టీచర్ల పదోన్నతులు చేపట్టడంసంతోషం. ఈసారి ప్రభుత్వంటీచర్ల పదోన్నతులను ఎలాంటి అవకతవకలు జరగకుండా పక్కాగా నిబంధనలురూపొందించి అమలు చేయాలి. ఇంతకుముందు ఎవరైతే ప్రమోషన్‌ను నిరాకరించారోవారిని ప్రమోషన్‌ల జాబితా నుంచి తొలగించాలి. గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పోస్టుల సీనియారిటీ జాబితాను మార్కులు,ర్యాంకులు కాకుండా జాయినింగ్ తేదీని ప్రామాణికంగా తీసుకొని రూపొందిస్తున్నారు. ఇది అశాస్త్రీయమే కాక ప్రతిభగల ఉపాధ్యాయులకు ప్రమోషన్‌ను నిరాకరించడమే అవుతుంది. ప్రభుత్వం నిర్దేశించిన గడవులో చేరిన డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ స్కూల్ అసిస్టెంట్‌లందరినీ మార్కులు, ర్యాంకులు, పుట్టినతేదీ, జాయినింగ్ తేదీ వీటి ప్రాధాన్యత క్రమంలో సీనియారిటీ జాబితాలు రూపొందించాలి. అప్పుడు అందరికీ న్యాయం జరుగుతుంది.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామజిల్లా

## భారీ ప్రకటనలు అవసరమా?

**రాష్ట్ర** వైద్యఆరోగ్య శాఖలో ఖాళీలభర్తీ వివరాలతో రాష్ట్ర ప్రభుత్వం దినపత్రికల్లో ఓ భారీ ప్రకటన ఇచ్చారు. ఇందుకో కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు అవుతుంది.ఇలా అనవసర ప్రకటనలకు గతమూడు సంవత్సరాల్లో వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు! అదే విషయం సమాచార శాఖ ద్వారా ప్రసార మాధ్యమాల తెలియపరిస్తే వాళ్లే వార్త రూపంలో ప్రచురిస్తారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ నిత్య ప్రక్రియ. అందుకు ప్రత్యేకంగా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రకటనలు ఇవ్వడం సమంజసం కాదు. వైద్యఆరోగ్యశాఖల్లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందికి నెలల తరబడి వేతనాలు చెల్లించడం లేదు. ఆ వివరాలు మాత్రం గోప్యంగా ఉంచుతారు? మరి ఆ కుటుంబాలు ఎలా బతకాలి? ఇలా వృధాగా ఖర్చుపెట్టే డబ్బు వారి వేతనాల చెల్లింపులకు వినియోగించవచ్చు కదా?

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

## కాలుష్యాన్ని అరికట్టాలి

తీర ప్రాంతాల్లో ఇష్టానుసారం ఏర్పాటు చేస్తున్న పలు ఫార్మా కంపెనీలు రసాయన వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడం వల్ల మత్స్య సంపద నశించిపోతుంది. పట్టణాల్లో చెత్తాచెదారాన్ని,ప్లాస్టిక్ వ్యర్థాలను టన్నుల కొద్దీ ట్రాక్టర్ల ద్వారా తెచ్చి నిత్యం సముద్రాలలో పడివేయడంతో సముద్రజలాలు కాలుష్యం అవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సముద్రజలాల కాలుష్యం అరికట్టాలి.

-ఎన్.శివరాం, నెల్లూరు

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



# గుంటూరు వార్త



## మహనీయుల అడుగుజాడల్లో

# అభివృద్ధి దిశగా అడుగులు





### గణతంత్ర దినోత్సవ సందేశంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

### పోలీసు పెరేడ్‌గ్రౌండ్‌లో ఘనంగా వేడుక

**గుంటూరు, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎందరో మహనీయులు, మేధావుల కృషివల్ల భారత రాజ్యాంగం రూపొందించబడిందని, 1950 జనవరి 26వ తేదీ నుంచి అమలులోకి వచ్చిందని ఈ శుభ దినమున దేశ ప్రజాస్వామ్య, లౌకిక,సామ్యవాద , సర్వసత్తాక గణతంత్ర రాజ్యంగా ఏర్పడిందని జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో కలెక్టర్ తన సందేశం ఇచ్చారు.. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ రూపకర్తలను స్మరించుకుని, నివాళులర్పించటం మనందరి కర్తవ్యం అని అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యంలో భాగంగా సిఎం వైఎస్ జగన్‌మోహన్‌ఎడ్డి వినూత్నంగా ప్రవేశ పెట్టిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో భాగంగా జిల్లాలో 262 గ్రామసచివాలయాలు, 306 వార్డు లసచివాలయాలు ఏర్పాటు చేసి 543 సేవలు ఒకేచోట లభించే విధంగా చర్యలు తీసుకోవటం జరిగిందని అన్నారు.. ఈసందర్భంగా వివిధ శాఖలు అందిస్తున్న సేవలు, వాటి పనితీరును పూర్తిగా వివరించారు.

**గ్రామ, వార్డు సచివాలయాలు:** జిల్లాలో 568 సచివాలయాల్లో 5,446 సచివాలయ సిబ్బంది, 11,087 వాలంటీర్ల సహాయంతో డైరెక్టు బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ పద్ధతి ద్వారా అన్ని సంక్షేమ పథకాలను లబ్దిదారుల గడప వద్ద అందించబడ్డాయన్నారు. గత ఏడాదిలో 8,72,161 సర్వీసులను ప్రజలకు అందించటం జరిగిందన్నారు.

**వ్యవసాయశాఖ:** డాక్టర్ వైఎస్సార్ రైతు భరోసా పథకం, పిఎం కిసాన్ పథకం కింద 2022-23 ఏడాదికి గానూ 1,19,631 మంది రైతులకు 51 కోట్ల 61 లక్షలను పెట్టుబడిసాయంగా అందించటం జరిగిందన్నారు. డాక్టర్ వైఎస్సార్ సున్నావడ్డీ , పంట రుణాల పథకం కింద సకాలంలో పంట రుణాలు చెల్లించిన 15,220 మంది రైతులకు రూ.2కోట్ల 75 లక్షల వడ్డీ రాయితీని వారి ఖాతాల్లో జమచేయటం జరిగిందన్నారు. సెప్టెంబర్ , అక్టోబర్ మాసాల్లో కురిసిన అధిక వర్షాలకు పంట నష్టపోయిన 460 మంది రైతులకు 38లక్షల రూపాయలు పెట్టుబడి రాయితీ కింద అందజేయటం జరిగిందన్నారు

**ఉద్యానశాఖ:** ఉద్యానశాఖ ద్వారా 2022-23 సంవత్సరంలో వివిధ పథకాల ద్వారా ఉద్యాన వన పంటల అభివృద్ధి కోసం రూ.10 కోట్ల 49 లక్షలను ఆరనఇథక లక్ష్యంగా నిర్ణయించటం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథకం ద్వారా 571 మంది రైతులు, 401 హెక్టార్లలో సూక్ష్మ నీటి సాగు పథకం ద్వారా లబ్దిపొందారని అన్నారు.

**భూగర్భ జల, జలగణ శాఖ:** జిల్లాలో గత ఏడాది భూగర్భ జల నీటిమట్టంతో పోల్చగా ఈ ఏడాది నీటి మట్టం 0.56 మీటర్లు పెరిగిందన్నారు. ప్రస్తుత జిల్లా సరాసరి నీటి మట్టం 2.91 మీటర్లు అని అన్నారు. జిల్లా సగటున 17శాతం మాత్రమే వినియోగంలో ఉన్నందున జిల్లాలో మంచినీరు, సాగునీటిని భూగర్భ జల మట్టాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు.

**పశుసంవర్ధక శాఖ :** డాక్టర్ వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల ద్వారా 2,800 మంది రైతులకు ఒక కోటి 34 లక్షల రూపాయలు విలువగల సమీకృత దాణాను, 3,400 మంది రైతులకు 51 లక్షల రూపాయల విలువ కలిగిన గడ్డి విత్తనాలు మరియు 40 మంది రైతులకు 13లక్షల రూపాయల విలువ గల గడ్డి కత్తిరించు యంత్రాలను సరఫరా చేయటం జరిగిందన్నారు. డాక్టర్ వైఎస్సార్ చేయూత పథకం కింద 14,694 మంది మహిళా రైతులకు ఒక్కొక్కరికి 18,750 రూపాయల చొప్పున 27కోట్ల 55 లక్షల రూపాయలు జమచేయటం జరిగిందన్నారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా 2,060 మంది రైతులకు రూ.5కోట్ల 15లక్షల నిధులను విడుదల చేయటం జరిగిందని పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్సార్ పశు సంచార ఆరోగ్యసేవ ద్వారా జిల్లాలో 7 పశు సంచార ఆరోగ్య సేవా వాహనాల ద్వారా ఇప్పటిదాకా 7,533 పశువులకు వైద్యం అందించటం జరిగిందని కలెక్టర్ వివరించారు.

**ఎపి మార్క్‌ఫెడ్ :** గత ఏడాదికి జిల్లాలో రైతులకు 249 రైతు భరోసా కేంద్రాలు, 21 ప్రాథమిక సహకార సంఘాల ద్వారా రూ.32కోట్ల 31 లక్షలు విలువ చేసే 23,609 టన్నుల ఎరువులను రైతులకు సరఫరా చేశామన్నారు. ప్రభుత్వ మద్దతు ధరకు రైతుల వద్ద నుంచి రైతు భరోసా కేంద్రాల ద్వారా రబీ 2021-22 ఏడాదికి పసుపు, శెనగలు, పెసలు 42,903 క్వింటాళ్లను రూ.32కోట్ల 53 లక్షల విలువతో కొనుగోలు చేయటం జరిగిందన్నారు.

**ప్రజాపంపిణీ వ్యవస్థ:** ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలో 2,139 కొత్త బియ్యం కార్డులు బైయాన్యువల్ శాంక్షన్స్ ద్వారా మంజూరు చేయటమైందని, 353 మొబైల్ వాహనాల ద్వారా 5లక్షల 9వేల మంది బియ్యం కార్డుదారుల ఇంటివద్దకే నాణ్యమైన స్వర్ణరకం సార్టెక్స్ బియ్యం సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో 101 రైతు భరోసా కేంద్రాల ద్వారా 1,119 మంది రైతుల వద్ద నుంచి 8,459 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించటం జరిగిందని తెలిపారు. దీనికి రూ.7కోట్లను రైతుల బ్యాంకు ఖాతాలకు జమచేయటం జరిగిందని వివరించారు.

**లీడ్ బ్యాంకు:** జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2022-23లో ప్రాధాన్యతా రంగాలకు రూ.16,392 రుణలక్ష్యంగా నిర్ణయించటం జరిగిందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో స్వల్పకాలిక పంట రుణాల లక్ష్యం రూ.4,893 కోట్లు కాగా, సెప్టెంబర్ నాటికి జిల్లాలోని అన్ని బ్యాంకుల ద్వారా రూ.3,190 మంజూరు చేయటం జరిగిందన్నారు. అలాగే దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలలక్ష్యం రూ.1,675 కోట్లు కాగా, సెప్టెంబర్ నాటికి రూ.2,090 కోట్ల రుణాలను సుమారు 125శాతం మంజూరు చేయటం జరిగిందన్నారు.

**జలవనరుల శాఖ:** జిల్లాలో 2 లక్షల ఎరకాల ఆయకట్టుకు 18.21 టిఎంసిల నీటికి కృష్ణా పశ్చిమ కాలువలు, గుంటూరు వాహిని ద్వారా పంటల సాగుకు విడుదట చేయటమైందన్నారు.. రబీ పంటలకు ఇప్పటిదాకా 75,654 ఎకరాలకు సాగునీటిని సరఫరా చేసినట్టు తెలిపారు.. జిల్లాలో చిన్ననీటి పారుదల కింద 44 చెరువుల ద్వారా 2,442 ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని ఖరీఫ్ కాలంలో సరఫరా చేయటం జరిగిందన్నారు. జలయజ్ఞంలో భాగంగా గుంటూరు వాహిని ఆధునీకరణ, పొడిగింపు పథకం పనులకు గానూ, రూ.652 కోట్ల 78 లక్షలు మంజూరు చేయటం జరిగిందన్నారు. ఇందులో గుంటూరు వాహిని పొడిగింపు పనులకు కావల్సిన 389.81 ఎకరాల భూసేకరణకు గానూ 381 ఎకరాలకు ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో తొలిసారిగా 16 మందికి కాక్లియర్ శస్త్రచికిత్సలు చేశారని, ఇ-ఆసుపత్రిని అమలుచేసినందుకు రాష్ట్రస్థాయి అవార్డును గెలుచుకోవటం జరిగిందన్నారు. గుంటూరు ప్రభుత్వ వైద్యకళాశాల లో రూ.40కోట్ల 80లక్షలతో పీజీ విద్యార్థుల వసతికి సంబంధించిన పనులు జరుగుతున్నాయని, కొల్లిపర, ప్రత్తిపాడు గ్రామాల్లో 30 పడకల కమ్యూనిటీ హెల్త్‌సెంటర్స్‌లో రూ.15కోట్ల 39లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.

**విద్యాశాఖ:** జిల్లాలో 2021-22 విద్యా సంవత్సరంలో అమ్మఒడి పథకానికి అర్హులైన 1,64,607 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున రూ.247 కోట్లను వారి తల్లుల బ్యాంకు అకౌంటర్లలో జమచేయటం జరిగిందనాన్రు. నాడు-నేడు ఫేజ్2 ద్వారా జిల్లాలో 563 ప్రభుత్వ పాఠశాలల మరియు జూనియర్ కళాశాలల రూపు రేఖలను పూర్తిగా మార్చుటకు రూ.208 కోట్లతో 838 అదనపు తరగతి గదుల నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయని కలెక్టర్ వివరించారు. జగనన్న విద్యాకానుక ద్వారా 7 వస్తువులతో జగనన్న విద్యాకిట్టు 1,097 పాఠశాలల్లోని 1,13,521 మంది విద్యార్థులకు అందించటం జరిగిందన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 13,916 మంది విద్యార్థులకు, మరియు 8వ తరగతి బోధించే 1,427 మంది ఉపాధ్యాయులకు రూ.48కోట్ల 93 లక్షలు విలువైన బూజూస్ టాబ్‌లను పంపిణీ చేయటం జరిగిందన్నారు.

**గృహనిర్మాణ శాఖ:** జిల్లాలో209 వైఎస్సార్ జగనన్నకాలనీ లేఅవుట్లలో 67,678 గృహాలను చేపట్టటమైందన్నారు. ఒకొకంగ్ర గృహానికి 1,80,000 సబ్సిడీతో రూ,1,218 కోట్లను కేటాయించటమైందని కలెక్టర్ పేర్కొన్నారు జిల్లాలో 13,381 గృహాలను ఉగాది నాటికి పూర్తిచేయలాని లక్ష్యంగా నిర్ణయించగా, అందులో ఇప్పటకే 4,877 గృహాలు పూర్తిఅయ్యాయని, 8,505 గృహాలు వివిధ నిర్మాణ దశలోలన ఉన్నాయన్నారు. అదేవిధంగా సిఎం సహాయనిధి ద్వారా దురదృష్టవశాత్తూ మరణించిన 5 కుటుంబాలకు రూ.25లక్షలు అందజేసి భరోసా కల్పించటం జరిగిందన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన అధికారులకు, విద్యార్థులకు, జిల్లా ప్రజానీకానికి కృతజ్ఞతలు అని తెలిపారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
ఆర్ఎసిపిసి, డోర్ నెం.26-1-52, కన్నావారితోట, గుంటూరు-522004

**సంక్షిప్త డిమాండ్ నోటీసు**
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : శ్రీ వడ్లమూడి సాంబశివరావు, తండ్రి : వడ్లమూడి నరసింహారావు, డి.నెం.1-54, బాలెమర్రు గ్రామం, క్రోసూరు మండలం, గుంటూరు జిల్లా - 522410. వేరొక చిరునామా : ఫ్లాట్ నెం.301, ఎస్.ఎస్.ఎల్. మెరీడియన్ అపార్ట్‌మెంట్, ఎస్‌విఎస్ కాలనీ, 6వ లేన్, మెయిన్ రోడ్డు, గుంటూరు - 522006.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: 1) హౌసింగ్ లోన్ :38584044995, 2) హౌసింగ్ లోన్ : 38584053080, 3) ఎస్‌బిఐ సురక్ష : 40106293114, 4) ఎస్‌బిఐ సురక్ష : 40107247962.
III) చెల్లించవలసిన బాకీ మొత్తము: తేది.17-01-2023 నాటికి రూ.1,02,63,876/- (అక్షరాల ఒక కోటి రెండు లక్షల అరవై మూడు వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది : 17-01-2023 ఎన్‌పిఏ తేది: 13-01-2023
V) ఆస్తి వివరములు: 1. శ్రీ వడ్లమూడి సాంబశివరావు, తండ్రి: నరసింహారావు గారికి చెందిన ఆస్తి: షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి, అంకిరెడ్డి పాలెం గ్రామం, డి.నెం.125/ఎలోని ఎ.4.46 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో ఎ.1-04.3/4 సెంట్ల విస్తీర్ణం అందు 2516.8 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలంలోని సమీప డోర్ నెం.25-16-268తో గల "లక్ష్మి నందన" అపార్ట్‌మెంట్. హద్దులు: తూర్పు: ప్రభుత్వ డొంక, దక్షిణం: చిల్లీస్ అపార్ట్‌మెంట్‌కు చెందిన ఆస్తి, పడమర: మెట్టు రామిరెడ్డి గారికి చెందిన ఆస్తి, ఉత్తరం: సుడా రామయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి. ఈ హద్దులలో 2516.8 చ॥గ॥లు లేదా 2104.37 చ॥మీ॥ల స్థలం మరియు ఈజిమెంట్స్ హక్కులు, సౌకర్యాలతో కలదు, దీనిలో
షెడ్యూల్-బి: పైన తెలిపిన షెడ్యూల్-ఎ ఆస్తిలోని 53 చ॥గ॥లు లేదా 44.31 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం అందు "లక్ష్మి నందన", నాల్గవ అంతస్తులోని 1488 చ॥అ॥లు ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియాతో సహా) పైన తెలిపిన వాటా స్థలం అన్ని ఎమినిటీస్ మరియు కామన్ మరియు ఉమ్మడి హక్కులు, ఈజిమెంట్స్ హక్కులు, సదుపాయాలు మరియు ఒక కార్‌పార్కింగ్‌తో గల నివాస ఫ్లాట్ నెం.501. హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: 6.6 అ॥ల వెడల్పు ఉమ్మడి వరండా & ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం.502కు మధ్య గల ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై. (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4414/2019, తేది.06-07-2019, నల్లపాడు ఎస్ఆర్ఓ ప్రకారం)
2. శ్రీ వడ్లమూడి సాంబశివరావు, తండ్రి: నరసింహారావు గారికి చెందిన ఆస్తి: షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి, అంకిరెడ్డి పాలెం గ్రామం, డి.నెం.125/ఎలోని ఎ.4.46 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో ఎ.1-04.3/4 సెంట్ల విస్తీర్ణం అందు 2516.8 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలంలోని సమీప డోర్ నెం.25-16-268తో గల "లక్ష్మి నందన" అపార్ట్‌మెంట్. హద్దులు: తూర్పు: ప్రభుత్వ డొంక, దక్షిణం: చిల్లీస్ అపార్ట్‌మెంట్‌కు చెందిన ఆస్తి, పడమర: మెట్టు రామిరెడ్డి గారికి చెందిన ఆస్తి, ఉత్తరం: సుడా రామయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి. ఈ హద్దులలో 2516.8 చ॥గ॥లు లేదా 2104.37 చ॥మీ॥ల స్థలం మరియు ఈజిమెంట్స్ హక్కులు, సౌకర్యాలతో కలదు, దీనిలో
షెడ్యూల్-బి: పైన తెలిపిన షెడ్యూల్-ఎ ఆస్తిలోని 53 చ॥గ॥లు లేదా 44.31 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం అందు "లక్ష్మి నందన", మూడవ అంతస్తులోని 1488 చ॥అ॥లు ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియాతో సహా) పైన తెలిపిన వాటా స్థలం అన్ని ఎమినిటీస్ మరియు కామన్ మరియు ఉమ్మడి హక్కులు, ఈజిమెంట్స్ హక్కులు, సదుపాయాలు మరియు ఒక కార్‌పార్కింగ్‌తో గల నివాస ఫ్లాట్ నెం.401. హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: 6.6 అ॥ల వెడల్పు ఉమ్మడి వరండా & ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం.402కు మధ్య గల ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై. (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4416/2019, తేది.06-07-2019, నల్లపాడు ఎస్ఆర్ఓ ప్రకారం)
పైన చెప్పబడిన ఋణ గ్రహీత / సహ ఋణగ్రహీత / హామీదార్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుంటూరు బ్రాంచ్, గుంటూరు వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనల ననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణించబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసుకు సంబంధించిన తిరుగు రశీదులు/ ఋణగ్రహీత/హామీదారు సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత / హామీదార్లు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా. వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.
తేది : 25-01-2023 అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**కెనరా బ్యాంక్ Canara Bank**
విజయవాడ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ గవర్నర్‌పేట, విజయవాడ-520002. 0866-2486566, 8331011695

**స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన**
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం. బ్రాంచ్ విజయవాడ వారికి ఋణగ్రహీత(లు): మెస్సర్స్. VLM ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ పుగ్గిరాల లోకమన్య వారు చెల్లించవలసిన బకాయి రూ.297.02 లక్షలు మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్ బ్రాంచ్, అధీకృత అధికారిచే లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 27.02.2023న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత(లు) & హామీదారులకు తెలియజేయడమైనది.
ఇ-వేలం తేది: 27-02-2023, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
రిజర్వు ధరలో 10% ధరావత్తును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం. బ్రాంచ్ వారి ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0006682 కు తేది: 24.02.2023, సా॥ 4.30 గం.ల లోపుగా చెల్లించవలెను.
బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తి వివరములు
గుంటూరు జిల్లా, మంగళగిరి మున్సిపాలిటీ, మంగళగిరి మండలం, డి.నెం. 9/సి మరియు 9/బి, శ్రీ పుగ్గిరాల లోకమన్య, తండ్రి: వి శ్రీనివాసరావు పేరున గల 0.76 సెంట్లు ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ఎమ్.వెంకట రత్నం యొక్క ఆస్తి, దక్షిణం: ఇతరులకు ఎ.పున్నారావు అమ్మిన భూమి, పడమర: వి శ్రీనివాసరావు, ఉత్తరం:కె సామ్రాజ్యం ఆస్తి
రిజర్వు ధర: రూ. 209 లక్షలు ధరావత్తు సొమ్ము: రూ. 20.90 లక్షలు
ఆస్తి తనిఖీ తేది & సమయం: 20.02.2023, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2:00 గం॥ల వరకు.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం. బ్రాంచ్, ఛీఫ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 0866-2486566, 8331011695
తేది: 24.01.2023, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్






గణతంత్ర వేడుకల్లో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు











గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డిచేతుల మీదుగా నప్రశంసా పత్రం అందుకుంటున్న గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి



గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డిచేతుల మీదుగా నప్రశంసా పత్రం అందుకుంటున్న తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ



గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డిచేతుల మీదుగా నప్రశంసా పత్రం అందుకుంటున్న జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు


**వార్త CLASSIFIEDS**

**CHANGE OF NAME**
★ I, VIJAYA BHASKARA REDDY MUNNANGI F/O PUNARVIKA REDDY Daughter born on 19-08-2015 residing at D.No.11-101, Inturu Village, Guntur District, A.P., India , have changed my minor daughter's name from PUNARVIKA REDDY to MUNNANGI PUNARVIKA REDDY vide affidavit dated 23-11-2022 at Guntur.
(Ro.No.50510)

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# సిఎం పొన్నూరు పర్యటన రద్దు

**-సీఎం పర్యటన ఎమ్మెల్యే దృష్టిలో లేకపోవడమే కారణమా..?**

**పొన్నూరు, జనవరి 26,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పొన్నూరు పర్యటన అర్థాంతరంగా రద్దు అయింది. రద్దుకు సంబంధించి ప్రజలు, పార్టీ నాయకులు వివిధ రకాలుగా చెప్పుకొంటున్నారు. పొన్నూరు మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి తన కుమారుని వివాహానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని ఆహ్వానించారు. ముఖ్యమంత్రి



జగన్మోహనరెడ్డి కూడా డాక్టర్ రూత్‌రాణి కుటుంబంతో ఉన్న సత్సంబంధంతో వివాహానికి వస్తానని చెప్పడం జరిగింది. అధికారులు కూడా ఆఘమేఘాలమీద ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం ముఖ్యమంత్రి పర్యటనకు సబంధించి హెలిక్యాప్టర్ ట్రైల్ రన్ నిర్వహించింది. హెలీప్యాడ్‌ను వీవర్స్‌కాలనీలో ఏర్పాటు చేశారు. హెలిక్యాప్టర్ దిగేందుకు అనువైన విధంగా ఆ ప్రాంతాన్ని సిద్ధం చేశారు. బందోబస్తుకు సంబంధించి పోలీసులు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు ఏర్పాటు చేశారు. హెలిప్యాడ్ నుంచి వివాహం జరిగే పరంధయ్య పంక్షన్ హాలు వరకు రోడ్డును సర్వాంగ సుదరంగా తీర్చిదిద్దారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేశారు. జీబిసి రోడ్డుకు మరమ్మత్తులు చేశారు. అధికారులు ముఖ్యమంత్రి కాన్వాయ్‌కి సంబంధించిన ట్రైల్ రన్ కూడా నిర్వహించారు. ముఖ్యమంత్రి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ రంగనాథ్ ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాన్నంతా పరిశీలించి సిబ్బంది తగు సూచనలు చేశారు. హెలిప్యాడ్ ప్రాంతాన్ని, అక్కడి నుండి పంక్షన్ హాలుకు వచ్చే మార్గాన్ని పరిశీలించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వారికి సంబంధించిన రీతిలో పెద్ద ఎత్తున ప్లెక్సీలను కూడా ఏర్పాటు చేశారు. హెలీప్యాడ్ నుంచి పంక్షన్ హాలు వరకు ప్లెక్సీలను ఏర్పాటు చేసి పండుగ వాతావరణాన్ని తలపించే విధంగా తీర్చిదిద్దారు. ప్లెక్సీల ఏర్పాటు విషయంలో ఎమ్మెల్యే వర్గీయులు, అసమ్మతి వర్గీయుల మధ్య చిన్నపాటి వాగ్వివాదం జరిగింది. అయితే పోలీసులు దాన్ని నివారించినట్లు తెలుస్తుంది. ఈ తరుణంలో ఒక్కసారిగా ముఖ్యమంత్రి పర్యటన రద్దు అయిందనే వార్త వినడంతో అందరిలోనూ నిరాశ ఎదురైంది. ముఖ్యమంత్రి ఏ నియోజకవర్గంలోనైనా పర్యటించే పరిస్థితుల్లో అక్కడి ఎమ్మెల్యే సూచన మేరకు పర్యటించడం ఆనవాయితీగా వస్తుందని, అయితే ఇక్కడ ఆ పరిస్థితిలేకపోవడం కూడా పర్యటన రద్దుకు కారణమని పలువురు పార్టీ నాయకులు చెప్పుకొంటున్నారు. రూత్‌రాణి ముఖ్యమంత్రిని ఆహ్వానించే విషయంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళపోవడం కూడా ఒక కారణంగా చెప్తున్నారు. మొదటి నుంచి కొంత మంది ఎమ్మెల్యే వర్గంగా చెప్పుకొనే కొందరు పర్యటన రద్దు కావచ్చు అనే పుకార్లు కూడా పట్టణంలో షికారు చేశాయి. అయితే సీఎం పర్యటన ఖరారు కావడం, ఆ తర్వాత జిల్లా కలెక్టర్, ఎస్పీ రెండు రోజుల పాటు పొన్నూరులో పర్యటించడం, హెలీప్యాడ్ ఎక్కడ ఏర్పాటు చేయాలని, పర్యటన సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితరాలు అన్ని వేగంగా జరుగుతుండడంతో సీఎం పర్యటన పక్కాగా జరుగుతుందని అధికారులు, అసమ్మతి వర్గం భావించారు. అయితే ఉన్నట్టుండి చివరి క్షణంలో గురువారం రాత్రి సుమారు 9గంటల ప్రాంతంలో రద్దు అయింది. దీంతో అధికారులు ఎక్కడివారు అక్కడే సర్దుకొన్నారు.

# పొన్నూరుకు అవార్డుల పంట

**-ప్రతిభకు పురస్కారం-అంకితభావంతో పనిచేస్తే అవార్డులు-విధులు సక్రమంగా నిర్వహిస్తేనే గుర్తింపు**

**పొన్నూరు, జనవరి 26,ప్రభాతవార్త:** అంకిత భావంతో పనిచేస్తే పురస్కారాలు వాటంతటవే వస్తాయనడానికి పొన్నూరులో వివిధ శాఖల్లో పనిచేసే అధికారులే నిదర్శనం. విధులను సక్రమంగా నిర్వహిస్తే గుర్తింపు వస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రతిభావంతులను సత్కరిస్తే మరింత ప్రోత్సాహంతో ఉత్సాహంతో పనిచేస్తారనేది జగమెరిగిన సత్యం. గుంటూరు జిల్లాలో పొన్నూరు



జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకొంటున్న అధికారులు

నియోజకవర్గంలో గురువారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అవార్డుల పంట పండింది. నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో ప్రత్యేక ప్రతిభ కనపరచినందుకు నియోజకవర్గ ఓటు నమోదు అధికారి, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ యడ్లపల్లి హరిహరనాథ్‌కు, పొన్నూరు తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్‌లకు ఉత్తమ అవార్డు, ప్రశంసాపత్రాలను అందజేశారు. అదే విధంగా పొన్నూరు మునిసిపల్ కమిషనర్‌గా తమ విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, పట్టణంలోని సచివాలయాల సిబ్బందితో ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ ప్రభుత్వ లక్ష్యాలను నిర్దేశించిన సమయంలో పూర్తి చేసిన సందర్భంగా కమిషనర్ డాక్టర్ నలమలపు రాధకు ఉత్తమ అవార్డు, ప్రశంసాపత్రాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. వ్యవసాయ సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న సిహెచ్ తిరుమలాదేవి తమ శాఖను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, రైతు భరోసా కేంద్రాలను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు ఆమె కూడా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. తహశీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సుకంర కోటయ్య తమ విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న నేపథ్యంలో ఆయకు కూడా ఉత్తమ అవార్డు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గనియ రాజకుమారి,డిఆర్వో సి.చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ తదితరులున్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

**రేపల్లె, జనవరి 26,ప్రభాతవార్త:** స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశాన్ని గణతంత్ర రాజ్యంగా మార్చిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 73సంవత్సరాలు పూర్తి అయిందన్నారు. మన దేశంలో ఉన్న ప్రతి పౌరుడికి 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి భారతీయుడు దేవ స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన మహానుభావులను తలచుకొంటూ వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గడ్డం రాధాకృష్ణమూర్తి, పట్టణ వార్డు ఇన్‌చార్జిలు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**భాష్యం పాఠశాలలో**....భాష్యం పాఠశాలలో జరిగిన ఉత్సవాలను పురస్కరించుకొని అరుణ పతాకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు ఆవిష్కరించారు. రేపల్లె క్రైస్తవ కళాశాలలో కరస్పాండెంట్ బాషప్ డాక్టర్ ఇమ్మానియేలు రెబ్బా ఆవిష్కరించారు. మునిసిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మునిసిపల్ చైర్‌పర్సన్ కట్టమంగ సుబ్బారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ బి.విజయసారథి పాల్గొన్నారు. ఆర్డీవోకార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆర్డీవో జగన్నాథం పార్థసారథి పతకాన్ని ఎగురవేశారు.

# కూలీల పూరిపాకలు దగ్ధం

**కొల్లూరు, జనవరి 26, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు నిప్పంటుకోవటంతో ఇటుకరాయి తయారీ కోసం వచ్చిన వలస కూలీల పూరిపాకలు కాలిపోవటంతో 40 మంది కట్టబట్టలతో మిగిలారు. వీరిలో భార్యాభర్తలకు గాయాలు కాగా భార్యపరిస్థితి విషమించటంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తోకలవానిపాలెం గ్రామపంచాయితీ పరిధిలో జరిగిన ఈ ప్రమాద సంఘటన వివరాల్లోకి వెళితే ఇటుక వ్యాపారం చేస్తున్న సానా చిన్నకృష్ణారెడ్డి ఇటుక తయారీ నిమిత్తం నెల్లూరు జిల్లా కలువాయి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 40 మంది వలస కూలీలను తాత్కాలిక నివాసములు ఏర్పాటు చేసి తన కల్లంలో ఉంచారు. బుధవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో అందరూ గాఢ నిద్రలో ఉండగా పొయ్యిలో నిప్పు పాకముందున్న పందిరికి చుట్టూ ఉన్న దొడ్లకు అంటుకోవటంతో వరుసగా ఉన్న 12 నివాసాలు కాలి బూడిదయ్యాయి. పామర్తి విజయలక్ష్మి తీవ్రంగా గాయపడగా ఆమె భర్త బాబు స్వల్పగాయాలతో బయటపడ్డాడు. వీరిని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా తీవ్రంగా గాయపడిన మహిళను గుంటూరు ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. విషయం తెలిసిన వెంటనే తహశీల్థార్ శ్రీనివాసరావు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. నిరాశ్రయంగా మిగిలిపోయిన 40 మంది వలస కూలీలకు ప్రత్యామ్నాయ నివాసాలతోపాటు బట్టలు, ఆహారం అందించేవిధంగా ఇటుకవ్యాపారి కృష్ణారెడ్డిని ఆదేశించారు. అనంతరం ఇటుక వ్యాపారులతో సమావేశం నిర్వహించి పూరిపాకల స్థానంలో అగ్నిప్రమాదాలకు తావులేని రేకుల ఇల్లు నిర్మించాలని ఆదేశించారు.






# జిల్లా పురోగాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-తివర్ణ పతాకంతో రెపెరెపలాడిన పోలీస్ పెరెడ్‌గ్రౌండ్ -ఘనంగా 74వ గణతంత్ర వేడుకలు**

**బాపట్ల, జనవరి26, ప్రభాతవార్త :**

స్వాతంత్ర సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో జిల్లా పురోగాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు.స్థానికి జిల్లా పోలీసు కవాతు మైదానంలో 74వ గణతంత్ర ధినోత్సవం సందర్బంగా గురువారం జాతీయజెండాను అవిష్కరించారు.తొలుత ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పర్యటిస్తూ పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర ంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హాక్కులు కల్పిస్తూ రూపొందించిన రాజ్యాంగాన్ని ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేస్తుందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పధకాలు అర్హులైన ప్రజలందరికి చేరువచేయడంలో ప్రభుత యంత్రాంగం సఫలీకృతం అయిందన్నారు. జిల్లా ఎర్పడిన నాటినుంచి 17లక్షల 75 వేల 429 మంది లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పధకాల ద్వారా రూ.58858.12కోట్ల నిధులను ప్రభుత ్వం వెచ్చించిందన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం ఎనలేని త్యాగాలు చేసిన జాతి పిత మహాత్మాగాంధీ అమరవీరులైన ఎందరో మహానీయులకు ఈ సందర్బంగా జోహార్లు ప్రకటించారు. మన జిల్లాకు చెందిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని ఎన్నో త్యాగాలు,ఎనలేని సేవలు చేసిన వారికి ఈసందర్బంగా నివాళులు అర్పించారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పటిష్టమైన భారత రాజా ్యంగం ఉండలని బావించి నాటి దార్శ నికులు,మేధావులురాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేశారన్నారు.దీనికి అధ్యక్షుడిగా బాబూ రాజేంద్రప్రసాద్‌ఎన్నుకోన్నారన్నారు.మన దేశంలో అమలవుతున్న బ్రిటిష్ కాలం నాటిభారత ప్రభుత్వ చట్టం 1935 ను రద్దుచేశారన్నారు. భారత రాజా ్యంగాన్ని రూపొందించి 1949 నవంబర్ 26న అమోదించటం జరిగిందన్నారు.మన భారత రాజ్యాంగానికి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉదే ్శ్యంతో 2 నెలలుతర్వాత పాత చట్టాన్నిరద్దు పర్చి భారత నూతన రాజ్యాంగాన్ని 1950 సంవత్సరం జనవరి 26నుంచి అమలులోకి వచి ్చిందన్నారు.ఈ శుభదినాన్ని మన దేశము ప్రజాస్వామ్య,లౌకిక సామ ్యవాద,సర్వసత్తాక గణతంత్ర రాజా ్యంగా ఏర్పడిందన్నారు. భారత రాజ్యాంగ రూపకర్తలను గుర్తు చేసుకుంటూ నీవాళులుఅర్పి ంచటం మనందరి కర్తవ్యమన్నారు. ప్రతే ్యకించి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అంబేద్కర్ గుర్తించుకోదగినవారన్నారు. ఇదే స్పూర్తితో మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహర్‌రెడ్డివిద్య,వైద్య వ్యవసాయ ,ఇతర ప్రాధాన్యత రంగాలలో పలు మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు.భారత జాతీపిత మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యంలో భాగంగా ముఖ్యమంత్రి వినూత్నంగా ప్రవేశపెట్టిన గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థలో భాగంగా జిల్లాలో 408 గ్రామ సచివాలయాలు,69 వార్డు సచివాలయాలు మొత్తం 477 ఏర్పాటు చేసి 4398 వేల మంది సచివాలయ సిబ్బ ందిని నియమించి ప్రజల అవసరాలను తక్షణమే నెరవేర్చడానికి 536 సేవలు ఒకే చోట లబి ంచే విధంగా చర్యలు తీసుకొబడుతుందన్నారు. జిల్లాలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు, సలహాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు జిల్లా ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా జిల్లా అభివృద్ధికి సహకరి స్తున్న ఉపముఖ్యమంత్రి ,జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు కొట్టు సత్యనారాయణ,సాంఘీక సంక్షేమశాఖ మాత్యులు మేరుగ నాగార్జున, పార్లమెంట్ సభ్యు లు ,శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేసారు. జిల్లా శాంతి భద్రతలకు నిరంతరం శ్రమిస్తున్న ఎస్పీ ,జిల్లా పోలీసుయంత్రాగానికి ,జాయింట్ కలెక్టర్‌కు ప్రత్యేక అభినందనలు తెలి పారు. అదే విధంగా జిల్లాలో వివిద అభివృద్ధి, సంక్షేమ పధకాలఅమలుకు విశేషంగా కృషి చేస్తున్న జిల్లా అధికారులకు. వారిసిబ్బందిని అభినందించారు.

**ఉత్తమ సేవలకు ప్రశాంస పత్రాలు:**

జిల్లా అభివృద్దిలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు,ఉదో ్యగులకు ప్రశంస పత్రాల ద్వారా జిల్లా కలెక్టర్ సత ్కరించారు.జిల్లా అధికారులతో ద్వామా పిడి వై.శంకర్‌నాయక్, పశుసంవర్ధకశ్ాఖ జెడి ఎం.హానుమంతరావు ,ఎక్సైజ్ శాఖ అధికారిని కె.విజయ,అగ్నిమాపకశాఖ అదికారి సి.మాధవనాయుడు,డిఆర్‌డిప పిడి భి అర్జునరావులను సత్కరించారు.అదే విధంగా 89 మంది ద్వితియశ్రేణి అధికారులు,323 మంది మండల,గ్రామ స్థాయిల్లోని సిబ్బ ందికి జిల్లా కలెక్టర్‌చేతులు మీదుగా ప్రశంసా పత్రాలను అందించారు.ఈ కార ్యక్రమంలో జెసి కె.శ్రీనివాసులు,ఎస్పీ పి.మహేష్,బాపట్ల శాసన సభ్యులు కోనా రఘుపతి,అధికారులు ,ప్రముఖులు,తదిరులు పాల్గొన్నారు.

## జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు

**బాపట్ల, జనవరి24, ప్రభాతవార్త :** జిల్లాను అన్ని రంగాల్లో అబివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు.74వ గణతంత్రధినోత్స వేడుకల సందర్బంగా జిల్లా పోలీసు పెరెడ్‌గ్రౌండ్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ ప్రతే ్యకంగా ఏర్పాటు చేసిన వాహనంలో పోలీసు గౌరవ వందనాన్ని స్వీకిరించారు.జాతీయ జెండాను అవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు పింగళివెంకయ్య మనుమరాలు రమాదేవిని,యాజిలికి చెందిన యారం వెంకయ్య బార్య అన్నమ్మను అమె సన్మానించారు. గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేసే స్టాల్స్‌ను అమె పరిశీలించారు.గనులశాఖ,గ్రామీణ నీటీ సరఫరా శాఖ,అగ్నిమాపక,పశుసంవర్ధకశాఖ, ఉద్యానవనశాఖ, వ్యవసాయశాఖ,లీడ్‌బ్యాంక్,నైపుణ్యాభివృద్ధిశాఖ, వైద్యాధిశాఖ,ఆర్‌అండ్‌బి.,డిఆర్‌డిఏశాఖ,ఐఅండ్‌పిఆర్‌శాఖల ఏర్పాటుచేసిన స్టాల్స్‌నుపరిశీలించారు.ఈ సందర్బంగా ప్రభుత్వ సంక్షేమ పధకాలు తెలియజేసే వ్యవసాయశాఖ,గృహనిర్మాణం,డిఆర్‌డిఏ,మత్స్య శాఖ, ద్వామా,విద్యాశాఖ,అగ్నిమాపకశాఖ, అటవీశాఖ,పంచాయితీశాఖ,వైద్యఆరోగ్యశాఖ,జాతీయరహదారుల సంస్థ,చేనేత,జౌళిశాఖల అద్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలు అలరించాయి.శకటాలప్రదర్శలో డిఆర్‌డిఎ,గృహనిర్మాణశాకలకు ప్రదమబహుమతి ,విద్యాశాఖ,చేనేతజౌళిశాఖకు రెండవ బహుమతి సాధించాయి.ఈ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు కోనారఘుపతి,జాయింట్‌కలెక్టర్ కె.శ్రీనివాసులు,జిల్లాఎస్పీ వకుల్ జిందాల్,జిల్లా రెవిన్యూ అధికారి లక్ష్మిశివజ్యోతి,ఆర్‌డివోలు రవీంధ్ర,సరోజిని,పార్ధసారది,అదనపు ఎస్పీమహేష్,జిల్లాఅధికారులు,పాఠవాల విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.



పశుసంవర్ధక శాఖ అద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్ ,జిల్లా అడిషనల్ ఎస్పీ పి.మహేష్‌కు ప్రశంసాపత్రాన్ని అందిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్, డిఆర్‌డిఏ పిడి అర్జునరావుకు ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న కలెక్టర్ విజయకృష్ణ ,ఉద్యాన వనశాఖ అద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్,ఎస్పీ,జెసిలు

# ఘనంగా గణతంత్ర వేడుకలు

**పొన్నూరు, జనవరి 26,ప్రభాతవార్త:** మండల, పట్టణ పరిధిలో పలు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. పలు పార్టీల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆయా పార్టీల నాయకులు పతాకాలను ఆవిష్కరించి గణతంత్ర వేడుకల ముఖ్య ఉద్దేశాన్ని, రాజ్యాంగ రచనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

**వైకాపా కార్యాలయంలో**.....వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఎంపిపి భవనం పద్మలీల ముఖ్య అతిథిగా పాల్గొని పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనదేశంలో పాలన అంతా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం ప్రకారం జరుగుతుందన్నారు. రాజ్యాంగాన్ని పక్కాగా అమలు చేస్తూ రాజ్యాంగ బద్ధంగా పదవులను అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. రాజా ్యంగంలో సూచించిన విధంగా సామాజిక నా ్యయాన్ని పాటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బొద్దులూరి రంగారావు, దాసరి నారాయణరావు, రుద్రపాటి ఆదిశేషు, మోపర్తి ప్రమీల, మంద్రు అనిత, గోపిశెట్టి వాసు, దేవరకొండ గోపి పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో**.....భారతీయజనతాపార్టీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు మొగిలిపువ్వు సాంబశివరావు పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి భారత రాజ్యాంగ బద్ధంగా పాలన సాగిస్తూ పలువురి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో కలపాల శ్రీనివాసరావు, కలపాల విజయలక్ష్మి, గోవాడ వెంకటకృష్ణారావు, ఆరె వెంకట్రావు, తన్నీరు శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**జనసేన పార్టీ ఆధ్వర్వయంలో**.....జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు షేక్ కరీముల్లా పతాకాన్ని ఆవిష్కరించారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ అధికారంలోకి వస్తుందని, రాజ్యాంగంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సూచించినఅన్ని అంశాలను తప్పకుండా పాటిస్తూ రాజ్యాంగ ఫలాలను అర్హులందరికీ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యరసాని నాగభూషణరావు, శ్రీకాంత్, గోపి, నాగరాజు, ఆవుల వెంకట్, చంద్రకాంత్, నాగిశెట్టి సుబ్బారావు, వెంకటేశ్వరరావు, తాళ్ళూరి అప్పారావు పాల్గొన్నారు.

**లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో**.....లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో క్లబ్ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు పతాకాన్ని ఆవిష్కరించారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికి కలి ్పంచిన హక్కుల గురించి వివరించారు. హక్కుల పరిరక్షణకు ప్రతి పౌరుడు చేయాల్సిన సూచనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరా రామారావు, కొల్లిపర సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్**

**పొన్నూరు, జనవరి 26,ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోకెల్లా అత్యుత్తమమైన రాజ్యాంగం మనదన్నారు. ఈనాడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అంతా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చలవేనన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని కాపాడుకొంటూ స్వేచ్ఛగా ప్రతి ఒక్కరూ జీవించాలన్నారు. రాజ్యాంగం



అమలులోకి వచ్చిన రోజునే గణతంత్ర దేశంగా ప్రకటించుకొని నిర్వహించుకొనే జాతీయ పెద్ద పండుగ అని చెప్పారు. మన రాజ్యాంగం అమలులోకి వచ్చి 74సంవత్సరాలు అవుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. మునిసిపల్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ పాతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కార్యాలయంలో సక్రమంగా విధులు నిర్వహించిన పలువురికి ప్రశంసాపత్రాలను అందజేసి సత్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని గురించి ప్రసంగించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో సబ్ రిజిస్ట్రార్ గోవర్ధనం చక్రవర్తి పతాకాన్ని ఆవిష్కరించారు. అర్బన్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన వేడుకల్లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మాతంగి బాబి, రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బండ్ల భార్గవ్ పతాకాన్ని ఆవిష్కరించారు.మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఎంఈఓ రుద్రపాటి శోభాచంద్, ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సీడిపిఓ ఎస్.వెంకటరమణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని గురించి ప్రసంగించారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిని పలువురికి ప్రశంసాపత్రాలను అందజేశారు.

## ముఖ ఆధారిత హాజరువిధానం నుంచి పారిశుధ్య కార్మికులకు మినహాయింపు ఇవ్వాలి

**చిలకలూరిపేటటౌన్, జనవరి26,ప్రభాతవార్త:** ముఖ ఆధారిత హాజరువిధానం నుంచి మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు మినహాయింపు ఇవ్వాలని లేని పక్షంలో దశలవారి ఉద్యమానికి సిద్ధం అవుతామని సిఐటియు ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ తెలిపారు. గురువారం ఈ విషయంపై పట్టణంలో మున్సిపల్ కార్మికులతో కలిసి ప్రదర్శనగా నరసరావుపేట సెంటర్లో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. తొలుతగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చినయోగయ్య, బొంతా భగత్‌సింగ్, దేవస్వామి, ముత్తయ్య, ఈశ్వరయ్య, కొండయ్య,నాగేంద్రబాబు, కృష్ణమ్మ, రాణి, అంజలి పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల, మాచర్ల, చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి.

## 30న వినుకొండకు సీఎం రాక

**వినుకొండ, జనవరి26,ప్రభాతవార్త:** నాలుగో విడత జగనన్న చేదోడు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 30వ తేదీన వినుకొండకు రానున్నట్లు స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. సభా వేదికగా వెల్లటూరు రోడ్డులో ఉన్నటువంటి ఘాట్ రోడ్డు వద్ద ఉన్న స్థలాన్ని, హెలిప్యాడ్ ల్యాండింగ్‌కు పట్టణంలోని జూనియర్ కాలేజీ మైదానం ఖరారు చేశారు. ఈ మేరకు రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు, వైద్య ఆరోగ్య శాఖామంత్రి విడుదల రజిని, ఎమ్మెల్సీ తులసి రఘురాం, కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావులు స్థలాన్ని పరిశీలించి వివరాలు వెల్లడించారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చిలకలూరిపేట, జనవరి26,ప్రభాతవార్త:** ఎంతోమంది త్యాగధనుల త్యాగఫలితంగా సంపూర్ణస్వేచ్ఛా స్వాతంత్ర్యం భారతీయులకు లభించిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ కరిముల్లా అన్నారు. పార్టీ కార్యాలయం వద్ద గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయజెండాను పార్టీనాయకులు షేక్ కరిముల్లా, రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి జగదీష్‌బాబులు ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి పాలనలో రాజ్యాంగాన్ని, రాజ్యాంగస్ఫూర్తిని అవహస్యంచేస్తు రాష్ట్ర ప్రజల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను హరించివేస్తూ సాగుతున్న రాక్షసపాలన వారు ఖండించారు. ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు, అక్రమాలు చూస్తుంటే రాష్ట్రంలో మరో స్వాతంత్ర్య పోరాటం చేయాల్సిన పరిస్థితి తలెత్తెయాని ఇలాంటి పోకడలు బావితరాలభవిష్యత్తును ప్రశ్నార్ధకంగా మార్చిపోతున్నాయని, వీటిని ఉపేక్షించే పరిస్థితులు లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్,టిడిపి రాష్ట్ర, జిల్లా, పార్లమెంట్, మండల నాయకులు, టిడిపి మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ, వార్డుస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయం

పట్టణంలోని వైఎస్‌ఆర్‌సిపి కార్యాలయం వద్ద 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని జాతీయ జెండాను పార్టీనాయకులు విడదల గోపి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950జనవరి 26వతేదీన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంనుంచి భారతదేశం విముక్తిపొంది సొంత రాజ్యాంగాన్ని అమలుచేసుకున్నది అన్నారు. అటువంటి మహనీయులు వ్రాసిన రాజ్యాంగాన్నిస్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి ఎస్,ఎస్‌టి,బిసి మైనారిటి సోదరులందరికి స్థానిక పదవులలో సముచిత స్థానం కల్పిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యేగా విడదల రజినీని గెలిపించుకొని ముఖ్యమంత్రిగా తిరిగి జగన్మోహన్‌రెడ్డిని చేసుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల ఎంపిపిలు, మూడు మండలాల జడ్‌పిటిసిలు, మున్సిపల్ వైసిపి కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణంలో వివిధ పార్టీలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎయంజి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆవరణలో జాతీయ జెండాను ఎయంజి సంస్థ డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్ అలరించింది వెన్నెల అనే విద్యార్థిని త్రివర్ణ పతాకంతో కూడిన గౌను వేసుకొనిజాతీయ జెండాను చేతపట్టుకొని నిలబడటం విశేషంగా ఆకర్షించింది. డైరక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి లోబడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎయంజి సిఎఓ మాసిలామణి, సిడిఓ జాన్‌రాజ్, ప్రధానోపాధ్యాయులు మేరి, కృపాదానం తోపాటు వివిధ కళాశాల ప్రిన్సిపల్స్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణంలోని చైతన్య లిటిల్స్ జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జాతీయ జెండాను రోటరి డైరక్టర్ దండా లక్ష్మీనారాయణ ఎగురువేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం సర్వసత్తాక, స్వాతంత్ర్య,లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించిన ఈ రోజుని ఇలా జాతీయ పండుగగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ ఈదర వెంకట గిరీష్‌బాబు, పాఠశాల ప్రిన్సిపల్ డి వెంకటలక్ష్మి, ఎఓ రామకృష్ణలుపాల్గొని ప్రసంగించారు. అనంతరం పలుపోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. వేద పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జాతీయ జెండాను పాఠశాల డైరక్టర్ శ్రీగిరి పెర్సిస్వరూప ఎగురవేసి విద్యార్థిని, విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణతో చేసిన ఉపన్యాసాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి వాణి, వైస్ ప్రిన్సిపల్ షేక్ గౌస్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను తహసిల్దార్ జి సుజాత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సిఆర్ క్లబ్ ఆవరణలో జాతీయజెండాను క్లబ్ అధ్యక్షుడు చెరుకూరి కాంతయ్య ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో క్లబ్‌కోశాధికారి మక్కెన నరసింహారావు, సభ్యులు వంశి, అబ్దుల్లా, స్వర్ణ శ్రీనివాసరావు, సింగరయ్య, రామకృష్ణ, బంగారుబాబు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.గాంధీక్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను మోడరన్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న మహాత్మాగాంధి కాంస్య విగ్రహం వద్ద ఘంటసాల బంగారుబాబు ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులుగోవింద శంకర శ్రీనివాస్, యం ప్రసన్నకుమార్, చేరెడ్డి శ్రీరాంరెడ్డి, షేక్ నసిరుద్దిన్ తదితరులు పాల్గొన్నారు. ఎంపిడిఓ కార్యాలయం వద్ద జాతీయ జెండాను చిలకలూరిపేట మండల పరిషత్ అధ్యక్షుడు దేవినేడి శంకర్రావు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ హేమలత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. సిఆర్ కళాశాలలో జాతీయ జెండాను కళాశాల పాలకవర్గ కార్యదర్శి చుండి విజయసారధి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మానం శ్రీనివాసరావు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీరాజ్యం, సిఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ చెన్నుపాటి చైతన్య, హరికృష్ణ, ఎన్‌సిసి కోఆర్డినేటర్ రామకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు. మోడరన్ స్టెల్లార్ పాఠశాలలో జాతీయజెండాను పాఠశాల ప్రిన్సిపల్ దేవులపల్లి ఫణికుమార్ ఎగురవేశారు. సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌లో జాతీయ జెండాను దనలక్ష్మి గ్రూప్ సంస్థల డైరక్టర్ మాదినేని లింగయ్య చౌదరి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ పంగులూరి సుబ్బారావు, ప్రిన్సిపల్ భాష, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాదమిక పాఠశాలలో జాతీయజెండాను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె సుధ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు పి శ్రీనివాసరావు, ఎ నీలిమ, టి కుమారి, పేరెంట్స్ కమిటి సభ్యులు పాల్గొన్నారు. బొప్పూడి పూసల సుబ్బయ్య, గుంటు వెంకటప్పయ్య పాఠశాలలో జాతీయజెండాను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. బిజెపి కార్యాలయం వద్ద జాతీయజెండాను పార్టీ నాయకులు తాటిపర్తి జయరామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆదిమూలం గురుస్వామి, డి పుల్లయ్య, జి అశోక్, డివి శ్రీనివాసకుమార్, కె పుల్లారావు, ఎం ఈశ్వర్ రంజిత్, కాయల రాఘవబాబు తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య కళ్యాణమండపంలో జాతీయజెండాను కళ్యాణ మండపం కార్యదర్శి పొట్టి శ్రీరాములు ఎగురవేశారు. పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి నాగేశ్వరరావు ఎగురవేశారు. ఈ కార్యక్రమాలలో ఆర్యవైశ్య ప్రముఖులు దామిశెట్టి నాగేంద్రం, పొత్తూరి బ్రహ్మనందం, మురికిపూడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. లోక్‌సత్తా ఆధ్వర్యంలో కార్యాలయం వద్ద జాతీయ జెండాను రాష్ట్ర నాయకుడు మాదాసు భానుప్రసాద్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.









## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకొన్న కమీషనర్ శ్రీవిద్య

**దాచేపల్లి, జనవరి 26, ప్రభాతవార్త:** 74వ గణతంత్ర దితోత్సవం వేడుకలలో భాగంగా డి.ఎస్.ఏ.స్టేడియంలో గురువారం విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన దాచేపల్లి నగరపంచాయితీ కమీషనర్ అనిశెట్టి శ్రీవిద్యకు ఉత్తమ అవార్డును జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతోటి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ప్రజలకు చేసిన పనులు గుర్తించి సేవా విభాగంలో ఇరికేపల్లికి చెందిన దిమదర్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు నాగెండ్ల సుమతీరత్నంకు,ప్రగతి సేవా సొసైటి అధ్యక్షులు చెట్టిపోగు రాజ్‌కమల్‌కు ఉత్తమ అవార్డులు కలెక్టర్ అందజేయడం జరిగింది.ఈ సంరద్భంగా పలువురు అధికారులు,ప్రజలు ఉత్తమ అవార్డులు అందుకొన్ని వారికి అభినందనలు తెలిపారు.



## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్న విజయ్ బెన్నిబాబు

**పెదకూరపాడు, జనవరి 26 ప్రభాతవార్త :** ఉత్తమ సేవ అవార్డును పెదకూరపాడుకు చెందిన జన చైతన్య సమితి నిర్వాహకులు, వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అవార్డును కలెక్టర్ ద్వారా గురువారం అందుకున్నారు. పర్యావరణ పరిరక్షణ, యువతీ యువకులలో సామాజిక చైతన్యం, మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు పలు శిక్షణ కార్యక్రమాలు, జల శక్తి అభియాన్, ఉచిత విద్య, స్వచ్ఛభారత్, వృద్ధులకు సేవలు అందించడం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించినందుకు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ బెన్నిబాబు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమ సేవ ప్రశంసాపత్రాన్ని పొందడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. జన చైతన్య సమితి ద్వారా తాము చేసే సేవా కార్యక్రమాలకు పెద్ద మనస్సుతో చేయూతనిస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పెదకూరపాడు, జనవరి 26 ప్రభాతవార్త :** ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్.ఐ. కృష్ణారావు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ క్షమారాణి, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ నరసింహారావు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ ఏకుల ప్రసాదరావులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పెదకూరపాడు, జనవరి 26 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సెంట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుల సమక్షంలో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. స్వతంత్ర యోధుల వేషధారణలతో చిన్నారులు అలరించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు కాసు వెళాంగిని జ్యోతి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని భారతదేశానికి పూర్తి స్వతంత్ర్యం వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని, ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వతంత్ర్యం అని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## టిడిపి సీనియర్ నాయకుడు నాయుడు హరిరామకృష్ణ మృతిపట్ల సంతాపం తెలిపిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జనవరి26, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కాకతీయ విద్యాసంస్థల డైరక్టర్, మండలంలోని కావూరు గ్రామానికి చెందిన నాయుడు హరేరామకృష్ణ బుధవారం గుండెపోటుతో అకాలమృతిచెందారు. కాగా ఆయన మృతిపట్ల మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు, జీడిసిసిబి మాజీ ఛైర్మన్ మానం వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, తేళ్లసుబ్బారావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, ముద్దన నాగేశ్వరరావు, పఠాన్ సమద్‌ఖాన్, అంబటి సోంబాబు, కోడె హనుమంతరావు, చిన్నం రవి, నాగభైరు ఆంజనేయులు, గుత్తా వెంకటేశ్వర్లు, బడుగు జాకబ్‌రాజు, బొప్పూడి చంద్ర, కోడె మణి, తదితరులు సంతాపం వెలిబుచ్చారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. కాగా నాయుడు హరేరామకృష్ణ అంతిమయాత్ర శుక్రవారం ఉదయం కావూరు గ్రామంలో జరుగుతుందని కుటుంబసభ్యులు తెలియచేశారు.

## నాదెండ్లలో ఘనంగా గణతంత్ర దినోత్స వేడుకలు

**నాదెండ్ల, జనవరి26, ప్రభాతవార్త:**

నాదెండ్ల మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలలో గురువారం ఘనంగా 74వ జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు తలతోటి రాణి జాతీయజెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జాకీర్‌హుస్సేన్, ఎంఈఓ ఆంజనేయులు, ఎంపిటిసిలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో మండల తహసిల్దార్ ఎవి రమణ జాతీయజెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి ఛైర్మన్ సింగారెడ్డి కోటిరెడ్డి వైసిపి నాయకులు కాట్రగడ్డ రామకృష్ణ, ఎంపిటిసి యల్లారావు, ఎన్‌ఆర్‌ఇజిసి సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, విఆర్‌ఓలు పాల్గొన్నారు. గణపవరం, నాదెండ్ల, సాతులూరు, కనపర్రు, ఎండుగుంబాలెం, అమీన్‌సాహెబ్‌పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్స్ నందు ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయలు జాతీయజెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు బహుమతులను అందచేశారు.



## అంగరంగ వైభవంగా అవధూత అయోధ్యస్వామి దత్తాత్రేయ స్వామి సాయి నాధుడు నందీశ్వరుడు శాశ్వత విగ్రహంలో ప్రతిష్ఠ

**పెదకూరపాడు, జనవరి 26 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని 75 తాళ్ళూరు గ్రామంలో ఈ నెల 23వతేదీ నుండి 26వతేదీ వరకు వేద మంత్రాలు మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా ప్రతిష్ఠ మహోత్సవాలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు పరుచూరి శ్రీనివాస్ ఆచార్యులు, శ్రీపతి బాలకృష్ణాచార్యులు నరహరి సురేష్ ఆచార్యుల ఆధ్వర్యంలో హోమాలు భక్తులచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆశ్రమ ట్రస్ట్ నిర్వాహకులు చంద్రశేఖర్ స్వామి ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులచే ఓం సాయి నాధాయ అయోధ్యస్వామి జై దిగంబరా దిగంబరా అంటూ భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.



## ఉత్తమ సహాయ ఎన్నికల అధికారి అవార్డు అందుకున్న తహసిల్దార్ జి సుజాత

**చిలకలూరిపేట, జనవరి26, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతులమీదుగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రంలో ఉత్తమ సహాయ ఎన్నికల అధికారి అవార్డుతోపాటు ప్రసంశా పత్రాన్ని చిలకలూరిపేట తహసిల్దార్ జి సుజాత అందుకున్నారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలోతహసిల్దార్ జి సుజాతను కార్యాలయ అధికారులు, వీఆర్‌ఓలు, సిబ్బంది సత్కరించి అభినందనలు తెలియచేశారు.



## పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం

**చిలకలూరిపేట, జనవరి26, ప్రభాతవార్త:**

పట్టణంలోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో గురువారం నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలు, పట్టణానికి సంబందించి పోలీస్ అధికారులు, బార్ అసోసియేషన్ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి దీనేంద్రరెడ్డి నిర్వహించారు.ఫిబ్రవరి 11వతేదీన జాతీయ లోక్ అదాలత్‌పై తీసుకోవాలసిన చర్యలగురించి సమావేశంలో అధికారులతో, న్యాయవాదులతో జూనియర్ సివిల్‌జడ్జి చర్చించారు.




## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వినుకొండ, జనవరి26, ప్రభాతవార్త:** 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల ఆధ్వర్యాల్లో ఘనంగా జరిగాయి. పట్టణ తెదేపా అధ్యక్షులు పి.వి సురేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి పి.సైదరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెదేపా లీగల్ సెల్ కమిటీ సభ్యులు ఎన్. రామకోటేశ్వరరావు రాజ్యాంగ ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు. కార్యక్రమంలో పెమ్మసాని నాగేశ్వరరావు, ముంద్రు సుబ్బారావు, గన్నమనేని వెంకయ్య, సౌదాగర్ జానీ, ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు, ఎం. శ్రీనివాసరరావు, ఎం. వెంకటేశ్వరరెడ్డి, రావుల మల్లేశ్వరరావు, ఈశ్వరయ్య, సుంకర శ్రీనివాసరావు, ఏడుకొండలు, యూత్ జానీ, శివశక్తి ఫౌండేషన్ మేనేజర్ రమణరావు, నర్రా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

**వ్యవసాయ మార్కెట్ యార్డు నందు.......** ఏనుగుపాలెం రోడ్డులోని వ్యవసాయ మార్కెట్‌యార్డు నందు గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. జెండా వందనం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. రాజ్యాంగ విశిష్టను గురించి మాట్లాడారు. కార్యక్రమంలో యార్డు ఛైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, వైస్ ఛైర్మన్ కొమిరిశెట్టి రామారావు, డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నూజెండ్ల......** మండలకేంద్రమైన నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో 74వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఎంపిడివో జిలానీబాషా, ఎంపిపి మేడం జయరామిరెడ్డి, జెడ్పిటిసి సుబ్బులు రామయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**గీతమ్స్ హై స్కూల్ నందు.......** స్థానిక వెన్నపూస కాలనీలోని గీతమ్స్ హై స్కూల్ నందు గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కరస్పాండెంట్ ఎం. కోటిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా వందనం నిర్వహించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు జనవరి 26 గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ ఎం. కృష్ణవేణి, అనురెడ్డి, శుభా విక్టోరియా తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

**గీతాంజలి స్కూల్ నందు......** స్థానిక గీతాంజలి స్కూల్‌నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ యెండ్లూరి శేషగిరిరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జెండా వందనం అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అందలి అంశాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. వివిధ దేశభక్తుల వేషదారణలతో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

**వాసవి, వనితాక్లబ్ ఆధ్వర్యంలో........** స్థానిక ఎన్‌ఆర్‌టి రోడ్డులోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్ నందు జెండా వందన ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. విద్యార్థులు పలు దేశ భక్తి గీతాలు ఆలపించారు. క్లబ్ ప్రెసిడెంట్ చిలంకూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రాజ్యాంగ అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ రామాంజనేయులు, ట్రెజరర్ రవికుమార్, వనితా క్లబ్ ప్రెసిడెంట్ శారద, సెక్రటరీ శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.








గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించిన జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

## రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో పాటు పౌరుల బాధ్యతలను కూడా గుర్తించాలి

గుంటూరు నగరపాలక సంస్థ, జనవరి 26, ప్రభాతవార్త : ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం భారతదేశ రాజ్యాంగమేనని, భారత పౌరులు రాజ్యాంగంలోని హక్కులతోపాటు భాధ్యతలను కూడా తెలుసుకొవాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా




నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో కమీషనర్ జాతీయజెండా ఎగురవేసి మయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ ఎమ్మెల్యేలు మహ్మద్ ముస్తాఫా, మద్దాలి గిరిధర్‌లతో కలసి ఎన్‌సిసి క్యాడెట్‌ల నుండి గౌరవవందనం స్వీకరించారు. నగరంలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని, రోడ్లు, డ్రైన్లతో పాటు విలీన గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ప్రత్యేకశ్రద్ధ తీసుకున్నామన్నారు. నగరంలో పార్కులతోపాటు గాంధీ పారు ్క పనులు వేగంగా జరుగుతున్నాయని రెండు నెలల్లోపు ప్రజలకు అందుబాటులోని తెస్తామన్నారు. నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, ఎమ్మెల్యే మహ్మద్ ముస్తపా , అదనపు కమీషనర్ పి.రోజా, డిప్యూటీ కమీషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, ఎస్ఈ భాస్కర్, సిటి ప్లానర్ మూర్తి, ఎంహెచ్ఓ డాక్టర్ భానుప్రకాష్, కార్పొరేటర్లు, విభాగ అధికారులు పాల్గొన్నారు.

## హిందూ ఫార్మసీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



గుంటూరు విద్య, జనవరి 26, ప్రభాతవార్త : స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం తెలిపారు. వేడుకలకు ముఖ్యఅతిధిగా కర్నల్ పాలేటి రాంబాబు విచ్చేసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కవాతుకు వందన సమర్పణ తిలకించారు. అనంతరం జరిగిన సమావేశానికి కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించి అధ్యాపకులకు, విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యఅతిధిగా కర్నల్ పాలేటి రాంబాబు , రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.గోవిందరాజన్, ఫార్మాడి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, కెనరా బా ్యంక్ మేనేజర్ సోమయాజి, ఎన్‌సీసీ ఎఎన్ఓ లెఫ్టినెంట్ సిహెచ్ అజిత్‌బాబు, తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ విద్యా సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు

గుంటూరు కల్చరల్, జనవరి 26, ప్రభాతవార్త : స్థానిక మల్లారెడ్డినగర్ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయం పాలకమండలి చైర్మన్ ఎం.కే.ఆర్. ఫౌండేషన్స్ మెట్టు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు చంద్రశేఖర్, శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం విశేషాబి షేకాలు ,ప్రత్యేకాలంకరణ విశేషపూజలు నిర్వహించారు. మండపంలో చిన్నారుల అక్షరాభ్యాసాలు జరిగాయి. ఆలయ అర్చకులు అమ్మవారి విశేషాలను వివరిస్తూ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ సాయంత్రం పిల్లలచే సామూహిక సరస్వతి పూజలు అనంతరం నోట్ పుస్తకాలు, పెన్నుల పంపిణీ జరుగుతుందన్నారు.



విజయవాడలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు డైరెక్టర్ వి.నారాయణరెడ్డి

# అగ్రప్రధాన భారత్ వృద్ధి

**- ఎన్ని అంతరాలున్నా సురక్షితం - సామాజిక రుగ్మతలపై కలిసి పోరాడాలి**

**- ఏఎన్‌యు ప్రగతిని ముందుకు తీసుకెళ్ళాలి - గణతంత్ర దినోత్సవ సభలో వీసి ప్రొఫెసర్ రాజశేఖర్**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి26, ప్రభాతవార్త: స్వాతంత్ర భారత దేశం అభివృద్ధి అగ్రప్రధాన పయనిస్తోందని ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. వర్సిటీలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవోపేతంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి తన సందేశంలో దేశ ఔన్నత్యాన్ని వివరించారు. దేశానికి రాజ్యాంగాన్ని అందించిన భారతరత్న డా॥అంబేద్కర్ చిరస్మరణీయుడన్నారు. ఆయన చూపిన మార్గంలో మనం వయనిస్తున్నామన్నారు. ఈఏడాది దేశం ఎకానమీ ఐదవ అతిపెద్ద దేశంగా ఎదిగిందని, 2025నాటికి 3వ పెద్ద దేశంగా అవతరించ బోతుందన్నారు. ప్రపంచంలో కోవిడ్ తీవ్రత ఎంత ప్రభావం చూపినా, రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం జరుగుతున్నా అటువంటి ఘటనల్లో మన



దేశం చాలా సురక్షితంగా ఉందన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం గల దేశమని దానిని కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. అందరం కలిసి సామాజిక రుగ్మతలపై పొరాడాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, విద్య, పారిశ్రామికంగా ఎంతో వృద్ధి సాధిస్తోందన్నారు. ఉద్యోగులు, ప్రజల సంక్షేమంకు వివిధ పథకాలను ద్వారా ప్రభుత్వం రూ.1,91,255 కోట్లను అందజేసిందన్నారు. జిడిపి వృద్ధిలో ఏపి తన మార్కును చూపుతోందని వివరించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేగంగా వృద్ధి సాధిస్తోందన్నారు. ఉన్నత విద్యలో అగ్రగామిగా ఏఎన్‌యు దూసుకుపోతుందన్నారు. అవసరానికి అనుగణంగా కోర్సుల రూపకల్పన, ఉపాధి కోర్సుల ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇక్కడ ఉద్యోగులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సంక్షేమంపై నిరంతరం కార్యక్రమాలు చేస్తున్నామని పేర్కొన్నారు. కొత్తగా ఇన్నోవేటివ్ కేంద్రాలను ప్రారంభించామని వాటిని సద్వినియోగం చేసుకుని విలువైన పరిశోధనలు చేయాలని సూచించారు. అధ్యాపకులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు కలిసికట్లుగా యూనివర్సిటీ ప్రగతిని ముందుకు తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి మాట్లాడుతూ ఎన్ని మతాలు, కులాలు ఉన్నా మన రాజ్యాంగమే శిరోధార్యంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఓఎస్‌డి సునీత, ప్రిన్సిపాల్స్ ప్రమీళారాణి, గంగాధరరావు, సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, ప్రమీళారాణి, పాల్‌కుమార్, సిడిసి డీన్ మధుబాబు, నూటా అధ్యక్షుడు డా॥నాగరాజు, వికాస అధ్యక్షుడు టి.అనిల్‌కుమార్, వివిధ విభాగాల డైరెక్టర్లు, కోఆర్డినేటర్లు, అనుబంధ కళాశాలల ప్రతినిధులు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## విట్-ఏపీలో ఘనంగా గణతంత్ర సంబరాలు



తుళ్లూరు, జనవరి26, ప్రభాతవార్త: విఐటి-ఏపీ విశ్వవిద్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఐఎఫ్ఎస్ అధికారి, స్పెషల్ సెక్రటరీ(ఐటీ, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ డిపార్మెంట్)సుందర్ బాలకృష్ణ హాజరై పతాకా విష్కరణ చేశారు. తొలుత ఆర్టీసీ, పోలీసు, అగ్నిమాపక శాఖలకు సంబంధించి విధి నిర్వహణలో నిబద్ధతతో వ్యవహరించిన వారిని సన్మానించారు. సుందర్ బాలకృష్ణ మాట్లాడుతూ విఐటి-ఏపీ యూనివర్శిటీ సామాజిక బాధ్యత ద్వారా ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల నాడు సమాజానికి ఎంతో కృషి చేసి, చివరికి ప్రజల ప్రాణాలను కాపాడటానికి తమ ప్రాణాలకు కోల్పోయిన ఎంతో మంది ప్రఖ్యాతి చెందని(అన్‌సంగ్ హీరోస్) వీరుల సేవలను గుర్తించి సత్కరించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. వైస్ ఛాన్సలర్ ఎస్‌వి కోటారెడ్డి మాట్లాడుతూ సామాజిక బాధ్యత ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రియల్ టైం గవర్నెన్స్ సిస్టమ్ సీనియర్ కన్సల్టెంట్ సందీప్ సిన్హా, రిజిస్ట్రార్ ముదిగంటి జగదీష్ చంద్ర, స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ నంబూరు అనుపమ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా హై టీ కార్యక్రమం

గుంటూరు, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి హైటీ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్‌బిజీ పార్థసారధి, 4వ అదనపు





జిల్లా కోర్టు న్యాయమూర్తి రాంగోపాల్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యేలు కిలారి వెంకట రోశయ్య, అన్నాబత్తుని శివకుమార్, మద్దాలిగిరిధరరావు, గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు, జిఎంసి కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, మార్కెట్‌యార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ ఎస్.శ్రీధర్, గుంటూరు





డివిజనల్‌రైల్వే మేనేజర్ యం.రామకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి ఆలపించిన సందేశాత్మక గీతాలు, డిఐజి సతీమణి సువర్ణ ఆలపించిన భక్తిగీతాలు, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి కుమార్తె శరణ్య నృత్యం, గీతాలాపన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.. కార్యక్రమంలో జిజిహెచ్ పర్యవేక్షకులు డాక్టర్ ఎన్.ప్రభావతి, ప్రభుత్వ సంగీత కళాశాల విద్యార్థిని రేటూరి గాయత్రి ఆలపించిన దేశభక్తిగీతాలు, లైట్ మ్యూజిక్, చిన్నారుల నృత్యప్రదర్శనలు రవిమాస్టర్ ఇంద్రజాల ప్రదర్శన, కృష్ణంరాజు మిమిక్రీ ఆహుతులను అలరించాయి.. జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, జిఎంసి డిప్యూటీ మేయర్ సజీలా, గుంటూరు ఆర్డీఓ ప్రభాకరరెడ్డి, కలెక్టరేట్ పరిపాలనాధికారి పూర్ణచంద్రరావు, గుంటూరు తూర్పు మండల తహాశీల్దార్ నగేష్, గుంటూరు పశ్చిమ మండల తహాశీల్దార్ సాంబశివరావు , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఈరోడ్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థికి కమల్ మద్దతు



**చెన్నై, జనవరి 26:** వచ్చే నెల 27న తమిళనాడులోని ఈరోడ్ తూర్పు నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికలో డిఎంకెసారథ్యంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయెన్స్ అభ్యర్థిగా కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి ఇవికెఎస్ ఇళంగోవన్ బరిలోకి దిగారు. మక్కల్ నీది మయ్యం చీఫ్ కమలహాసన్ ఆయనకు బేషరతు మద్దతు ప్రకటించారు. ఇళంగోవన్ తనయుడు తిరుమహాన్ ఎవెరా మరణంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికల బరిలోకి దిగుతున్న ఇళంగోవన్ ఇటీవల కమల్‌ను కలిసి మద్దతు కోరారు.

# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న మహమ్మారి ప్రభావం

## 67.41కోట్లకు పెరిగిన కేసులు - 67.52 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, జనవరి 26:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఒక్కరోజులోనే 1.26 లక్షలకు పైగా కొత్తగా కరోనాబారిన పడినట్లు తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా చిన్న దేశాల్లోనే ఈ తాకిడి మరింత ఎక్కువగా ఉంది. గురువారం నాటికి ప్రపంచదేశాల్లో 67.41 కోట్లమందికి కరోనాసోకి 67.52 లక్షలమందిచనిపోయారు. మరో 43, 755 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలో 64.61 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.12 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24. 45కోట్లమందికికరోనాసోకి వారిలో 20. 02 లక్షలమందిచనిపోయారు. మరో 66 15 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.35 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.31కోట్లమంది కరోనా బారినపడితే వారిలో 15.94 లక్షల మంది చనిపోయారు. మరో 9004 మంది పరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 11.79 కోట్లకుపైబడితే మరో 35.63 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.22కోట్లకు పైగా కరోనా బాధితులుండగా వారిలో 15.26 లక్షలమందిచనిపోయారు. మరో 17,216 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 19.67కోట్లకుపైగా నమోదు కాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.76 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.46 లక్షల మంది చనిపోయారు. మరో 10,265 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6,27, 863 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,481 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.54,234 మందిపరిస్థితి ఆందోళన కరంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.38 కోట్ల కుపైగా కరోనా బాధితులుంటే వారిలో 24,682 మంది చనిపోయారు. రికవరీలు 1.36 కోట్లకు పైగా నమోదు కాగా 1,64,329 మంది మృత్యువుతో పోరాటం చేస్తున్నట్లు ఆరోగ్య సంస్థకు నివేదికలందాయి.



# మైక్‌టైసన్‌పై అత్యాచార ఆరోపణలు


**వాషింగ్టన్, జనవరి 26:** ప్రపంచ మాజీ హెవీ వెయిట్ ఛాంపియన్ మైక్ టైసన్‌పై మరోసారి అత్యాచారం ఆరోపణలు వచ్చాయి. 1990ల్లో తనపై టైసన్ అత్యాచారం చేశారంటూ ఆరోపిస్తూ ఓ మహిళ న్యూయార్క్ న్యాయస్థానంలో దావా వేశారు. న్యూయార్క్ ఆల్బనీలోని ఓ నైట్ క్లబ్‌లో మైక్ టైసన్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని అప్పటి నుంచి కొన్నేళ్లపాటు తాను శారీరకంగా, మానసికంగా ఎంతగానో వేదనకు గురైనట్లు తెలిపారు. ఇందుకుగాను 5 మిలియన్ డాలర్లు చెల్లించాలని దావాలో పేర్కొన్నారు. అయితే 1990 మొదట్లో తనపై లైంగిక దాడి జరిగిన ఆ మహిళ పేర్కొన్నప్పటికీ ఖచ్చితంగా ఏ రోజు ఆ ఘటన జరిగిందనే విషయాన్ని మాత్రం ఆమె వెల్లడించలేదు. ప్రపంచ హెవీ వెయిట్ ఛాంపియన్‌గా 1987 నుంచి 1990 వరకు కొనసాగిన మైక్ టైసన్ జీవితం రింగు బయట మాత్రం అల్లకల్లోలంగా ఉండేది.
1980 చివర్లో నటి రాబిన్ గీవెన్స్‌ను పెళ్లాడిన ఆయన కొద్దికాలానికే విడాకులు తీసుకున్నాడు. ఆ సమ యంలో టైసన్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన గీవెన్స్ వారి దాంపత్యం హింస, వినాశనంతో కొన సాగిందంటూ విడాకుల పత్రాల్లో పేర్కొ న్నారు. అనంతరం కొద్దికాలానికి ఇండియానా పొలిస్‌లో దేసిరీ వాషింగ్టన్ అనే మోడల్ మైక్ టైసన్ తనపై అత్యాచారానికి పాల్పడినట్లు ఫిర్యాదు చేసింది.

# పేదలకు రూ.20తో వైద్యం

## ఆదర్శంగా నిలుస్తున్న విశ్రాంత సైనిక వైద్యుడు

**భోపాల్, జనవరి 26:** పేదలకు సేవ చేయాలన్న సంకల్పం వెనకడుగు వేయనివ్వలేదు. కుటుంబ సభ్యులు వారిస్తున్నా వినకుండా రూ.2కే వైద్యసేవలు అందించడం మొదలు పెట్టారు. ఇప్పటికీ రూ.20కే వైద్యం చేస్తున్న అతడిని భారత ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. ఆయనే మధ్యప్రదేశ్‌కు చెందిన విశ్రాంత సైనిక వైద్యుడు మునీశ్వర్ చందర్ దావర్. పేద ప్రజలపై ఆయనకున్న ప్రేమ, సేవ చేయాలనే ప్రగాఢ వాంఛ, జీవనయానం ఎందరికో ఆదర్శప్రాయం. దావర్ 1946, జనవరి 16న పాకిస్థాన్‌లోని పంజాబ్‌లో జన్మించారు. స్వాతంత్ర్యం అనంతరం భారత్ నుంచి పాక్ విడిపోయిన తర్వాత ఆయన కూడా ఇండియాకు వచ్చేశారు. 1967లో జబల్‌పూర్‌లో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. ఆ తర్వాత 1971లో భారత్, పాక్ యుద్ధ సమయంలో యేడాదిపాటు సైనిక వైద్యుడిగా సేవలందించారు. ఆయన సర్వీసులో ఉన్నప్పుడే సెలవుల్లో వచ్చి చుట్టుపక్కల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించే వారు. పదవీ విరమణ చేసిన తర్వాత జబల్‌పూర్‌లో ఉంటున్న పేదలకు కేవలం రూ.2 నామమాత్రపు ఫీజుతో వైద్య సేవలు అందించడం మొదలు పెట్టారు. అప్పటి నుంచి నిరంతరాయంగా వేద్య సేవలు అందిస్తూనే ఉన్నారు. ఇప్పుడు కూడా కేవలం రూ.20 మాత్రమే ఫీజు తీసుకోవడం గమనార్హం. ఇంత తక్కువ ఫీజుతో సేవలు అందించడం ఆయన బంధువులు కొందరికి నచ్చలేదు. ఇంకొందరు వద్దని వారించారు. అయినప్పటికీ వారి వాదనను సున్నితంగా తిరస్కరించిన దావర్ తన మనసు చెప్పిన విధంగా ముందుకెళ్లారు. పేద ప్రజలకు తక్కువ ఫీజుతోనే వైద్య సేవలు అందిస్తూ వారి మనసుల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్నాడు. పేదవారి పట్ల ఆయనకున్న అభిమానాన్ని, ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం తాజాగా ఆయన్ను పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది. భారత ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించిన తర్వాత ఆయన తన అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. కష్టపడి పని చేస్తే ఖచ్చితంగా గుర్తింపు వస్తుందన్నారు. అయితే కొన్నిసార్లు అది ఆలస్యం కావొచ్చన్న ఆయన ప్రజల ఆశీస్సుల వల్లే ఈ పురస్కారం వరించిందన్నారు. తక్కువ ఫీజు తీసుకుంటుండంపై మా ఇంట్లో చాలా సార్లు చర్చ జరిగింది. కానీ పేద ప్రజలకు సేవ చేయాలన్న నా కోరికను కుటుంబసభ్యులంతా అర్థం చేసుకున్నారు. పేద ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం. అందుకే ఫీజును పెంచలేదు. ఓపికతో కష్టపడి పని చేస్తే విజయం సాధించడం పక్కా. దీని వల్ల ఎంతో గౌరవం దక్కుతుంది అని అంటున్నారు.






# ఫేస్‌బుక్‌లోకి ట్రంప్ రీఎంట్రీ

**వాషింగ్టన్, జనవరి 26:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను పునరుద్ధరించినట్లు వాటి మాతృసంస్థ మెటా ప్రకటించింది. ఈ మేరకు బుధవారం తన బ్లాగ్‌లో ఓ పోస్ట్ పెట్టింది. రెండేళ్ల నిషేధం తర్వాత అమెరికా మాజీ అధ్యక్షుడి ఖాతాను యాక్టివేట్ చేసినట్లు వెల్లడించింది. భవిష్యత్తులో వివాదాస్పద పోస్టులు పెడితే మళ్లీ నిషేధం తప్పదని స్పష్టం చేసింది. రెండేళ్ల క్రితం అమెరికా అధ్యక్ష భవనంతో పాటు వాషింగ్టన్ డిసిలోని పలు ప్రభుత్వ భవనాలపై దాడులు జరిగిన విషయం విదితమే. ప్రెసిడెంట్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో పెద్ద సంఖ్యలో నిరసనకారులు ఆందోళనలు చేశారు. ఈ సందర్భంగా హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి ఈ దాడులకు పాల్పడిన వారికి మద్దతుగా డొనాల్డ్ ట్రంప్ పోస్టులు పెట్టడంతో ఆయనపై మెటా కంపెనీ చర్యలు తీసుకుంది. ట్రంప్‌కు చెందిన ఫేస్‌బుక్, ఇన్‌స్టా ఖాతాలను రెండేళ్లపాటు సస్పెండ్ చేసింది. తాజాగా ఈ గడువు పూర్తవడంతో ట్రంప్ ఖాతాలను పునరుద్ధరించింది. ట్విట్టర్ కూడా ట్రంప్‌పై నిషేధం విధించగా, ఆ కంపెనీ ఎలాన్ మస్క్ చేతుల్లోకి వచ్చాక నిషేధం ఎత్తివేసింది. అధ్యక్ష ఎన్నికల ఖర్చుల కోసం నిధుల సమీకరణకు గతంలో ట్రంప్ ఫేస్‌బుక్‌పైనే ఎక్కువగా ఆధారపడ్డారు. పెద్ద మొత్తంలో నిధులు కూడా ఫేస్‌బుక్ ద్వారానే సమీకరించారు. 2016 నుంచి 2020 మధ్య కాలంలో మిలియన్ల కొద్దీ డాలర్లను ఫేస్‌బుక్ ప్రకటనల ద్వారా ట్రంప్ పోగేశారు. ఫేస్‌బుక్‌లోని 34 మిలియన్ల్ ఫాలోవర్లతో ట్రంప్ నేరుగా మాట్లాడే అవకాశం ఉంది.
రాబోయే ప్రెసిడెంట్ ఎన్నికల్లో మూడోసారి పోటీపడాలని నిర్ణయించుకున్న ట్రంప్‌కు మెటా నిర్ణయం ఉపశమనమేనని రాజకీయ వర్గాల అభిప్రాయం. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్లు తనపై నిషేధం విధించడంతో డొనాల్డ్ ట్రంప్ తనే సొంతంగా ఓ సోషల్ మీడియా యాప్‌ను తయారుచేసుకున్నారు. ట్రూత్ సోషల్ పేరుతో తీసుకొచ్చిన ఈ యాప్ ద్వారా తన అభిమానులు, మద్దతుదారులతో టచ్‌లో ఉంటూ వస్తున్నారు. ట్విట్టర్‌లో తనపై నిషేధాన్ని మస్క్ తొలగించి చాలా రోజులు అవుతున్నా, ఇప్పటి వరకు ట్రంప్ ఒక్క ట్వీట్ కూడా చేయలేదు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 131 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,82,338

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 131 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,338కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,694మంది కోలుకోగా 1906మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,738కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్నవారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,088కి చేరగా, 79,88,566 మంది వరకు కోలుకున్నారు. 1,48,420మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,534కి చేరింది. అందులో 67,56,773మంది కోలుకున్నారు. 71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,778 చేరింది. అందులో 40,32,305మంది కోలుకున్నారు. 4 0,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధి తుల సంఖ్య35,94,629కి చేరింది. అందులో 35,56,535 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# మేయర్ ఎన్నికపై సుప్రీంను ఆశ్రయించిన ఆప్!

## తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని పిటిషన్



**న్యూఢిల్లీ, జనవరి 26:** ఢిల్లీమేయర్‌పదవిపై నెలకొన్న రాజకీయ వివాదంపై ఆప్ మేయర్ అభ్యర్థి షెల్లీ ఓబరాయ్, నేత ముకేష్ గోయల్‌లు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్‌చేసారు. నామినేటెడ్ కౌన్సిలర్లకు ఎలాంటి ఓటుహక్కు ఉండదని వారుప్రకటించారు. అంతేకాకుండా ఆప్ మేయర్ ఎన్నికపై సుప్రీంకోర్టుకు కూడా వెళ్లేందుకు నిర్ణయించింది. ఆప్ అభ్యర్థి గురువారమే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మేయర్‌పదవికి నిర్ణీత గడువులోపే ఎన్నికలునిర్వహించాలని ఆదేశించాలనికోరుతూ ఆమె పిటిషన్ దాఖలుచేసారు. శుక్రవారం ఆమెపిటిషన్‌పై విచారణచేస్తారని తేలింది. అంతేకాకుండా ఆమ్ ఆద్మీపార్టీ పది మంది నామినేటెడ్ కౌన్సిలర్లను ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోకుండా చూడాలని కోరింది. మేయర్ ఎన్నికలు రెండోసారి ఈనెలలోనే స్తంభించిపోయాయి. కొత్తగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేషన్‌పరంగా నామినెటడ్ సభ్యుల ఓటింగ్‌పైనే వివాదం నడుస్తోంది. ఆప్ ఖచ్చితమైన మెజార్టీతో గెలిచింది. అయితే ప్రిసైడింగ్ అధికారి వైఖరిని దుయ్యబడుతోంది. బిజెపి అక్రమ విధానాలను అవలంభించి మేయర్ ఎన్నికల్లో గెలవాలనిచూస్తోందని ఇదొక పెద్ద కుట్రగా బిజెపి అమలుచేస్తోందని ఆప్ ప్రభుత్వం ఆరోపించింది. లెఫ్టినెంట్ గవర్నర్ నియమించిన ప్రిసెండింగ్ అధికారి బిజెపి ప్రతినిధి అని ఆప్ ప్రభుత్వం ఆరోపించింది. 15 ఏళ్ల తర్వాత ఢిల్లీమున్సిపాలిటీలో బిజెపి ఘోరపరాజయం చవిచూసింది. మంగళవారం రెండోసారి వాయిదాపడటంతో బిజెపి కౌన్సిలర్లు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్లకార్డులుచేతబట్టి ఆప్ పార్టీపై దుమ్మెత్తిపోసారు. మేయర్ ఎన్నికల్లో పోటీకి ఆప్ పరారవుతోందంటూ ఎద్దేవాచేసారు. వాయిదా పడిన తర్వాతకూడా ఆప్ సభ్యులు సీట్లలోనే కూర్చుండిపోయారు. పార్టీ వెంటనే హాజరైన వారి సంఖ్యను లెక్కించింది. అంతకుముందు జనవరి 6వ తేదీ కూడా వాయిదాపడింది. ఆప్, బిజెపి అభ్యర్థుల నిరసనలతో వాయిదా అనివార్యం అయింది. 250 వార్డుల్లో ఆప్ 134 వార్డులను గెలుచుకుంది. బిజెపి 104 స్థానాలు గెలిచింది. దేశరాజధాని ఢిల్లీలో బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉన్న అధికారాలతో పాలన కొనసాగిస్తోందన్న ఆరోపణలున్నాయి. రాష్ట్రప్రభుత్వం తన అధికారాలను తాను చూపిస్తోంది. పౌర సమ స్యలన్నీ కూ డా రాష్ట్రా నికే ఉండా లని, కోరిన ఆప్ ఇటీవలే బిజెపినుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంది. అంతేకాకుండా బిజెపినుంచి ఢిల్లీ కౌన్సిల్‌ను సాధించింది. మేయర్‌పదవి అనేది ఏడాదికి ఒకరు చొప2న రొటేషన్ పద్ధతి ఉంటుంది. మొదటి సంవత్సరాన్ని మహిళలకు కేటాయించారు.
పదేళ్లలో నగరానికి ఒక మహిళమేయర్ కావడం ఇదే మొదటిసారి అని ఆప్ వాదిస్తోంది. గత ఏడాది ఢిల్లీపరిధిలోని మూడు మున్సిపల్‌కార్పొరేషన్‌లను రాష్ట్రప్రభుత్వం ఒకే మున్సిపాలిటీగా విలీనంచేసింది.

# సీతారాముల విగ్రహాలకోసం నేపాల్ నుంచి ప్రత్యేక శిలలు

**అయోధ్య, జనవరి 26:** అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రామమందిరంలో విగ్రహాల రూపకల్పనకు శిలలను నేపాల్ నుంచి రప్పిస్తున్నారు. రాముడు సీత విగ్రహాలను పవిత్ర రామమందిరంలో ఏర్పాటుచేసేందుకు వాటిని అత్యుత్తమంగా తీర్చిదిద్దుతున్నారు. నేపాల్‌లోని గండకి నదివద్ద లభించే ప్రత్యేక ఏక శిలను రప్పించినట్లు అయోధ్య ట్రస్టు వెల్లడించింది. గండకినదిసమీపంలోని ముక్తినాథ్‌ప్రాంతంనుంచి రెండు భారీ ఏకశిలలను అయోధ్యకు పంపించారు. విష్ణుమూర్తిప్రతిరూపాలుగా భావించే ఈ సాలిగ్రామ్ శిలలను పంపించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ విగ్రహాలను వచ్చే ఏడాది మకర సంక్రాంతినాటికి పూర్తిచేస్తారని అయోధ్య ట్రస్టు వెల్లడించింది. నేపాల్‌రాజు జనకమహారాజు తనయగా అయోధ్య రాముడిని వివాహం ఆడినందున రెండు దేశాలమధ్య పరస్పర ఆధ్యాత్మికత, హిందుత్వం కొనసాగుతున్నదని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. నేపాల్‌లోని జనక్‌పూర్‌లో కూడా రామనవమి రోజున భక్తులు వేడుకగా నిర్వహిస్తారు. అలాగే సీతారాముల వివాహాన్ని శుక్లపక్షంలోని ఐదో రోజున నిర్వహిస్తారు. ఈ తేదీ సుమారుగా నవంబరు, డిసెంబరు మాసాల్లోనే ఉంటుందని అంచనా. రామ జన్మ భూమి రామమందిర్‌ట్రస్టు ఇన్‌ఛార్జి ప్రకాష్ గుప్తా మాట్లాడుతూ విఎస్‌ఎస్ జాతీయ కార్యదర్శి రాజేంద్ర సింగ్ పంకజ్ నేపాల్‌లోని ముస్తాంగ్‌జిల్లానుంచి బయలుదేరారని ఈ రెండు పవిత్ర శిలలను తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. శుక్రవారానికి అయోధ్యకు చేరుకుంటారని తెలిపారు. ఈ రెండుశిలలు ఐదునుంచి ఆరు అడుగుల ఎత్తు, నాలుగు అడుగుల వెడల్పుతో ఉంటాయని ఈ రెండింటినుంచే రామ్‌లాల విగ్రహాన్ని తీర్చిదిద్ది ప్రధాన మందిరంలో ఉంచుతారు. రామునితోపాటు సీతాదేవి విగ్రహాన్ని కూడా వెంటవెంటనే ఏర్పాటుచేస్తారు. ఈ రెండు శిలలు 18 టన్నులు ఒకటి మరొటి 12 టన్నుల బరువుతో ఉన్నాయి.

# గర్ల్‌ఫ్రెండ్ కోసం 13 ఖరీదైన బైకుల చోరీ!

**ముంబయి, జనవరి 26:** గర్ల్‌ఫ్రెండ్‌కు దగ్గర కావడం కోసం 19 యేళ్ల ఓ యువకుడు దొంగగా మారిన ఘటన మహారాష్ట్రలో జరిగింది. మొత్తం 13 ఖరీదైన బైకుల్ని తస్కరించిన ఆ యువకుడు థానే జిల్లాలోని కల్యాణ్ ప్రాంతంలో పోలీసులకు చిక్కాడు. బైకులు దొంగిలించిన యువకుడి పేరు శుభంభాస్కర్ పవార్. తాను ఈ దొంగతనాలకు పాల్పడింది తన ప్రేయసిని సంతోష పెట్టడానికేనని పోలీసుల దర్యాప్తులో ఈ యువకుడు చెప్పాడు. ఆ 13 బైకుల విలువ రూ.16 లక్షలకుపైగా ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. లాతూర్, సోలాపూర్, పూణెల్లో ఈ బైకుల్ని చోరీ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో ఆ యువకుడు వెల్లడించాడు.

# జపాన్ సమీపంలో మునిగిన నౌక 8మంది మృతి, 14మందిని కాపాడిన సహాయక సిబ్బంది

టోక్యో, జనవరి 26: దక్షిణకొరియా..జపాన్ మధ్య జిన్ టియాన్ అనే సరుకు రవాణా నౌక సముద్ర జలాల్లో మునిగిపోయింది. ఈ దుర్ఘటనలో మొత్తం 8మంది చనిపోయినట్లు తెలుస్తోంది. మొదట ఇద్దరు చనిపోగా, ఆరుగురు గల్లంతయ్యారని జపాన్ కోస్ట్‌గార్డ్ తెలిపారు. అయితే, గల్లంతయ్యారని భావించిన ఆరుగురు కూడా చనిపోయారని అధికారులు ఆ తర్వాత వెల్లడించారు. బుధవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. దుర్ఘటన సమయంలో చైనా, మయన్మార్‌లకు చెందిన 22మంది సిబ్బంది నౌకలో ఉన్నారు. వారిలో 14మందిని తీర రక్షక దళాలు కాపాడాయి. ఒడ్డుకు చేరిన వారిలో 9మంది అపస్మారక స్థితిలో ఉండగా..విమానాల్లో జపాన్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. గల్లంతైనవారి కోసం తీర రక్షక నౌకలతోపాటు వాణిజ్య నౌకలు, విమానాలతో గాలిస్తున్నారు. అయితే, సముద్రం అల్లకల్లోలంగా ఉండటంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు తెలిపారు. 6551 టన్నుల బరువున్న ఈ నౌక కలప దుంగలతో వెళ్తుండగా ప్రమాదవశాత్తు మునిగిపోయింది. ప్రమాదంలో చిక్కుకున్నామంటూ మంగళవారం రాత్రి 11..15 సమయంలో నౌక నుంచి కాల్ వచ్చిందని, ఆ తర్వాత మూడున్నర గంటల అనంతరం నౌక మునిగిపోయి ఉంటుందని తీర రక్షక దళం అధికారి ఒకరు పేర్కొన్నారు.

# హిందూ ఆలయాలపై దాడులకు పాల్పడ్డ దుండగులను శిక్షించాలి

**మెల్‌బోర్న్, జనవరి 26:** ఇటీవల ఆస్ట్రేలియాలో మూడు హిందూ ఆలయాలపై జరిగిన దాడుల విషయంలో భారత్ తీవ్రంగా స్పందించింది. హిందూ ఆలయాలపై జరిగిన దాడులు, ఆ దాడులకు పాల్పడిన దుండగులను కీర్తిస్తూ గీసిన గ్రాఫిటీలు ఆందోళన కలిగిస్తున్నాయని కాన్‌బెర్రాలోని భారత రాయబార కార్యాలయం గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఘటనలు జరిగి రోజులు గడుస్తున్నా దుండగులను పట్టుకోకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. దాడికి పాల్పడినవారిని గుర్తించి కఠిన శిక్షలు విధించాలని. తద్వారా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సూచించింది. జనవరి 12న మెల్‌బోర్న్‌లోని స్వామినారాయణ్ మందిర్, 17న మెల్‌బోర్న్‌లోని కర్రమ్ డౌన్స్‌లోని శ్రీశివ విష్ణు ఆలయం, జనవరి 23న మెల్‌బోర్న్‌లోని ఆల్బర్ట్ పార్క్‌లోని హరే కృష్ణ ఆలయంపై(ఇస్కాన్ టెంపుల్)పై దాడులు జరిగాయి. ఖలిస్థానీ అనుకూల సంస్థలు ఈ దాడులకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. ఇస్కాన్ టెంపుల్‌పై ఖలిస్తాన్ జిందాబాద్, హిందూయిజమ్ ముర్దాబాద్ అంటూ విద్వేషపూరిత రాతలు రాశారు.

# మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం


## వాడవాడలా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కారంపూడి, జనవరి 26 ప్రభాతవార్త:** మహనీయుల త్యాగ ఫలితమే మనకు స్వాతంత్ర్యం వచ్చిందని తహసీల్దార్ శ్రీనివాసరావు, సీఐ దార్ల జయకుమార్, ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డిలు అన్నారు. గురువారం మండలంలో 74వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, పోలీస్‌స్టేషన్లో సీఐ దార్ల జయకుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎన్‌ఎస్పీ కార్యాలయంలో డీఈ వెంకటసుబ్బయ్య, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో యలమందారెడ్డి, పీహెచ్‌సీలో వైద్యాదికారి బత్తుల దుర్గారావు, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ కోటేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి కసిన్యా నాయక్‌కు జాతీయ జెండాను ఆవిష్కరించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం, బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్, ఆదర్శ పాఠశాల, ఒప్పిచర్ల, పెదకొదమగుండ్ల, మిర్యాల జడ్పీహెచ్‌ఎస్‌ల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ స్వాంతంత్ర్య సంగ్రామం కోసం మహనీయులు చేసిన త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ కీర్తి సుధాస్రవంతి, వీఆర్వోలు కృష్ణ ప్రసాద్, సైదులు, కోటేశ్వరరావు, పలిశెట్టి వెంకటేశ్వర్లు, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ వెంకటేష్, ఏపీవో ఏడుకొండలు, ఏపీఎం ఆశీర్వాదం, ఎస్ఐ రామాంజనేయులు, ఏఎస్ఐ శేఖర్, పంచాయతీ కార్యదర్శులు కాశీ విశ్వనాథం, హైమావతి, హెచ్‌ఎంలు వెంకటేశ్వర్లు, రామారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# వాసవీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యాన గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కారంపూడి, జనవరి 26 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలోని గాంధీ బొమ్మ సెంటర్లో వాసవీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యాన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం జరిగాయి. మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు ఆర్యవైశ్య సంఘ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చీతిరాల వెంకట కోటేశ్వరరావు మాట్లాడుతూ మహనీయులు ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నేతలు మిత్తింటి సాంబశివరావు, వెచ్చా వరలక్ష్మణరావు, సూరె మల్లికార్జునరావు, ఆతుకూరి గోపి, గుండాల నరసింహారావు, కొత్తా బ్రహ్మేశ్వరరావు, సూరె కృష్ణ, ఆంజనేయులు తదతరులు పాల్గొన్నారు.



# త్యాగమూర్తులను గుర్తు చేసుకుందాం

**కారంపూడి, జనవరి 26 ప్రభాతవార్త:** ఆనాడు స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన త్యాగమూర్తులను గుర్తు చేసుకోవాల్సిన అవసరం నేటి తరంపై ఉందని సీఐ దార్ల జయకుమార్ అన్నారు. గురువారం కారంపూడిలోని వినుకొండ రోడ్డులో ఉన్న మర్కస్ మసీదులో మదర్సాలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ముస్లిం మత పెద్దలతో జాతీయ జెండాను సీఐ జయకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో నేటి యువతరం మహనీయుల ఆశయ సాదనకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కృషి ఫలితమే స్వేచ్ఛగా ఉన్నామన్నారు. ముస్లిం మత పెద్దలు సీఐ జయకుమార్, ఎస్ఐ రామాంజినేయులును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ షేక్ షఫి, అక్బర్, మత పెద్దలు మహ్మద్ ఖలీల్, షేక్ బుజ్జి, హసన్, కోఆప్షన్ సభ్యుడు అంతరగడ్డ ఏసోబు, ఎంపీటీసీ వేముల పద్మ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# యువగళంతో రాష్ట్ర రాజకీయాల్లో మార్పులొస్తాయి

**కారంపూడి, జనవరి 26 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 27వ తేదీ నుంచి యువగళంతో చేపట్టే పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు వస్తాయని టీడీపీ సీనియర్ నాయకుడు పంగులూరి అంజయ్య అన్నారు. గురువారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోకేష్ ఈనెల 27వ తేదీన కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు 400 రోజులు 4 వేల కి.మీ.లు పాదయాత్ర చేయనున్నారని తెలిపారు. ఈ పాదయాత్ర ప్రభుత్వానికి అంతిమయాత్రగా మారుతుందని తెలిపారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగట్టి ప్రజలను చైతన్యవంతం చేయడమే పాదయాత్ర లక్ష్యమన్నారు. 42 నెలల ప్రభుత్వ పాలన రాష్ట్రానికి శాపంలా మారిందన్నారు. పాదయాత్రకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం లక్ష్మినారాయణ, తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్, చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జాని, తుపాకుల రత్తయ్య, బాలునాయక్, కాల్వ పేరయ్య, తోట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డుల ప్రధానం

**కారంపూడి, జనవరి 26 ప్రభాతవార్త:** ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రభుత్వం గుర్తించి ఉత్తమ అధికారులుగా అవార్డులు అందించడం అభినందనీయం. గురువారం తహసీల్దార్ జి శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెన్ను వెంకటేష్‌కు ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకున్నారు. జిల్లా కేంద్రం నరసరావుపేటలో జరిగిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అవార్డులను అందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. తహసీల్దార్ శ్రీనివాసరావు గత నాలుగు సార్లుగా అవార్డులు అందుకుంటూ ఉన్నతాధికారుల మన్ననలు పొందుతున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్ 2023 సంవత్సరానికి ఉత్తమ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగా అవార్డు అందుకున్నారు. ఉత్తమ అధికారులుగా అవార్డు అందుకున్న వారికి కార్యాలయ సిబ్బంది శుబాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో జి శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, డిప్యూటి తహసీల్దార్ కీర్తి సుధాస్రవంతి, వీఆర్వోలు అభినందనలు తెలిపారు. ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, కోఆప్షన్ సభ్యుడు ఏసోబు, నాయకుల కొమ్ము చంద్రశేఖర్, చిలుకూరి చంద్ర శేఖరరెడ్డి, బొమ్మిన అల్లయ్య తదితరులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కొల్లూరు, జనవరి 26, ప్రభాతవార్త :** మండలంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల లో, పంచాయితీ, గ్రామ సచివాలయాలలో జాతీయ పతాకాలను ఆవిష్కరించి సెల్యూట్ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఐ సత్యనారాయణ, పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ శామ్యూల్ రాజీవ్‌కుమార్‌లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. విద్యార్థులు జాతీయ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కమ్మెల నాంచారమ్మ, తమిళ సాంబశివరావు, ఇఓపిఆర్‌డి సిహెచ్ రవిబాబు, పంచాయితీకార్యదర్శి మల్లికార్జున్, పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దేశభక్తి పెంపొందించుకోవాలి



**కొల్లూరు, జనవరి 26, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ దేశం పట్ల భక్తి పెంపొందించుకోవాలని ఎస్ఐ శామ్యూల్ రాజీవ్‌కుమార్ అన్నారు. 74వ గణతంత్రదినోత్సవంసందర్భంగా కొల్లూరులోని ఫోర్‌ప్రింట్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవవేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనల్ని మనం పరిపాలించుకునేందుకు వ్రాసుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. దేశ రాజ్యాంగం లిఖిత రాజ్యాంగమనా న్నరు. ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగమని ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని, రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణ ధరించారు. ఆహుతులను జాతీయ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఫోర్ ఫ్రెండ్స్ స్కూల్ డైరెక్టర్ నవీన్‌పాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలు మరువలేనివి

**మంగళగిరి, జనవరి 26, ప్రభాతవార్త :** మహనీయుల త్యాగాలు మరువలేనివని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే ఆర్కే,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,గంజి చిరంజీవిలు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించారు.తొలుత జాతీయ పతాకాన్ని కమీషనర్ యు.శారదాదేవి ఆవిష్కరించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరే ్క,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులు మాట్లాడుతూ...ప్రపంచంలోని అన్ని దేశాల రాజ్యాంగాల నుంచి మన దేశానికి అవసరమైన రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రూపకల్ప చేశారని,74 సంవత్సరాల క్రితం జనవరి 26వ తేదిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు.రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు.



**-వైసీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు ఆధ్వర్యంలో**

మంగళగిరి పట్టణంలోని దామన్న రమాకాంతారావు చేనేత కాలనీలో వైసీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి ఆద్వర్యంలో 74వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జంజనం నాగేంద్రం,ఉడతా శ్రీనివాసరావు,నందం శివాజీ,జొన్నాదుల పోషణరావు,గంజి రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

**-శాఖా గ్రంధాలయంలో**

మంగళగిరి పట్టణంలోని శాఖ గ్రంధాలయంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గ్రంధాలయ శాఖ ఉపసంచాలకులు ఎం.ఆర్.ప్రసన్నకుమార్ పాల్గొని ప్రసంగించారు.ఇంకా కార్యక్రమంలో పౌర గ్రంధాలయ శాఖ ఉపసంచాలకులు షేక్ ఫకీర్ అహ్మద్,సి.శ్రీనివాస్‌రెడ్డి,సహాయ సంచాలకులు సిహెచ్ఎస్ దీక్షితులు ఆర్వీఎస్ఎస్ శర్మ మంగళగిరి శాఖా గ్రంధాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 3న పెదవడ్లపూడి సాయిబాబా మందిరం 17వ వార్షికోత్సవం

**-ఆలయ కమిటీ కార్యదర్శి పాతూరి నాగభూషణం**



**మంగళగిరి, జనవరి 26, ప్రభాతవార్త :** దక్షిణ షిర్డిగా పేరుగాంచిన మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పెదవడ్లపూడిలో వేంచేసియున్న భగవాన్ శ్రీ సత్యషిర్డి సాయిబాబా మందిరం 17వ వార్షికోత్సవ మహోత్సవం ఫిబ్రవరి 3వ తేదిన నిర్వహించనున్నట్లు బిజేపి రాష్ట్ర కార్యదర్శి,జెడ్పి మాజీ చైర్మన్, ఆలయ కమిటీ కార్యదర్శి పాతూరి నాగభూషణం తెలిపారు.ఫిబ్రవరి 3వ తేది ఉదయం 5.30గంటలకు కాగడ హారతి,6గంటలకు పాలాభిషేకం,8గంటలకు బాబా వారికి అన్నాభిషేకంతోపాటు ఉదయం 9గంటలనుంచి ప్రత్యేక పూజలు జరగునున్నట్లు తెలిపారు.ఇక ఉదయం 10నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అందులో భాగంగా సినీ సంగీత గాయనీ గాయకులచే సంగీత విభావరి,జబర్దస్త్ కామెడీ షో కళాకారులచే హాస్యవల్లరి తోపాటు డూప్ స్టార్స్, మిమిక్రీ,మ్యాజిక్ షో కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఉదయం 8గంటల నుండి భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు.కావున భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారి సేవలో పాల్గొని బాబావారి కృపకు పాత్రులు కావాలని పాతూరి నాగభూషణం కోరారు.

# నరసింహుని మాలధారణ భక్తులకు దీక్ష దుస్తుల పంపిణీ



**మంగళగిరి, జనవరి 26, ప్రభాతవార్త :** పట్టణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి మాలధారణ భక్తులకు స్థానిక వైసీపీ నాయకులు తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉచితంగా దీక్షా దుస్తులను అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు వైసీపీ రా ష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు ఆపో ్క చైర్మన్ గంజి చిరంజీవి పాల్గొని ప్రసంగించారు.వైసీపీ నేత తోట శ్రీనివాసరావు ప్రతి ఏడాది నరసింహుని మాలధారణ భక్తులకు ఉచితంగా దీక్షా దుస్తులను అందించడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు.వరుసగా సుమారు 18ఏళ్ళ పాటు మాలధారణ భక్తులకు ఉచితంగా దీక్షాదుస్తులను పంపిణీ చేయడంతో పాటు 40రోజుల పాటు అన్నదానం కార్యక్రమం కూడా చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు,సుధారాణి,తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో కాంగ్రెస్ పాదయాత్ర ప్రారంభం



**తాడేపల్లి, జనవరి 26, ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని నియోజకవర్గాల్లో జనవరి 26నుంచి మార్చి 26వరకు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన పాదయాత్రలను గురువారం మంగళగిరి దేవస్థానం సెంటర్లోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నియోజకవర్గ కా ంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రలు ప్రారంభించారు.పాదయాత్రలను నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి షేక్ సలీం ప్రారంభించారు.దేవస్థానం సెంటర్ వద్ద నుండి పాత మంగళగిరి సీతారామ కోవెల వరకు పాదయాత్ర నిర్వహించారు.తొలుత కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని పార్టీ ఇన్‌చార్జి షేక్ సలీం ఆవిష్కరించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గోలి నాగకుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్మాల దుర్గాప్రసాద్,మండల కార్యదర్శి మాణిక్యాల కిట్టయ్య,చిలక కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు డిపిఆర్ఓ తెనాలి సబ్ కలెక్టర్‌కు ఉత్తమ సేవా పురస్కారాలు





**తెనాలి, జనవరి 27, ప్రభాత వార్త :** గుంటూరు డిపిఆర్ఓ శ్యామ్, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మలకు రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి గురువారం ఉత్తమ సేవా పురస్కార ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తెనాలి ఎపి వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు మంచికలపూడి రవి, శ్యామ్‌సాగర్, పుట్ల పున్నయ్య, ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్, ఫెడరేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# అత్తింటి వేధింపులు తాళలేక గృహిణి ఆత్మహత్యాయత్నం

**తెనాలి, జనవరి 26, ప్రభాత వార్త :**

భర్త, అత్తమామ, ఆడబిడ్డ, తోడు కోడలు వేధింపులు బరాయించలేక ఓ వివాహితురాలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గురువారం మండల పరిధిలోని కొలకలూరు గ్రామంలో జరిగింది. గ్రామంలోని ముత్తె గంగాభవానికి 30ఏళ్ళ క్రితం శ్రీనివాసరావుతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు. ఈ నేపథ్యంలో ఇల్లు ఖాళీ చేయాలని మామ తీవ్రమైన ఒత్తిడి తేవడంతో తాను తన పిల్లలు ఎక్కడ ఉండాలని మానసిక వేదన చెందానని, అత్త, మామ తోడుకోడలు ఆడబిడ్డ భర్త తనను వేధింపులకు గురి చేశారని విలేఖర్లకు తెలిపింది. ఈ నేపథ్యంలో తాను డీజిల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరింది. బాధితురాలిని స్థానికులు హుటాహుటిన తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, ప్రాదమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు తెనాలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాజ్యాంగాన్ని ఇచ్చిన రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**జిల్లా జడ్జి జి.మాలతి**



**తెనాలి, జనవరి 26, ప్రభాత వార్త :** భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని 11వ అదనపు జిల్లా జడ్జి జి.మాలతి అన్నారు. రిపబ్లిక్ డేని పురస్కరించుకుని గురువారం స్థానిక కోర్టు ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అంబేద్కర్ వమాత్మగాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో త్యాగదనులు తమ ప్రాణాలను అర్పించి 1947లో రాజ్యం ఏర్పరిచారని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశానికి రెండు సంవత్సరాలు పాటు కృషి చేసిన మనకు సర్వసత్తాక రాజ్యాంగం రాసి ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారని, ఆయన రాసిన రాజ్యాంగం ప్రకారం మనమంతా జీవిస్తున్నామని అన్నారు. ప్రజలందరూ శాంతిని కోరుకోవాలని మహనీయుడు మహాత్మగాంధీ కోరారని, ఆయన అడుగు జాడలలో ప్రతి ఒక్కరూ శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిలు రామచంద్రుడు, వాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రహంతుల్లా, రెండవ అదనపు జూనియర్ సివిలన జడ్జి శ్రీలత, బార్ అసోసియేషన్ న్యాయవాదులు బేతాళ ప్రభాకర్, హరిదాసు గౌరీశంకర్, జొన్నాదుల వెంకటేశ్వరరావు, ఇంకా బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాధ్యతగా వ్యవహరించాలి



**తెనాలి, జనవరి 26, ప్రభాత వార్త :** విద్యార్థులు బాధ్యతగా వ్యవహరించి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని ఏఎన్ఎం అండ్ జిఎన్ఎం కాలేజీ కరస్పాండెంట్ యనమల ఈశ్వర్ అన్నారు. 74వ రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకుని గురువారం కళాశాల వద్ద ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనులు తమ ప్రాణాలను అర్పించి భారతదేశాన్ని సాధించారని, మనకు రాజ్యాంగం లేకపోవడం వల్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన కమిటీ ఛైర్మన్‌గా సర్వసత్తాకమైన అపురూపమైన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు కలిగిన రాజ్యాంగాన్ని రాసి మనకు అందించారని అన్నారు. అంబేద్కర్ బాటలో ప్రతి విద్యార్థి బాధ్యతగా తమ ఎదుగుదలకు మంచి నిర్ధేశాన్ని రూపొందించుకుని అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని అపుడే సమాజం హర్షిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నళిని, పెర్సీ గోల్డ్, దేవ వర్ధన్నరావు, రవిచంద్రకాంత్, రామకృష్ణ, సాయి, మానస విద్యార్థినులు పాల్గొన్నారు.

# బెజ్జంకి సాంబశివరావుకు సత్కారం



**తెనాలి, జనవరి 26, ప్రభాత వార్త :** మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవాల్లో భాగంగా రుచిత చలన చిత్ర ప్రదర్శనలతో పాటు గురువారం మృందం కళాకారుడు బెజ్జంకి సాంబశిరవావును తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెలగపూడి సత్యనారాయణ, వి.ఆదినారాయణ, డి.సత్యనారాయణ, పెనుమూడి సాంబశివరావు, ఎ.సూరయ్య, వై.శ్రీనివాసరావు, పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఎస్.సాంబశివరావు, డి.భవాని, జగన్, ఎం.రాఘవరావు, జి.ప్రసాద్, ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెనాలి విజయవాడ ప్రధాన రహదారికి మరమ్మత్తులు చేపట్టాలి




**తెనాలి, జనవరి 26, ప్రభాత వార్త :** తెనాలి విజయవాడ ప్రధాన రహదారికి మరమ్మత్తులు నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం కఠెవరం వద్ద రోడ్డుపై బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెనాలి నుండి విజయవాడ వెళ్ళాలంటే నరక ప్రయాణం తలపిస్తుందని, నాయకులు అధికారులు పట్టీపటనట్లుగా వ్యవహరించడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. రోడ్డు అంతా గుంతల మయం అయ్యి సమీప గ్రామాల ప్రజలు తెనాలి రావాలంటే ప్రాణాలు అరచేతిలో పట్టుకుని భయంతో ప్రయాణిస్తున్నారని అన్నారు. వెంటనే రోడ్డుకు మరమ్మత్తులు నిర్వహించి చక్కదిద్దాలని లేకుంటే తామే రోడ్డుకు మరమ్మత్తులు చేసేందుకు సమాయత్తమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడల గణతంత్ర వేడుకలు



**తెనాలి, జనవరి 26, ప్రభాత వార్త :** తెనాలి మండలంలోని గ్రామాలు, వార్డులు, వాడవాడలా గురువారం గణతంత్ర వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, విద్యా సంస్థల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయం సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ డాక్టర్ కె.స్రవంతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెనాలి తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ కె.రవిబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అలాగే రూరల్ గ్రామాల్లో పంచాయితీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు, కార్యదర్శులు, గ్రామ ప్రజలు జాతీయ పతాకాలను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. వహాబ్ రోడ్డులో శ్రీను డిజిటల్ అధినేత కుర్రా శ్రీను ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శివకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు.

# పేదలకు అందుబాటులో వైద్య సేవలు

**మంత్రి విడుదల రజని**

**తెనాలి, జనవరి 26, ప్రభాత వార్త :** నిరుపేదలకు అందుబాటులో ఉండే విధంగా వారి నివాస ప్రాంతాలకు దగ్గరలోనే కార్పొరేట్ వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఇందులో భాగంగా స్థానిక సుల్తానాబాద్‌లో కోటి 10లక్షల వ్యయంతో వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని అన్నారు. గురువారం ఆమె వైద్యశాలను ప్రారంభించారు. సభకు తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఏరియా వైద్యశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లను ఆధునీకరిస్తూ గ్రామాల్లో విలేజ్ క్లీనిక్, పట్టణాల్లో ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. డాక్టర్ల కొరత తీర్చడంతో పాటు అధునాతన భవనాలు ఏర్పాటు చేసి ప్రసవ కేంద్రాలు కూడా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చాక గత 75ఏళ్ళలో ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా కేవలం మూడున్నర ఏళ్ళ పాలనలో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని నిరుపేదలకు అందుబాటులోకి తీసుకువచ్చిన ఘన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. ఇంతే కాకుండా ఫ్యామిలీ డాక్టర్ల విధానాన్ని కూడా తీసుకువచ్చామన్నారు. ప్రస్తుతానికి రెండు హెల్త్ సెంటర్లు పూర్తి అయ్యాయని, మరో రెండు నెలల్లో మిగిలిన కేంద్రాలను కూడా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం డాక్టర్ రత్నమనోజ్, మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, తెనాలి ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ ఎ.అన్నపూర్ణ, డిపిఓ సైమాన్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు, కృష్ణబలిజ కార్పోరేషన్ డైరెక్టర్ కావేటి నిర్మల, కౌన్సిలర్ రమావత్తు కవితాబాయి, యార్డు డైరెక్టర్ బిక్షాలు నాయక్, వైసిపి నాయకులు తాడిబోయిన రమేష్ పాల్గొన్నారు.



# క్రీడా పోటీల విజేతలకు బహుమతులు



**తెనాలి, జనవరి 26, ప్రభాత వార్త :** మండల పరిధిలోని కొలకలూరు గ్రామంలో రిపబ్లిక్ డే సందర్భంగా జూబ్లీహిల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గ్రామ సర్పంచ్ చొప్పర ప్రీతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ సర్వసత్తాక రాజ్యాంగ వ్యవస్థను రూపొందించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడని, ఆయన జీవిత చరిత్ర చదువుకున్న ప్రతి ఒక్క విద్యార్థికి రాజ్యాంగ విలువలు ప్రతిష్టత తెలుస్తాయన్నారు. ఆ మహనీయుడు రాజ్యాంగం వ్రాయబట్టే స్వేచ్ఛా జీవితాలు గడుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ లీమా, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లిపర మండలానికి ఐదు అవార్డులు



**కొల్లిపర,జనవరి 26 ప్రభాతవార్త:** మండలం అభివృద్ధికి కృషి చేస్తున్న ఐదుగురు అధికారులకు గణతంత్ర పురస్కారాలు దక్కాయి. గురువారం ఉదయం గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి చేతులు మీదుగా కొల్లిపర హౌసింగ్ ఏఈ సుబ్బారావు,ఆర్ఐ చందు శ్రీనివాస రావు,కొల్లిపర సచివాలయం-3 డిజిటల్ అసిస్టెంట్ పురంశెట్టి నాగలక్ష్మీ,మున్నంగి అగ్రికల్చరల్ అసిస్టెంట్ మహాలక్ష్మీ,కొల్లిపర సామాజిక వైద్యశాల హెడ్ నర్స్ కొడేటి సుజాతలు అవార్డులు అందుకున్నారు.ఉత్తమ అవార్డులు పొందిన వీరందరినీ ఎంపిపి భీమవరపు పద్మావతి,తహశీల్ధార్ నాంచారయ్య,ఎంపిడిఓ శ్రీనివాసులు,పరిపాలనాధికారి చంద్రమోహన్,ఈఓపిఆర్‌డి సమతావాణి, సీనియర్ అసిస్టెంట్ భీమవరపు మధుసూధనరెడ్డి మండల పరిషత్ సిబ్బంది అభినందించారు.

# రెపరెపలాడిన జాతీయ పతాకం

**కొల్లిపర మండలంలో ఘనంగా 74 వ గణతంత్ర వేడుకలు**



**కొల్లిపర,జనవరి 26 ప్రభాతవార్త:** మండలంలో 74 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ కార్యాలయం వద్ద నున్న మహాత్మాగాంధీ విగ్రహానికి తహశీల్ధార్ జి.నాంచారయ్య పూలమాలలు వేసారు.జాతీయ జెండా ఎగురవేసి,జెండా వందనం చేసారు.విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసారు .మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీనివాసులు,సచివాలయాల్లో ఎంపిపి భీమవరపు పద్మావతి, సర్పంచ్ పిల్లి రాధిక,పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రవీంద్రరెడ్డి,వ్యవసాయ కార్యాలయంలో ఏడిఏ వెంకట్రావులు పతావిష్కరణ చేసారు.ఈ సందర్భంగా తహశీల్ధార్ నాంచారయ్య మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహాత్ముల త్యాగాలు మరువరాదన్నారు.భారతదేశం ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే దేశం అభివృద్ధి చెందినట్లే నన్నారు.మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో,విద్యాసంస్థలలో జాతీయజెండాలను ఎగురవేసారు.ఆయా కార్యక్రమాల్లో కొల్లిపర,తూములూరు ఉప సర్పంచ్‌లు అవుతు కృష్ణారెడ్డి,మర్రెడ్డి బ్రహ్మారెడ్డి,ఇఓపిఆర్‌డి సమతావాణి,మాజీ ఎంపిటీసీ భీమవరపు సంజీవరెడ్డి,పరిపాలనాధికారి చంద్రమోహన్,సీనియర్ అసిస్టెంట్ భీమవరపు మధుసూధనరెడ్డి,మాజీ సర్పంచ్ బొమ్ము శ్రీనివాసరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

దాచేపల్లి, జనవరి 26, ప్రభాతవార్త: దేశవ్యాప్త రైతు సంఘీల పిలుపులో భాగంగా గురువారం నారాయణపురంలోని బంగ్లా వద్ద దాచేపల్లి రైతు సంఘీల ఆధ్వర్యంలో ఆందోళన నర్విహించడం జరిగింది.ఈ సందర్భంగా రైతుసంఘీల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ రైతాంగ పోరాటం విరమించేసందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలి అని డిమాండ్ చేసారు.స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని,రైతుల రుణాలు మొత్తం రద్దు చేయాలని సమగ్ర భీమా పథకం అమలు చేయాలని,రైతులకు వ్యవసాయ కార్మికులకు నెలకు 5వేల ఫెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేసారు.రైతులు గత రెండు సంవత్సరాలుగా పత్తి,మిరప పూర్తిస్థాయిలో నష్టపోతున్నారని అయినా ప్రభుత్వం ఎటువంటి నష్టపరిహారం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.ప్రభుత్వం వెంటనే మోటర్లకు మీటర్లు బిగించే కార్యక్రమం మానుకోవాలని,రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం అడుగులకు మడుగులు వేసే విధంగా కార్పోరేట్లకు పూర్తిస్థాయిలో రైతాంగాన్ని తాకట్లు పెట్టాలన్న ఆలోచనలో భాగంగా ఉండకూడదని డిమాండ్ చేసారు.ఈ కార్యాక్రమంలో రైతు సంఘీల నాయకులు నవజ్యోతి,రమణారెడ్డి,జక్కుల వీరాస్వామి,శ్రీనివాసరెడ్డి,కొమెర వెంకట్రావ్,ఆంజనేయరాజు తదితరులున్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జండా



**దాచేపల్లి, జనవరి 26, ప్రభాతవార్త:** మండలంలోని ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాల్లో 74వ గణతంత్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని తహశీల్దార్,పోలీస్‌స్టేషన్, ఎంపిడిఓ కార్యాలయం విద్యుత్,గ్రంధాలయం ,ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందేమాతరం,జనగనమన జాతీయ గీతాలను ఆలపించారు.పట్టణంలోని నగరపంచాయితీ కార్యాలయంలో కమీషనర్ శ్రీవిద్య జండాను ఎగురవేసారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన నాయకులకు ఘన నివాళులు అర్పించారు.అనంతరం స్వీట్స్ పంచిపెట్టారు.ఈ కార్యాక్రమలో ఇన్‌చార్జ్ చైర్మన్ వార్డు కౌన్సిలర్లు,నగరపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ప్రజా సేవకులకు పల్నాడు జిల్లా ఉత్తమ తహశీల్దార్ అవార్డు

**- జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న పెదకూరపాడు తహశీల్దార్ క్షమారాణి**

పెదకూరపాడు, జనవరి 26 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా ఉత్తమ తహశీల్దార్ అవార్డు తహశీల్దార్ క్షమారాణికి దక్కింది. ఈ మేరకు గురువారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో జరిగిన 74వ గణతంత్ర వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకోవటం జరిగింది. క్షమారాణి పెదకూరపాడు తహశీల్దార్‌గా విధులలో చేరినప్పటి నుండి కార్యాలయానికి వచ్చిన పేద ప్రజలకు, రైతులకు మంచి సేవలు అందిస్తూ ప్రజల నుంచి మంచి పేరు సంపాదించుకున్నారు. ఒక వైపు ప్రజలే కాకుండా ప్రజా ప్రతినిధులు సైతం తహశీల్దార్ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. తహశీల్దార్ కార్యాలయానికి ఎవరైనా పనిమీద వెళ్తే వారితో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించటంలో తహశీల్దార్ ముందుంటారని అనడం అక్షర సత్యంగా చెప్పవచ్చు. క్షమారాణి నిత్యం పేదవర్గాల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తారని మండలంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులతోనే కాకుండా అన్నివర్గాల వారితో రెవిన్యూకు సంబంధించిన సమస్యలు తహశీల్దార్ దృష్టికి వస్తే ఆ సమస్య సత్వరమే పరిష్కారం అవుతుందన్న ప్రచారం కూడా పెదకూరపాడు మండలంలో జోరుగా వినిపిస్తుంది. ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా బాధ్యతలు నిర్వహిస్తూ తోటి ఉద్యోగులతో సోదర భావంతో మెలిగి మెరో వైపు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సలహాలు, సచనలు పాటిస్తూ రెవిన్యూపరంగా మండల అభివృద్ధికి తహశీల్దార్ క్షమారాణి ఎంతగానో కృషి చేస్తున్న నేపథ్యంలో జిల్లా అధికారులు తహశీల్దార్ సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ తహశీల్దార్‌గా ఎంపిక చేసి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ తహశీల్దార్‌కు ఉత్తమ అవార్డును అందజేశారు. జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న తహశీల్దార్ క్షమారాణిను డిప్యూటీ తహశీల్దార్, వైకాపా నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, విఆర్‌ఓలు, రెవిన్యూ సిబ్బంది, పలు గ్రామాల పంచాయితీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు.




## వసంత పంచమి వేడుకలు

బెల్లంకొండ, జనవరి 26 ప్రభాతవార్త : బెల్లంకొండ మండలం శ్రీసాయినాథ ఆలయం నందు వసంత పంచమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ ఆర్.శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ విద్య, జ్ఞానానికి దేవత అయిన సరస్వతి తల్లిని వసంత పంచమి నాడు పూజిస్తారు. తల్లి విశిష్టత ఏంటో తెలుసుకున్నారు. హిందూ గ్రంథాల ప్రకారం మాఘశుద్ధ పంచమి నాడు వసంత పంచమి జరుపుకుంటారు. దీనినే శ్రీ పంచమి, మదన పంచమి, వసంతోత్సవం అని కూడా పేర్లు, మాఘశుద్ధ పంచమి సరస్వతీదేవి జన్మించిన రోజు. దేశ వ్యాప్తంగా సరస్వతీదేవిని పూజిస్తారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఆరోగ్యంపై, సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర చైర్మన్ శ్రీరామ ఆంజనేయులు, పుల్లారావు, నాగేశ్వరరావు, సువర్ణ వరలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు ఆయేషా పారి, పార్వతి, పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



## సైకోపాలన పోయి సైకిల్‌పాలన వస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుంది

నాదెండ్ల, జనవరి26, ప్రభాతవార్త: టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పిలుపుమేరకు రాష్ట్రంలో జరుగుచున్న ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో బాగంగా 31వరోజు గణపవరం గ్రామంలో పరమేశ్వర కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ సభ్యులతో కలిపి ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సైకోపాలన పోయి సైకిల్ పాలన వస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకలు బూత్‌కమిటి కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.



## విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నరసరావుపేట, జనవరి 26 ప్రభాతవార్త : **ఎంఎఎం ఫార్మసీ కళాశాలలో...**ఎంఎఎం ఫార్మసీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ సందేశాన్ని వక్తలు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.రామకోటయ్య, బండ్లమూడి రామారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో...**కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, కళాశాల డైరెక్టర్ కె.నాసరయ్య, వైస్ ప్రిన్సిపాల్ సతీష్‌బాబు, పి.డి.ఆదిబాబు, బాలకోటేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ ఎందరో మహనీయుల ప్రాణత్యాగ ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు. ప్రపంచ దేశాలలో అగ్రస్థానంలో నిలిచేందుకు రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేసుకోవడం అవసరమన్నారు. ఆటల పోటీలలో విజయం సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా వారు అభినందించారు.

**ఎన్ఇసి కళాశాల ఆధ్వర్యంలో...**ఎన్ఇసి కళాశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సునీల్, నిట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.హరికృష్ణప్రసాద్, నిప్స్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్ పాల్గొని సందేశాలను ఇచ్చారు. కళాశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన వారికి ఈ సందర్భంగా సర్టిఫికెట్లు, బహుమతులను అందజేశారు. దేశభక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, కళాశాల కార్యదర్శి రమేష్‌బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ఎస్ఎన్ కళాశాల ఆధ్వర్యంలో...**మేజర్ బిఎస్ఆర్‌కె రాజు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ మల్లయ్య అధ్యక్షతన గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు ముఖ్యఅతిథులుగా హాజరై ఎన్‌సిసి క్యాడెట్స్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చక్కటి క్రమశిక్షణ కలిగి దేశసేవ, అంకితభావం, ధైర్య సాహసాలు, శారీరక దారుఢ్యం ఎన్‌సిసి క్యాడెట్స్ కలిగి ఉండటం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణతంత్ర దినోత్సవ సందేశాన్ని అందించారు. కమిటీ సభ్యులు బత్తుల మురళి, వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

**వాగ్దేవి కళాశాల ఆధ్వర్యంలో...**వాగ్దేవి కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఒగూరి నాగేశ్వరరావు, డైరెక్టర్లు రామకోటేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, కోటేశ్వరరావు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి కృష్ణకిషోర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ జెండాను ఎగురవేసి రాజ్యాంగం అమలు గురించి వివరించారు.

**ఏఎంరెడ్డి కళాశాలలో...**ఏఎంరెడ్డి విద్యాసంస్థల నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ అట్లూరి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం కళాశాల చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు చైర్మన్ శ్రీనివాసరెడ్డి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డాక్టర్ భార్గవ్ భూషణ్‌రావు, డాక్టర్ జయకృష్ణ, కృష్ణారెడ్డి, లక్ష్మిసురేఖ పాల్గొన్నారు.

**ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో.. .**ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ షేక్.మీరావలి, కార్యదర్శి షేక్.కరీమ్, డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్ పాల్గొని విద్యార్థులకు తమ సందేశాలు ఇచ్చారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను ఈ సందర్భంగా తెలియజేశారు.

## సాగర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

విజయపురిసౌత్, జనవరి 26 ప్రభాతవార్త : 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పర్యాటక కేంద్రమైన విజయపురిసౌత్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేట్ కార్యాలయాల్లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ స్వీట్స్ పంచుకుంటూ కాషాయం, తెలుపు, ఆకుపచ్చ వర్ణాలను అద్దుకుంటూ చిన్నారులు పెద్దలు ఎంతో ఉత్సాహంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్.ఐ. పి.అనీల్‌కుమార్‌రెడ్డి, ఏ.పి.ఆర్.డిసి కళాశాలలో వై.వి.యస్.చౌదరి, ఫిల్టర్ హౌస్‌లో డి.ఈఈ.మురళీధర్, జెఈ శివరాంరెడ్డి, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ బాలకృష్ణ, ఏపిఆర్జెసిలో ప్రిన్సిపాల్ చందూ ఆంజనేయులు, పిటిజీలో ప్రిన్సిపాల్ శ్రీనునాయక్, క్యాంప్-1లో హెచ్ఎం మల్లికార్జునరావు, ఎస్ఎంసి చైర్మన్ జిలానీ, పురావస్తు కార్యాలయంలో సిప వెంకటయ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం జనగణమన జాతీయ గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ముగించారు.



## రెపరెపలాడిన జాతీయ పతాకం

**దేశ భవిష్యత్ కొరకు యువత సహకరించాలి : తహశీల్దార్**

యడ్లపాడు, జనవరి 26, ప్రభాతవార్త : దేశ భవిష్యత్ కొరకు యువత సహకరించాలని, వారిపైనే భవిష్యత్ ఆధారపడి ఉన్నదని తహశీల్దార్ ఎన్ నాగమల్లేశ్వరరావు అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ఉదయం 74వ రిపబ్లిక్ డే పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని అవిష్కరించి, అనంతర ం ప్రసంగించారు. అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నాటి మహనీయుల త్యాగాలను గుర్తుంచుకొని తమవంతు సహాయ సహకారాలను ప్రభుత్వాలకు అందజేయాలని అన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

..ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వై హనుమారెడ్డి జాతీయ పతాకావిష్కరణ గావించారు. తదుపరి నాటి స్వాత ంత్ర సమర యోధుల త్యాగాలను వివరించారు. నేటితరం నాటి సమర యోధుల త్యాగాలను గుర్తుచేసుకోవాలని, వారి అడుగు జాడలలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇవోపిఆర్‌డి వరూధిని, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

..స్థానిక పోలీస్ స్టేషన్ అవరణలో ఎస్సై పి రాంబాబు జాతీయ పతాకావిష్కరణ గావించి అనంతరం నాటి స్వాతంత్ర సమర యోధుల త్యాగాలను జ్ఞప్తికి తీసుకువచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

..డైట్ కళాశాలలో పతాకావిష్కరణలో ప్రిన్సిపాల్ షేక్ సుభాని పాల్గొని పతాకావిష్కరణ గావి ంచారు. తొలుత కళాశాల ఎన్‌సిసి విద్యార్థినిలనుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞనిర్వహించారు. నాటి మహనుభావుల త్యాగఫలితంగా స్వాతంత్ర్యం లభించిందని, వారి అశయాలకనుగుణంగానే నడుచుకోవాలని అన్నారు. విద్యార్ధినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలాను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్ధిని, విద్యార్థులకు బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

..సా ్థనిక ప్రాథమిక వైద్యశాల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ప్రాదమిక వైద ్యుడు శ్యాంసన్ పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఎందరో మహనుభావుల త్యాగఫలంవల్లనే స్వాతంత్రం సిద్ధించిందని, వారి అశయాలను ప్రతిఒక్కరూ విధిగా అచరించవలసిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

..వంకాయల పాడు పంచాయితీ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డు వద్ద సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు జాతీయ పతాకాన్ని అవిష్కరించి ప్రసంగి స్తూ నాడు ఎందరో మహనుభావుల త్యాగ ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్దించిందని, వారి అడుగు జాడలలో మనందరం నడుచుకుంటూ స్వచ్ఛా భారత్ స్వచ్ఛా సంకల్పం తో ముందుకు సాగుదామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

..మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలవద్ద జాతీయ పతాకాలను ఎగురవేసారు. గ్రామ గ్రామాన జాతీయ పతాకం రెపరెపలాడింది.









## టిడిపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నరసరావుపేట, జనవరి 26 ప్రభాతవార్త : పట్టణంలోని పలు ప్రాంతాల్లో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

**తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో, జిల్లా పార్టీ కార్యాలయంలో...**

తెలుగుదేశంపార్టీ కార్యాలయంలోనూ, జిల్లా పార్టీ కార్యాలయంలోనూ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని గణతంత్ర దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కావాలని రాజ్యాంగాన్ని రచించుకోవడం జరిగిందన్నారు. ప్రతి పౌరుడు దేశ సేవకు, దేశ అభివృద్ధికి పాటుపడాలని, బాధ్యత కలిగి ఉండాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేల్పుల సింహాద్రియాదవ్, ప్రతాప్, కొల్లి బ్రహ్మయ్య, ఖాశిం తదితరులు పాల్గొన్నారు.





**జనసేన పార్టీ ఆధ్వర్యంలో...**జనసేన పార్టీ కార్యాలయ ఆవరణలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సయ్యద్ జిలానీ నాయకత్వంలో నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, షేక్.అద్రూఫ్, బెల్లంకొండ ఈశ్వర్, అచ్చుల సాంబశివరావు, కృష్ణంశెట్టి గోవింద్, తిరుమలశెట్టి శ్రీను, అలా శ్రీను, ధమలం కొండలు, మిరియాల సోము, నారదాసు సంజీవరావు, రామారావు, రామకృష్ణ, సంజీవరావు, దుర్గా, శివలీలా, ప్రమీలా తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ గణతంత్ర రాజ్యాంగం అవతరించేందుకు ఎందరో మహనీయులు త్యాగాలు చేశారని తెలిపారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరికీ అన్ని హక్కులు, సంక్షేమ ఫలాలు అందాలని ఆకాంక్షించారు.

**పల్నాడు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో...**పల్నాడు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ ఈవూరి వెంకటరెడ్డి, విజ్ఞాన కేంద్రం కమిటీ కమిటీ కన్వీనర్ షేక్.మస్తాన్‌వలి, కామినేని రామారావు, బత్తుల వెంకటేష్, ఎస్.కె.జిలానీమాలిక్, మస్తాన్‌రావు, బి.సలీం, శివకుమారి, గోపాలరావు, బోసు తదితరులు పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి వారు మాట్లాడారు.

**ప్రజా సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో...**జై భీమ్ భారత్ పార్టీ, పీడీఎం, ఎంఐఎం, రజక సంఘాల ఐక్యవేదిక, ఏపి ఎరుకల సేవా సంఘం, మాలమహానాడు నాయకుల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు నాయకులు గోదా జాన్‌పాల్, వెంకటస్వామి, మస్తాన్‌వలి, వై.వి., నల్లపాటి రామారావు, కట్టా రమేష్, సామేలు, శ్రీను తదితరులు పాల్గొని గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేశారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. లింగంగుంట్ల వద్ద ఉన్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోనూ, మున్సిపల్ కార్యాలయంలోనూ, మహాత్మాగాంధీ విగ్రహం వద్ద, ఆర్టీసీ బస్టాండ్ వద్ద, వ్యవసాయ మార్కెట్ యార్డులో, స్టేడియంలో నిర్వహించినటువంటి గణతంత్ర వేడుకల్లో తమ సందేశాన్ని అందించారు. గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బలహీన వర్గాల వారికి పెద్దపీట వేస్తూ ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో వారికి మంచి జరిగే విధంగా చూస్తున్నారని తెలియజేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన రాజ్యాంగాన్ని అంబేద్కర్ నాయకత్వంలో 20 నెలలకు పైగా రచించుకొని అనంతరం దేశ ప్రజల ఆమోదంతో అమల్లోకి తీసుకురావడం జరిగిందన్నారు. అప్పటి నుండి ప్రపంచ దేశాల్లో ఒకటిగా దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. యువత సైతం సమాజ అభివృద్ధిలో తమవంతు పాత్రను పోషించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. ఆయా కార్యక్రమాలలో కమిషనర్ డి.రవీంద్ర, ప్రభుత్వ హాస్పటల్ వైద్యులు, పౌడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, మద్ది రామబ్రహ్మానందం, మాగులూరి రమణారెడ్డి, ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## కొండవీడు ఇ.యన్.టి.వైద్యశాల సేవలు అభినందనీయం

**: ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి**

నరసరావుపేట, జనవరి 26 ప్రభాతవార్త : కొండవీడు ఇ.యన్.టి.వైద్యశాల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హాస్పటల్ చైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ కృష్ణమనాయుడు, ఆర్డియాలజిస్ట్ రవికుమార్, మణికంఠ, కోటిరెడ్డి, మేనేజర్ మహేష్, అశోక్, హాస్పటల్ సిఈఓ మస్తాన్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. గత 23 సంవత్సరాలుగా జాతీయ పర్వదినాలలో రోగులకు వైద్యశాల ఉచిత పరీక్షలు, శస్త్ర చికిత్సలు నిర్వహిస్తుందని తెలియజేశారు. హాస్పటల్ చైర్మన్ డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం నందు 190 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు, వినికిడి పరీక్షలు నిర్వహించామన్నారు. రూ.1.20 లక్షల ఖరీదు చేసే మందులను ఉచితంగా అందించామన్నారు. ఏడు చెవిటి మిషన్‌లను 30 శాతం రాయితీపై ఇవ్వడం జరిగిందని, ఉచిత ఆపరేషన్‌లకు 30 మందిని ఎంపిక చేశామని డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు.



## ప్రశంసాపత్రం అందుకున్న సంతోష్‌కుమార్

నరసరావుపేట టౌన్, జనవరి 26 ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ చేతుల మీదుగా సహాయ సాంఘిక సంక్షేమశాఖ అధికారి కె.సంతోష్‌కుమార్ గురువారం ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. సాంఘిక సంక్షేమశాఖలో ఆయన అందించిన సేవలను గుర్తించి ఈ ప్రశంసాపత్రాన్ని ఇవ్వడం జరిగింది. సంతోష్‌కుమార్ రెండవసారి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ప్రశంసాపత్రం అందుకున్న సంతోష్‌కుమార్‌ను సహ ఉద్యోగులు, సిబ్బంది అభినందించారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నరసరావుపేట టౌన్, జనవరి 26 ప్రభాతవార్త : పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం గురువారం యోగి వేమారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ కోటప్పకొండలోని రెడ్ల సత్రంలో నిర్వహించారు. 1969-73లో 10వ తరగతి, ఇంటర్ చదివిన వారితో పాటు ఎస్ఎస్ఎన్ కళాశాలలో 1973-1976 వరకు డిగ్రీ చదివిన 120 మంది పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. సత్రం సెక్రటరీ చేగిరెడ్డి ఈశ్వరరెడ్డి, విఎస్ఆర్ అవధాని, నాగోతు శౌరయ్య, జి.సత్యనారాయణ, సాయికృష్ణ, వేమారెడ్డి, మంతెన కరుణారాజు, కామిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని పలువురిని సత్కరించారు.



## ఉత్తమ గ్రంథాలయ అధికారిగా కేసరి రమణారెడ్డి

నకరికల్లు, జనవరి 26 ప్రభాతవార్త : ఉత్తమ గ్రంథాలయ అధికారిగా కేసరి రమణారెడ్డి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌తో పాటు ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ప్రశంసాపత్రాన్ని అందజేసి రమణారెడ్డిని అభినందించారు. అవార్డు స్వీకరించేందుకు సహకారం అందజేసిన ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, అధికారులకు, గ్రంథాలయ సిబ్బందికి, పాఠకులకు అవార్డు గ్రహీత కేసరి రమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## పలువురికి కలెక్టర్ ప్రశంసాపత్రాలు

నరసరావుపేట, జనవరి 26 ప్రభాతవార్త : 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ నుండి నరసరావుపేట సర్కిల్ పరిధిలోని అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న ఎస్.వెంకటేశ్వర రావు గురువారం కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం స్వీకరించారు. వెంకటేశ్వరరావుకు ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. తమ విధులను విజయవంతంగా నిర్వహించేందుకు సహకారం అందించిన అధికారులకు, తన సహ ఉద్యోగులకు ఈ సందర్భంగా అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

**రెడ్‌క్రాస్ సొసైటీకి ప్రశంసాపత్రం...**

74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రెడ్‌క్రాస్ సొసైటీకి ప్రశంసాపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అందజేశారు. కమిటీ మెంబర్ శ్రీనివాసగుప్తా ప్రశంసాపత్రాన్ని కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.





## డాక్టర్ సతీష్‌కు ఉత్తమ అవార్డు

దుర్గి, జనవరి 26, ప్రభాతవార్త : దుర్గి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్నారు. గురువారం పల్నాడు జిల్లా కేంద్రం నర్సరావుపేటలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. పిహెచ్‌సిలో రోగులకు మెరుగైన వైద్యసేవలతో పాటు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు జిల్లాలో అత్యధికంగా నిర్వహించి ప్రతిభను కనబరిచిన డాక్టర్ సతీష్‌కు ఈ అవార్డు దక్కింది. జిల్లా ఉత్తమ అవార్డును అందుకున్న డాక్టర్ సతీష్‌ను విద్యుత్ లైన్‌మెన్ గై.గోపాల్, పిహెచ్‌సి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎంపిడిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పురుషోత్తమ రాజుకు, ధర్మవరం బియల్‌ఓగా పనిచేస్తున్న విఆర్‌ఏ షేక్.మస్తాన్‌వలిలు ఉత్తమ అవార్డులు అందుకున్నారు.



## ఘనంగా గణతంత్ర వేడుకలు

దుర్గి, జనవరి 26, ప్రభాతవార్త : 74వ గణతంత్ర వేడుకలు గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో త్రివర్ణ పతాకాన్ని అధికారులు, ప్రధానోపాధ్యాయులు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపిడిఓ గౌసియాబేగం, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు రమేష్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో యస్.ఐ వెంకటరమణ, సచివాలయాలలో పంచాయితీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు. సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షులు బ్రహ్మారెడ్డి, గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి మెర్సి, పిహెచ్‌సిలో డాక్టర్ సతీష్‌లు త్రివర్ణ పతాకాలు ఎగురవేయగా పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జెండాలను ఎగురవేసి గణతంత్ర వేడుకల విశిష్టతను వివరించారు. కార్య క్రమాలలో ఎంపిపి ఏచూరి సునీతాశంకర్, ఉపాధ్యక్షులు చల్లా శ్రీనివాసరావు, హుస్సేన్, కటకం చిన్నవెంకటయ్య, ఎగటీల బుచ్చిబాబు, తోటకూర వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ శాంతరమేష్, గంగవరపు వెంకటరెడ్డి, జానకి రాము, సొసైటీ కార్యదర్శి కోటేశ్వరరావు, కటకం గోపాల్, పిఆర్ ఎఈ వెలుగొండారెడ్డి, ఎపివో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఐసిసి టెస్ట్‌కెప్టెన్ ఆఫ్‌ది ఇయర్‌గా బెన్‌స్టోక్స్



**దుబాయి:** ఐసిసి టెస్ట్‌క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్ 2022 అవార్డును ఇంగ్లండ్ టెస్ట్‌కెప్టెన్ బెన్‌స్టోక్స్ గెలిచాడు. 2022లో బెన్‌స్టోక్స్ టెస్టుల్లో ఆల్‌రౌండర్ ప్రదర్శనతో సత్తాచాటాడు. గత ఏడాది 15 టెస్టులు ఆడిన స్టోక్స్ 36.25 సగటుతో 870 పరుగులుచేసాడు. అందులోరెండు సెంచరీలు,నాలుగు అర్థసెంచరీలున్నాయి. బంతితోనను సత్తాచాటిన స్టోక్స్ 26 వికెట్లుతీసాడు. పీల్డర్‌గా పదిక్యాచ్‌లు పట్టాడు. గత ఏడాది ఏప్రిల్‌లోజోరూట్‌నుంచి ఇంగ్లండ్ టెస్టుకెప్టెన్ పగ్గాలు అందుకున్న స్టోక్స్ సుదీర్ఘపార్మట్‌పట్ల ఆలోచన ధోరణినే మార్చేశాడు. ఇప్పటివరకూ స్టోక్స్ 10 టెస్టుల్లో ఇంగ్లండ్‌కు నాయకత్వం వహించగా తొమ్మిది మ్యాచ్‌ల్లో ఆజట్టు గెలుపొందింది. ఆతడి సారథ్యంలోనే ఇంగ్లండ్‌జట్టు తొలిసారిగా పాకిస్థాన్ గడ్డపై టెస్టుసిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేసింది. దీనితో ఐసిసి టెస్ట్‌టీమ్ ఆఫది ఇయర్‌కు సైతం ఆతడినే కెప్టెన్‌గా ఎంపికచేసారు. కెప్టెన్‌గా బెన్‌స్టోక్స్ నియామకానికిముందు ఇంగ్లండ్ చివరి 17 టెస్టుల్లోకేవలం ఒక్క టెస్ట్‌లోనే గెలిచింది. వరుసగా 4 టెస్ట్‌సిరీస్‌ల్లోను ఓటమి చవిచూసింది.



# ఓపెనర్లుగా మళ్లీ ఆ ఇద్దరే!

## నేటినుంచి కివీస్‌తో భారత్ టి20 సిరీస్

**ముంబయి:** కివీస్‌తో వన్డేసిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేసిన టీమిండియా ఇపుడు టి20 సిరీస్‌కు సిద్ధం అవుతోంది. హార్థిక్ పాండ్యా నేతృత్వంలోని యంగ్ ఇండియా న్యూజిలాండ్‌కు సవాల్ విసురుతోంది. ఈ సిరీస్‌కు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్, షమీ, సిరాజ్ వంటి స్టార్లు అందుబాటులోలేరు. వారికి విశ్రాంతినిచ్చి యువకులను బిసిసిఐ ప్రోత్సహిస్తోంది. కివీస్‌తో టి20 సిరీస్‌కుముందు టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బతగిలింది. యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ గాయంతో జట్టుకు దూరం అయ్యాడు. హైదరాబాద్, మహారాష్ట్ర జట్లమధ్య రంజీమ్యాచ్ సందర్భంగా ఆతని మణికట్టుకు గాయంతో వైదొలిగాడు. ఈ ఏడాది మొదట్లో లంకతో జరిగిన టి20 సిరీస్‌లో గిల్, ఇషాన్‌కిషన్‌లు ఇద్దరూ ఓపెనర్లుగా బరిలోకి వచ్చారు. మరోసారి ఈ ఇద్దరే టీమిండియా ఓపెనర్లుగా బరిలోకి వస్తారని అంచనా. వన్డేల్లో పరుగులవరద పారిస్తున్న గిల్‌ధనాథన్‌ఫార్మాట్‌లో మాత్రం తడబడుతున్నాడు. ఒకవేళ గిల్‌బదులు వేరే ప్రయత్నామ్నాయం వెదికితే పృథ్వీషా ఓపెనర్‌గా బరిలోకి వస్తాడు. లేదంటే బెంచ్‌కేపరిమితం అవుతాడు. మూడోస్థానంలో రాహుల్‌త్రిపాఠి ఆడనున్నాడు.

శ్రీలంకతో మూడో టి20లో త్రిపాఠి మెరుపులు మెరిపించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆతనికి మరో అవకాశం ఇవ్వనున్నారు. నాలుగోస్థానంలో టి20 నెంబర్‌వన్ బ్యాటర్‌సూర్య బరిలోకి దిగుతున్నాడు. వన్డేల్లో తుస్సుమనిపిస్తున్న సూర్యకు టి20ల్లో తిరుగులేదు. తనకు ఇష్టమైన ఫార్మాట్‌లోమరోసారి చెలరేగాలని భావిస్తున్నాడు. ఆల్‌రౌండర్లుగా హార్థిక్ పాండ్యా, దీపక్ హుడా బరిలోకి వస్తారు. శ్రీలంకతో సిరీస్‌లో ఈ ఇద్దరూ లోయర్ ఆర్డర్‌లో అదరగొట్టారు. హార్థిక్ సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. కెప్టెన్‌గా ఆతనడిపై అదనపు బాధ్యతలు ఉన్న నేపథ్యంలో ఆటు బంతి ఇటు బ్యాట్‌తోరాణించాలి. ఇక దీపక్‌హుడా సైతం బ్యాట్, బాల్‌రెండింటా రాణించాలి. పృథ్వీషా జట్టులోకివస్తే మరో ఆల్‌రౌండర్ వాషింగ్టన్‌సుందర్ బెంచ్‌కే పరిమితం.లేదంటే ఛాన్స్ వస్తుంది. బౌలింగ్ విభాగంలో కుర్రాళ్లకు మరోసారి పరీక్ష. బుమ్రా, సిరేజ్, షమీ, బువీ వంటిసీనియర్లు లేకపోవడంతో అర్షదీప్‌సింగ్, ఉమ్రాన్ మాలిక్, శివమ్ మావిలు పేస్‌బౌలింగ్ బాధ్యతలు మోస్తారు. ఈముగ్గురూ వికెట్లు తీస్తున్నా పరుగులు ఎక్కువ ఇస్తున్నారు. స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ తుది జట్టులో చోటు దక్కించుకుంటాడు.కివీస్‌తో వన్డేల్లోకుల్దీప్ అదరగొట్టాడు. టీమిండియా తుదిజట్టులో ఇషాన్ కిషన్, గిల్/పృథ్వీషా, రాహుల్‌త్రిపాఠి, సూర్యకుమార్‌యాదవ్, దీపక్‌హుడా, హార్థిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, శివమ్‌మావి, కుల్దీప్‌యాదవ్, అర్షదీప్‌సింగ్; ఉమ్రాన్‌మాలిక్‌లుంటారని అంచనా.

# జడేజా కమింగ్ బ్యాక్!

**అహ్మదాబాద్:** మోకాలి గాయం కారణంగా ఆసియాకప్ మధ్యలోనే వైదొలిగిన భారత ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా తిరిగిక్రికెట్‌లో ఆడుగుపెట్టాడు. రంజీట్రోఫీలో భాగంగాతమిళనాడుతో జరుగుతున్న మ్యాచ్‌లో సౌరాష్ట్ర తరపున బరిలోకి దిగిన జడేజా సత్తాచాటాడు. చెన్నైలోని ఎంఎ చిదంబరం స్టేడియంలోజరుగుతున్న మ్యాచ్‌లో 17.1 ఓవర్లలో 53 పరుగులిచ్చి ఏడువికెట్లుతీసాడు. దీనితో జడేజా ఈజ్‌బ్యాక్ అని అభిమానులు చెపుతున్నారు. సెప్టెంబరుతర్వాత తొలిసారి క్రికెట్‌లోకి వచ్చి, జడేజా తమిళనాడుతోజరుగుతున్న రంజీమ్యాచ్‌మొదటి ఇన్నింగ్స్‌లోపెద్ద ప్రభావం ఇవ్వలేదు. 24 ఓవర్లుబౌలింగ్‌చేసి 48 పరుగులిచ్చిన జడేజా ఒక్క వికెట్‌నే తీసాడు.

సౌరాష్ట్ర బౌలర్లలోయువరాజ్ సింహ్ దోదియా నాలుగువికెట్లు, ధర్మేంద్రసింహ్ జడేజా మూడు వికెట్లుతీస్తే చిరాగ్‌జానీ రెండు వికెట్లుతీసాడు. తమిళనాడు బ్యాటర్లలో ముగ్గురు అర్థసెంచరీలుచేయడంతో ఆజట్టు 324 పరుగులకు ఆలౌట్ అయింది. బదులుగా సౌరాష్ట్ర 192 పరుగులకే కుప్పకూలింది. చిరాగ్‌జానీ 49 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలవగా నాలుగునెలల తర్వాత బ్యాట్‌పట్టిన జడేజా 15 పరుగులుమాత్రమేచేసి ఔట్ అయ్యాడు.

బౌలింగ్ బ్యాటింగ్‌లోను జడేజా విఫలం కావడంతో గవాస్కర్‌ట్రోఫీఆడటం కష్టమేనని అందరూ భావించారు. రెండో ఇన్నింగ్స్‌లో జడేజా దుమ్ముదులిపాడు. ధర్మేంద్రసింహ్ జడేజాతో కలిసి తమిళనాడును 133 పరుగులకే కుప్పలకూల్చాడు. దీనితో బిసిసిఐని జడేజా మెప్పించాడనే చెప్పాలి. 266 పరుగుల లక్ష్యఛేదనలో జడేజా చెలరేగి తన జట్టును గెలిపిస్తే సౌరాష్ట్ర ఫ్యాన్స్‌తోపాటు టీమిండియా అభిమానులుకూడా ఫుల్‌ఖుషీ అవుతారనడంలో సందేహంలేదు.




# మణికట్టునొప్పితో కివీస్ టి20కి రుతురాజ్ ఔట్



**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో టి20 సిరీస్‌కు ఎంపికైన రుతురాజ్ సిరీస్ ప్రారంభానికి ముందే దూరం అవుతున్నాడు. మణికట్టునొప్పితో రుతురాజ్ ఔట్ అయినట్లు తేలింది. వన్డే సిరీస్‌కుముందు శ్రేయస్ అయ్యర్ గాయపడగా తాజాగా ఈజాబితాలో రుతురాజ్‌గైక్వాడ్ నిలిచాడు. కివీస్‌తో టి20కి ఎంపికైన రుతురాజ్ నొప్పికారణంగా వైదొలిగాడు. ఈ విషయం బిసిసిఐ అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. శుక్రవారం రాంచీ వేదికగా న్యూజిలాండ్ భారత్‌మధ్య తొలి టి20 జరగనున్న సంగతి తెలిసిందే. మహారాష్ట్ర హైదరాబాద్ జట్లమధ్య జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ఆడిన తర్వాత తన మణికట్టు నొప్పిగా ఉన్న అంశాన్ని రుతురాజ్ బిసిసిఐ దృష్టికతెచ్చాడు. దీనితో ఆతడు బెంగళూరులోని నేషనల్‌క్రికెట్ అకాడమీలో రీహాబిలిటేషన్‌కు వెళ్లనున్నాడు. మణికట్టుసమస్య రుతురాజ్‌కు కొత్తేమీ కాదు. కుడిచేతి మణికట్టు సమస్యలతోనే గత ఏడాది శ్రీలంకతో టి20 సిరీస్‌కు దూరంగా ఉన్నాడు. రుతురాజ్‌ఫిట్‌నెస్ కాపాడులేకపోతున్నాడని బిసిసిఐ అసంతృప్తితో ఉంది. కివీస్‌తో జరిగిన వన్డేసిరీస్‌ను 3/0 తేడాతో క్లీన్‌స్వీప్‌చేసిన భారత్‌ఐసిసి వన్డేర్యాంకింగ్‌లో అగ్రస్థానానికి చేరింది. కానీ వన్డేసిరీస్‌ప్రారంభానికిముందే శ్రేయస్ వెన్నుగాయంతో సిరీస్‌నుంచి తప్పుకున్నాడు. గతసెప్టెంబరులో గాయపడిన ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా ఇటీవలే కోలుకున్నాడు. రంజీట్రోఫీలో సౌరాష్ట్ర తరపున ఆడుతున్నాడు. ఫిబ్రవరి ఒకటిన జడేజా ఫిట్‌నెస్ రిపోర్టును ఎన్‌సిఎ బిసిసిఐకి నివేదిస్తుంది. వాటి ఆధారంగానే బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో ఆడించేవిషయమై బోర్డునిర్ణయిస్తుంది.

# ఐసిసి మెన్స్‌క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా బాబర్‌ఆజమ్



**కరాచి:** పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ జాక్‌పాట్‌కొట్టాడు. ఐసిసి వన్డేక్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎంపికైన బాబర్ ఐసిసి మెన్స్ క్రికెటర్ ఆఫది ఇయర్‌గాకూడా వచ్చాడు. 2022కిగాను సర్‌గ్యారీఫీల్డ్‌సోబర్స్ ట్రోఫీని సొంతంచేసుకున్నాడు. గత ఏడాది 44 మ్యాచ్‌లు ఆడిన బాబర్ 54.12సగటుతో2598 పరుగులు చేసాడు. 2022లో బాబర్ ఎనిమిది సెంచరీలు 15 అర్థశతకాలు చేయడం విశేషం. బాబర్ ఆజమ్ వన్డేక్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎంపికకావడం వరుసగా ఇదిరెండోసారి కావడం విశేషం. ఇంతకుముందు విరాట్‌కోహ్లీమాత్రమే వరుసగా రెండేళ్లపాటు వన్డేక్రికెటర్‌ఆఫ్‌ది ఇయర్‌గా వచ్చాడు. గత ఏడాది అన్ని ఫార్మాట్లలోను కలిపి రెండువేలకుపైగా పరుగులుచేసిన ఏకైక ఆటగాడు బాబర్. చ2022లో 9 వన్డేలు ఆడిన బాబర్ 84.87 స్ట్రైకరేట్‌తో 679 పరుగులుచేసాడు.

2021 జులైనుంచి ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో బాబర్ అగ్రస్థానంలోకొనసాగుతున్నాడు. ఇటీవలే పురుషుల వన్డేజట్టు 2022ను ప్రకటించిన ఐసిసి బాబర్ ఆజమ్‌ను కెప్టెన్‌గా నియమించింది. టి20 ఫార్మాట్‌లో బాబర్ పాక్‌ను ఫైనల్స్‌కు చేర్చాడు. ఫైనల్‌లో ఇంగ్లండ్‌చేతిలో ఓడిన పాక్‌రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఆసియాకప్, టి20 వరల్డ్‌కప్‌ల్లోమాత్రం బాబర్ తన బ్యాట్‌సత్తా చూపించలేకపోయాడు.

# ఏప్రిల్ ఒకటిన ఐపిఎల్ షురూ!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 ప్రారంభించేందుకు బిసిసిఐ షెడ్యూలుకు తుదిమెరుగులుపెడుతోంది. ఏప్రిల్ ఒకటవ తేదీ లీగ్‌ప్రారంభం అవుతుందన్న అంచనాలున్నాయి. అలాగేమే 28వతేదీ ఆదివారం ఫైనల్‌జరిగే ఛాన్స్ ఉందని చెపుతున్నారు. జూన్ 8న ఓవల్ వేదికగా వరల్డ్ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ ప్రారంభం కానుండటంతో ఐపిఎల్ ఫైనల్ తేదీని బిసిసిఐ ఓవారంముందుకు జరిపింది. ఐపిఎల్‌ను 74 రోజులపాటునిర్వహించాలని బోర్డుభావించింది. కానీ మెగా లీగ్‌ప్రారంభానికి ముందు మార్చి 22వరకూ ఆస్ట్రేలియాతో నాలుగుటెస్టులుమూడు వన్డేలసిరీస్‌లో భారత్ తలపడుతుంది. దీనితో చివరకు 58 రోజులపాటు ఐపిఎల్‌నిర్వహించాలని బిసిసిఐభావిస్తోంది. ఫిబ్రవరి తొలివారంలో ఐపిఎల్ షెడ్యూలును బిసిసిఐ అధికారికంగాప్రకటించనుంది. ఐపిఎల్ షెడ్యూలుతుది దశచర్చలు కొనసాగుతున్నాయి. వచ్చేనెలతొలివారంలో విడుదలవుతుందని అంచనా. మహిళల ఐపిఎల్ జట్లను ఫైనలైజ్‌చేసాక ఐపిఎల్ కార్యవర్గం భేటీ అవుతుంది. ఈ భేటీలో ఐపిఎల్ షెడ్యూలు ఖరారుచేస్తారు. జూన్‌రెండో వారంలో డబ్ల్యుటిసి ఫైనల్ ఉండటంతో మేనెలాఖరులో ఐపిఎల్‌ను ముగించాలనుకుంటున్నామని లీగ్‌ను ఏప్రిల్‌ఒకటిన ప్రారంభించే యోచనలో ఉన్నట్లు బిసిసిఐ సీనియర్ అధికారి తెలిపారు.



# పట్టణ ప్రజల్లోనే ఎక్కువ టర్మ్ పాలసీలు

**న్యూఢిల్లీ, జనవరి 26:** టర్మ్ ఇన్సూరెన్స్ విషయంలో మెట్రోలతో పోలిస్తే ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లోని ప్రజలు వివేకాన్ని ప్రదర్శిస్తున్నారు. జైపూర్, పాట్నా, పుణె తదితర పట్టణాల్లో ఎక్కువ మంది ప్రజలు అచ్చమైన బీమా ఉత్పత్తిగా పరిగణించే టర్మ్ ప్లాన్లను తీసుకుంటున్నట్లు మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ నిర్వహించిన 'ఇండియా ప్రొటెక్షన్ క్వొటెంట్ సర్వే'లో తెలిసింది. ఇక్కడ ఏజెంట్ల ద్వారా టర్మ్ ప్లాన్లను ఎక్కువ మంది తీసుకుంటుంటే, అదే సమయంలో ఆన్‌లైన్ ఛానళ్లపైనా గణనీయమైన సంఖ్యలో కొనుగోలు చేస్తున్నట్లు ఈ సర్వే నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా 25 పట్టణాల్లో 3,500 మంది ప్రజల అభిప్రాయాలను ఈ సర్వే కోసం పరిగణనలోకి తీసుకున్నారు. జీవిత బీమా ఉత్పత్తుల పట్ల విజ్ఞానం పట్టణ ప్రజల్లో 2019లో 39గా ఉంటే, అది తాజా సర్వేలో 57కు పెరిగింది. జీవిత బీమా ఉత్పత్తులను కలిగి ఉన్న వారిలోనూ 8 శాతం వృద్ధి కనిపించింది. 73 శాతానికి చేరింది. టర్మ్ ఇన్సూరెన్స్ విలువను అర్థం చేసుకోవడం మొదలైందని, మరింత మందికి దీన్ని చేరువ చేసేందుకు జీవిత బీమా పరిశ్రమ కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంది.




# నష్టాల కట్టడిపై రంగంలోకి అదానీ

**వాషింగ్టన్, జనవరి 26:** అమెరికా రీసెర్చ్ సంస్థ హిండర్ బర్గ్ అదానీ గ్రూప్ కంపెనీలపై సంచలన రిపోర్ట్ విడుదల చేసిన విషయం విదితమే. ఇది భారత స్టాక్ మార్కెట్లో పెద్ద కుదుపుకు కారణమైంది. దీనివల్ల అదానీ గ్రూప్‌లోని 10కంపెనీలు దాదాపు 5.5 బిలియన్ డాలర్ల విలువను కోల్పోయాయి. తమను సంప్రదించి వాస్తవాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా అమెరికా సంస్థ రిపోర్టు విడుదల చేసిందని అదానీ గ్రూప్ వెల్లడించింది. ఎలాంటి ఆధారాలు లేని



తప్పుడు ఆరోపణలను వక్రీకరిస్తూ, దురద్దేశంతో ఇచ్చిన రిపోర్టుగా కంపెనీదీనిని కొట్టిపాడేసింది. కంపెనీ తీసుకొస్తున్న రూ.20 వేల కోట్ల ఎఫ్‌పిఒను టార్గెట్ చేసి ఈ రిపోర్ట్ రిలీజ్ చేసినట్లు గ్రూప్ పేర్కొంది. అదానీ షేర్ల పతనం నుంచి హిండెన్‌బర్గ్ ప్రయోజనం పొందుతుందని అదానీ గ్రూప్ ఆరోపించింది. అందుకే ఈ రీసెర్చ్ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ముందుకు సాగుతోంది. దేశీయ మార్కెట్లలో అస్థిరతను సృష్టించి షార్ట్ సెల్ చేయడం ద్వారా హిండెన్‌బర్గ్ లాభపడుతుందని అదానీ గ్రూప్ హెడ్- లీగల్ జతిన్ జలంధ్వాలా ఒకప్రకటనలో పేర్కొన్నారు. అందుకే దీనిపై చట్టపరమైన చర్యలను పరిశీలిస్తున్నట్లు గ్రూప్ పేర్కొంది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ తన గేమ్ స్టార్ట్ చేసినట్లు కనిపిస్తోంది. సీజన్డ్ షార్ట్ సెల్లర్ భారత వ్యాపార దిగ్గజాల్లో ఒకటైన అదానీ గ్రూప్ కంపెనీ షేర్లను టార్గెట్ చేసింది. దీనివల్ల మొదటిరోజు అంటే జనవరి 25న అదానీగ్రూప్ కంపెనీలు 1-8శాతం మధ్య నష్టపోయాయి. అమెరికా మార్కెట్లలో కూడా ఇలాంటివి చోటు చేసుకుంటూనే ఉంటాయి. ఫోరెన్సిక్ షార్ట్ సెల్లర్లు అన్ని వేళలా సరైనవారు కాదు. ఇంత భారీగా ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అదానీ గ్రూప్‌కు చెందిన అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రూప్ ఎనర్జీ, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్, అదానీ పవర్, అదానీ విల్మార్ షేర్లు భారీగా నష్టపోయాయి. ఈ క్రమంలో మొత్తం గ్రూప్ కంపెనీలు దాదాపు రూ.97 వేల కోట్లు కోల్పోయాయి.

# వాణిజ్యం

## 4వేల ఐబిఎం ఉద్యోగులు ఇంటికి..

**వాషింగ్టన్, జనవరి 26:** పురాతన యుఎస్ టెక్ దిగ్గజం ఐబిఎం కంపెనీ వార్షిక నగదు లక్ష్యాలను చేరుకోవడంలో ఫెయిల్ అయింది. తాజాగా నాలుగో త్రైమాసికంలో కంపెనీ ఫలితాలు తారుమారు కావడంతో ఐబిఎం కార్పొరేషన్ సంచలన నిర్ణయం తీసుకుంది. లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైన కంపెనీ 3,900 తొలగింపులను ప్రకటించింది. క్లయింట్-ఫేసింగ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కోసం నియామకానికి కట్టుబడి ఉన్నట్లు కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జేమ్స్ కవనాగ్ వెల్లడించారు. కంపెనీ ప్రకటన తర్వాత స్టాక్ కూడా దాదాపు రెండు శాతం మేర నష్టపోయింది. తొలగింపుల వల్ల జనవరి-మార్చి త్రైమాసికంలో సుమారు 300 మిలియన్ డాలర్ల అదనపు ఖర్చులు వస్తాయని కంపెనీ భావిస్తోంది. వాట్సన్ హెల్త్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ కింద్రిల్ వ్యాపారాన్ని విక్రయిస్తున్నట్లు వెల్లడించింది. ఇన్వెస్టర్లు కూడా కంపెనీ ఖర్చులను భారీగా తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని ఆశిస్తున్నారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. బిగ్ టెక్ నుంచి వాల్‌స్ట్రీట్ బ్యాంకింగ్ మేజర్ల వరకు అమెరికా కంపెనీల రథసారథులు మాంద్యంలో మెరుగ్గా ముందుకు సాగాలని చూస్తున్నారు. కరోనా తర్వాత ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ సేవలపై మరింత జాగ్రత్తగా ఖర్చు చేయడం కూడా పెరిగింది. ఇలాంటి కారణాలతో టెక్ దిగ్గజం ఐబిఎం సాఫ్ట్‌వేర్, కన్సల్టింగ్ వ్యాపారంలో వృద్ధి నాలుగో త్రైమాసికంలో మందగించింది. అయితే క్లౌడ్ సర్వీసెస్ సెగ్మెంట్‌లో ఐబిఎం గతేడాది కంటే రెండు రెట్లు ఎక్కువ బిజినెస్ చేస్తోంది.





# ఎస్‌ఎపిలోనూ ఉద్యోగుల కోత

**వాషింగ్టన్, జనవరి 26:** భారీ లేఆఫ్‌లతో ప్రపంచ వ్యాప్తంగా ఐటి ఉద్యోగులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికే గూగుల్, మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్ సహా ఎన్నో టెక్ దిగ్గజాలు భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగించాయి. ఆర్థిక మాంద్యం ముందుకొస్తున్న తరుణంలో కఠిన నిర్ణయాలను అమలు చేస్తున్నాయి. తాజాగా ఈ జాబితాలో జర్మన్ సాఫ్ట్‌వేర్ దిగ్గజం ఎస్‌ఎపి కూడా చేరింది. ఈ యేడాది 3వేల వరకు ఉద్యోగులను తొలగించనున్నామని గురువారం ఆ సంస్థ ప్రకటించింది. కోర్ బిజినెస్ ఏరియాను బలోపేతం చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పింది. ఎస్‌ఎపి తీసుకున్న ఈ నిర్ణయంతో కంపెనీలో పనిచేస్తున్న 2.5శాతం ఉద్యోగులపై ప్రభావం పడనుంది. ఎస్‌ఎపిలో ప్రపంచవ్యాప్తంగా 1,20,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.




# ఒకినావా రూ.220 కోట్ల పెట్టుబడి

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీలో ఉన్న ఒకినావా ఆటో టెక్ కొత్త మోడళ్ల, పవర్‌ట్రైన్ అభివృద్ధికి 220 కోట్ల రూపాయల పెట్టుబడి చేయనున్నట్లు ప్రకటించింది. ఇటలీలో నెల కొల్పిన పరిశోధన, అభివృద్ధి కేంద్రంలో నూతన మోడళ్లను రూపకల్పన చేయనున్నట్లు ప్రకటించింది. జెవి భాగస్వామి అయిన టాసిటాతో కలిసి ఈ ఆర్‌అండ్‌డి ఫెసిలిటీని కంపెనీ ఏర్పాటు చేసింది. ఇటలీ కేంద్రం నుంచి రూపుదిద్దుకున్న తొలి ఎలక్ట్రిక్ క్రూజర్ మోటార్ సైకిల్ ఈ యేడాదే భారత్‌లో అడుగుపెట్టనుంది. అంతర్జాతీయంగా అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను భారత్‌కు తీసుకువచ్చేందుకే ఆర్‌అండ్‌డి సెంటల్ స్థాపించినట్లు తెలిపింది. గడచిన అయిదేళ్లలో 500 కోట్ల రూపాయల పెట్టుబడి చేసినట్లు ఒకినావా ఎండి జితేందర్ శర్మ వెల్లడించారు. తదుపరితరం పవర్‌ట్రైన్‌ను ఇటలీ కేంద్రంలో అభివృద్ధి చేస్తామన్నారు.



# అంచనాలను మించిన టెస్లా లాభం

**డెట్రాయిట్, జనవరి 26:** కార్ల తయారీ సంస్థ టెస్లా డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో రికార్డు స్థాయి ఆదాయాన్ని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలంతో పోలిస్తే లాభాల్లో 59శాతం వృద్ధి నమోదైంది. ఇతర వాహన తయారీ కంపెనీలతో పోలిస్తే ఈ యేడాది టెస్లాకు సాఫ్ట్‌వేర్ సంబంధిత అదనపు ఆదాయాల కారణంగా భవిష్యత్తులో లాభాలు భారీగా ఉంటాయని అంచనా వేసింది. వార్షిక ప్రాతిపదికన డిసెంబరు త్రైమాసికంలో లాభాలు 59శాతం పెరిగి 3.69బిలియన్ డాలర్లకు చేరాయి. ఒక్కో షేరుపై 1.19 డాలర్ల లాభం వచ్చినట్లు కంపెనీ తెలిసింది. సమీక్షా త్రైమాసికంలో ఆదాయం 24.32 బిలియన్ డాలర్లకు చేరినట్లు కంపెనీ పేర్కొంది. త్రైమాసిక ఫలితాలు అంచనాలను మించాయని వెల్లడించింది. కంపెనీ ఆటోమేటివ్ విభాగం స్థూల లాభాలు మాత్రం 30.6శాతం నుంచి 25.9 శాతానికి తగ్గినట్లు టెస్లా వెల్లడించింది. ప్లాంట్ల మూసివేత, విడిభాగాల సరఫరాలో సమస్యల వంటి సవాళ్లు ఎదురైన త్రైమాసికానికి సంబంధించిన ఫలితాలను ప్రకటిస్తున్నట్లు టెస్లా అధినేత ఎలాన్ మస్క్ వ్యాఖ్యానించారు. అతిపెద్ద మార్కెట్లయిన అమెరికా, చైనాలో టెస్లా కొన్ని మోడళ్ల ధరలను 20 శాతానికిపైగా తగ్గించింది. గిరాకీ తగ్గడం వల్లే ఈ నిర్ణయం తీసుకుందన్న అంచనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో త్రైమాసిక ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అంచనాలకు భిన్నంగా టెస్లా మెరుగైన ఫలితాలను ప్రకటించడం ఇన్వెస్టర్లకు ఊరటనిచ్చింది. గత త్రైమాసికంలో 4 లక్షల మంది వినియోగదారులకు పూర్తిస్థాయి సెల్ఫ్ డ్రైవింగ్ సాఫ్ట్‌వేర్‌ను అందించామని టెస్లా పేర్కొంది. ఫలితంగా డిసెంబరు త్రైమాసికంలో 324మిలియన్ డాలర్ల ఆదాయం వచ్చినట్లు తెలిపింది. ఈ యేడాది 18లక్షల వాహనాలను ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపింది. మరోవైపు ఆర్థిక అస్థిర పరిస్థితుల నేపథ్యంలో వ్యయ నియంత్రణ ప్రణాళికను మరింత వేగంగా అమలుచేసేందుకు సిద్ధమవుతున్నట్లు వెల్లడించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14